RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

# వుదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

సంపుటి : 12 ‖ సంచిక : 151 ‖ ఆదిలాబాద్ ‖ ఆదివారం,నవంబర్ 03, 2024 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 3.00 ‖ పేజీలు : 12

### నాగార్జున సాగర్ నుండి శ్రీశైలం బయలుదేరిన లాంచ్

నాగార్జునసాగర్, నవంబర్ 2(ఎ.ఎం.ఎస్): నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నుండి శ్రీశైలం వెళ్ళే ఫల్గుణ లాంచ్ ను శనివారం అధికారులు ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. శనివారం సాయంత్రానికి శ్రీశైలం చేరుకుని, దర్శనం అనంతరం ఆదివారం సాగర్ కు లాంచ్ చేరుకోనుంది. సుమారు 100 మంది టూరిస్టులు లాంచ్ లో బయలుదేరారు. కాగా కృష్ణానదిలో పయనిస్తూ నల్లమల అటవీ అందాలు వీక్షిస్తూ యాత్ర కొనసాగనుంది.

### ఓయూ వీసీకి అభినందనలు తెలిపిన ఏఐఎస్ఎఫ్ నాయకులు

అంబర్‌పేట, నవంబర్ 2(ఎ.ఎం.ఎస్): ఉస్మానియా యూనివర్శిటీకి నూతనంగా వీసీగా నియమించబడిన ప్రో. కుమార్ ను అల్ ఇండియా స్టూడెంట్ పేడరేషన్ నాయకులు శనివారం కలిసి అభినందించారు. వందేళ్ల ఓయూకి దళిత బిడ్డ వీసీ కావడం హర్షణీయంఅన్నారు. వీసీ విద్యార్థుల పక్షాన ఉంటూ విద్యాభివృద్ధికి, యూనివర్సిటీ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జాతీయ నాయకులు స్టాలిన్, రాష్ట్ర నాయకులు కాంపల్లి శ్రీనివాస్, గ్యార నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# యునివర్సిటీలపై గౌరవాన్ని, నమ్మకాన్ని కలిగించండి

# ఆ విధంగా పని చేయండి

## – వర్సిటీల వైస్ చాన్సలర్లు, ఉన్నత విద్యా మండలి చైర్మన్ తో భేటీలో సీఎం రేవంత్

హైదరాబాద్: యూనివర్శిటీలపై మేధావులు, ప్రజల్లో నానాటికీ నమ్మకం సన్నగిల్లుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో విశ్వవిద్యాలయాలపై నమ్మకం, గౌరవం కలిగేలా పని చేయాలని ఆయన కోరారు. అన్ని యూనివర్సిటీ ల నూతన వైస్ ఛాన్సలర్లు, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలక్రిష్ణా రెడ్డి.సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు శనివారం హైదరాబాదులోని సీఎం నివాసంలో ఆయన తో భేటీ అయ్యారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ... వైస్ ఛాన్సలర్లకి దిశానిర్దేశం చేశారు. "కొంత కాలం గా యూనివర్సిటీ పైన నమ్మకం తగ్గుతోంది.యూనివర్సిటీ ల గౌరవాన్ని పెంచాలి.యూనివర్సిటీ ల్లో వ్యవస్థ లు దెబ్బతిన్నాయి...వ్యవస్థ ల పునరుద్ధరణ కు ఏం చేయాలో అధ్యయనం చేయాలి.యూనివర్సిటీ ప్రస్తుత పరిస్థితి పైన సమగ్ర అధ్యయనం చేసి చర్యలు మొదలు పెట్టాలి..అవసరమైతే కన్సల్టెన్సీ లను ఏర్పాటు చేసుకొని నివేదిక తయారు చేసుకోవాలి...వైస్ ఛాన్సలర్లకి ఎవరి ప్రభావితం తో పోస్ట్ లు ఇవ్వలేదు...మెరిట్,సామాజిక సమీకరణాల ఆధారంగా వైస్ ఛాన్సలర్లను ఎంపిక చేశాం...బాగా పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి...తప్పు జరిగితే ఆశ్చర్యకరమైన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుంది.మంచి పని చేయడానికి వైస్ ఛాన్సలర్ల కి స్వేచ్ఛ ఉంటుంది. ప్రభుత్వ సహకారం ఉంటుంది.యూనివర్సిటీ లను 100 శాతం ప్రక్షాళన చేయాలి...గతంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ల ను విద్యార్థులు యేళ్ల తరబడి గుర్తు పెట్టుకునేవాళ్లు..ఇప్పుడు ఆ పరిస్థితి లేదు.యూనివర్సిటీ ల్లో డ్రగ్స్, గంజాయి విక్రయాల పైన దృష్టి సారించాలి...విద్యార్థులను గమనించి కౌన్సెలింగ్ ఇవ్వాలి..." అని సీఎం సూచించారు.

## త్వరలో ఇందిరా మహిళా శక్తి వారోత్సవాలు

- ♦ స్వయం సహాయక సంఘాల్లో ప్రతి మహిళను చేర్పించడమే లక్ష్యం
- ♦ ఉపాధి హామీ పనులపై డీఆర్డీఓ లకు మంత్రి సీతక్క దిశానిర్దేశం
- ♦ గ్రామ సభల ద్వారానే అభివృద్ధి పనులను గుర్తించాలి



హైదరాబాద్ : కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యంతో తమ ప్రభుత్వం పనిచేస్తుందని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క స్పష్టం చేసారు.

ప్రతి మహిళ స్వయం సహాయక సంఘాల్లో చేర్చేలా అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు. డిసెంబర్ మొదటి వారంలో ఇందిరా మహిళా శక్తి పథకానికి సంబంధించి వారోత్సవాలు చేస్తున్నట్లు తెలిపారు. బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు ఇప్పించేలా గ్రామ గ్రామాన బ్యాంకర్లతో సదస్సులు నిర్వహించాలని సూచించారు. సచివాలంలో శనివారం నాడు డీఆర్డీఓ లతో మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సచివాలయంలో తన చాంబర్ లో పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి డి. లోకేష్ కుమార్, సెర్ప్ సీఈఓ దివ్యా దేవ రాజన్, పీఆర్ %డ% ఆర్డీ కమీషనర్ అనితా రామచంద్రన్, స్పెషల్ కమీషనర్ బీ. షఫీఉల్లా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్న సమావేశంలో, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో బాగంగా వచ్చే ఐదునెలల్లో చేపట్టాల్సిన పనులపై జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేసారు. ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు ప్రజలకు ఉపయోగ పడే పనులను చేపట్టాలని సూచించారు. గడుపు నిర్దేశించుకుని పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మార్చి లోపు ఉపాధి హామీ పనుల కోసం రూ. 1372 కోట్ల నిధులు ఖర్చు చేస్తున్నట్లు చెప్పిన మంత్రి..అనుగుణంత డీఆర్డీఓలు కార్యాచరణ సిద్దం చేయాలని సూచించారు. మహిళలకు ఉపాధి భరోసా, పంట పొలాలకు బాటలు, పండ్ల తోటల పెంపకం, ఇంకుడు గుంతలు, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, స్వచ్ఛ భారత్ మిషన్ పనుల కోసం ఉపాధి నిధులు వెచ్చించేలా చర్యలు చేపట్టాలన్నరు. అయితే క్షేత్ర స్థాయిలో ప్రజల అవసరాలు, అభివృద్ధి ప్రాతిపదికన పనులను గుర్తించాలన్నారు. గ్రామ సభల్లో ప్రజల భాగస్వామ్యం పెంచి గ్రామ సభలు విధిగా నిర్వహించాలని చెప్పారు. గ్రామస్తుల అభిప్రాయాలకు అనుగుణంగా ఉపాధి పనులను చేపట్టాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో టాయిలెట్ లు లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ప్రతి ఇంటిలో టాయిలెట్ వుండేలా చర్యలు చేపట్టాలని మంత్రి సీతక్క ఆదేశించారు. చెక్ డ్యాంల నిర్మాణం, పంట కాలువల్లో పూడికతీత పనుల్లో వేగం పెంచాలని చెప్పారు. మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఇందిరా మహిళా శక్తి ముఖ్య ఉద్దేశమన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రతి మహిళను స్వయం సహాయక సంఘాల్లో చేర్పించే లక్ష్యంతో అధికారులు పనిచేయాలన్నారు.

## మెట్రో రెండో దశ పనులకు గ్రీన్ సిగ్నల్..

### పరిపాలనా అనుమతులు ఇచ్చిన రాష్ట్రప్రభుత్వం..

హైదరాబాద్ నవంబర్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్ )బీహైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ పనులకు మార్గం సుగమమైంది. రెండో దశ నిర్మాణానికి రాష్ట్రం ప్రభుత్వం పరిపాలనా అనుమతులను జారీ చేసింది. ఈ రెండో దశలో 76.4 కిలోమీటర్ల మేర మెట్రో రైలు నిర్మాణ పనులు చేపట్టేందుకు అనుమతి లభించింది. ఈ మేరకు ప్రభుత్వం జీవోను జారీ చేసింది. మెట్రో రెండో దశకు అంచనా వ్యయం రూ. 24,269 కోట్లు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ. 7, 313 కోట్లు. హైదరాబాద్ మెట్రో మొదటి దశలో మూడు కారిడార్లలో కలుపుకుని మొత్తం 69 కిలోమీటర్ల మేర నిర్మాణం జరిగింది. మొదటి దశ ప్రాజెక్టుకు రూ. 22 వేల కోట్లు ఖర్చైందిహైదరాబాద్ మెట్రో ద్వారా ప్రస్తుతం రోజుకు దాదాపు 5 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు. రెండో దశ కూడా అందుబాటులోకి వస్తే రోజుకు మరో 8 లక్షల మంది మెట్రోలో ప్రయాణించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. రెండో దశ నిర్మాణ పనులు అయిదు కారిడార్లలో మొత్తం 76.4 కిలో మీటర్ల మేర జరగనున్నాయి. కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పాటు పీపీపీ విధానంలో మెట్రో రెండో దశ పనులు జరగబోతున్నాయి. ఈ భాగస్వామ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వాటా 30 శాతం అంటే రూ. 7, 313 కోట్లు. కేంద్ర ప్రభుత్వం వాటు 18 శాతం అంటే 4,230 కోట్లు. మిగిలిన 52 శాతం నిధులను రుణాలతో పాటు పీపీపీ విధానంలో సమకూర్చుతారు. రెండో దశలో ప్రతిపాదించిన 5 కొత్త కారిడార్‌లునాలుగో కారిడార్: నాగోల్ నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్టు వరకు (36.8 కి.మీ)
అయిదో కారిడార్: రాయదుర్గ్ నుంచి కోకాపేట్ నియోపోలీస్ వరకు (11.6 కి.మీ)ఆరో కారిడార్:
ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయన్ గుట్ట వరకు (7.5 కి.మీ)ఏడో కారిడార్‌బీ మియాపూర్ నుంచి పటాన్చెరు వరకు (13.4 కి.మీ)ఎనిమిదో కారిడార్‌బీ ఎల్ బీ నగర్ నుంచి హయత్ నగర్ వరకు (7.1 కి.మీ.)



## ప్రధాని మోడీ విమర్శలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కౌంటర్

హైదరాబాద్ నవంబర్ 2 : ప్రధాని నరేంద్ర మోడీ విమర్శలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'ఎక్స్' పోస్ట్ ద్వారా కడిగిపారేశారు. "అధికారంలోకి రాగానే రెండు రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు పథకం అమలుచేశాం. రాజీవ్ ఆరోగ్య శ్రీ కింద రూ. 10 లక్షల సదుపాయాన్ని అమల్లోకి తీసుకొచ్చాం. 22 లక్షల రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేశాం. ఇందులో కేవలం 25 రోజుల్లోనే రూ. 18 వేల కోట్లు జమా చేశాం. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు సౌఖర్యం కల్పించాం. రూ. 500కే సిలిండర్ ఇస్తున్నాం. 11 నెలల్లో 50వేలకు పైగా ఉద్యోగ నియామకాలు చేపట్టాం. నియామకాల్లో బిజెపి పాలిత రాష్ట్రంతో పోల్చినా మాదే రికార్డు. ఫ్యూచర్ సిటీ కోసం మాస్టర్ ప్లాన్ ఖరారు చేశాం" అని పోస్ట్ పెట్టారు.ఆచరణ సాధ్యమైన హామీలనే ఇవ్వాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సూచించిన నేపథ్యంలో ప్రధాని మోడీ విమర్శించారు. 'ఎక్స్' పోస్ట్ ద్వారా తూర్పారబట్టారు. ఈ విమర్శల నేపథ్యంలో రేవంత్ రెడ్డి శనివారం తగు రీతిన ప్రధానికి సమాధానమిచ్చారు.

## హైడ్రా డిప్యూటీ కలెక్టర్ మాదాపూర్ లో పర్యటన



హైదరాబాద్ :ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం సిపిఎం ఇచ్చిన ఫిర్యాదు మేరకు మాదాపూర్ లోని 41/14 సర్వే నంబర్లు జరుగుతున్న నిర్మాణాలను పరిశీలించిన హైడ్రా డిప్యూటీ కలెక్టర్ విజయ్ కుమార్... CPM నాయకులు శోభన్, ప్రభుత్వ భూముల పరిరక్షణ కోరుతూ వివరాలు తెలపగా తమ శాఖ నుండి చర్యలు తీసుకుంటామని హైడ్రా అధికారులు...ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం ఏ విధంగా జరుగుతుందో డిప్యూటీ కలెక్టర్ కు వివరించిన సిపిఎం జోన్ కార్యదర్శి చల్లా శోభన్ జోన్ సభ్యులు కొంగరి కృష్ణ సీతారామయ్య మాణిక్యం వరుణ్ శ్రీనివాస్ఈ సందర్భంగా సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శోభన్ మాట్లాడుతూ

శేర్లింగంపల్లి మండలం పరిధిలోని ఖానా మెట్ విలేజ్ లో 41/14 సర్వే నంబర్లు మొత్తం 250 ఎకరాలకు సంబంధించిన ప్రభుత్వ భూమిని గత ప్రభుత్వం వివిధ సంస్థలకు కేటాయించింది అని తెలిపిన సిపిఎం శోభన్...సుమారుగా 70 ఎకరాల భూమి ఇంకా ప్రభుత్వ ఆధీనంలో ఉన్నప్పటికీ అనేక పర్మిషన్లు తీసుకొని ప్రభుత్వ భూములనే లక్ష్యంగా చేసుకుంటూ ప్రైవేటు సర్వేనెంబర్లు వేసి 41/14లో నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపిచ్చిన సిపిఎం నాయకులు..

. గతంలో రెవెన్యూ యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదంటున్న సిపిఎం నాయకులు...ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కోసం ఏర్పడిన హైడ్రా కమిషన్ దృష్టికి తీసుకెళ్లగా కమిషన్ సభ్యులు ఈరోజు పర్యటించడం తమ పోరాటానికి బలాన్ని ఇచ్చిందని ఆయన తెలిపారు. హైడ్రా పై తమకు సంపూర్ణ నమ్మకం ఉందని ప్రభుత్వ భూముల రక్షణ కోసం హైడ్రాకు తమ పార్టీ వైపు నుండి సంపూర్ణ సహకారం ఉంటుందన్న సిపిఎం

## భారతీయ సంస్థలపై అమెరికా ఆంక్షలు

### స్పందించిన విదేశాంగ శాఖ

న్యూఢిల్లీ నవంబర్ 2 : ఉక్రెయిన్ పై యుద్ధం చేస్తున్న రష్యాకు సైనికపరంగా తోడ్పడుతున్న 15 భారత సంస్థలపై అమెరికా ఆంక్షలు విధించింది. దాని తాలూకు జాబితా కూడా విడుదల చేసింది. కాగా దీనిపై భారత విదేశాంగ శాఖ స్పందించింది. సమస్యను పరిష్కరించుకోడానికి అమెరికా అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపింది. అమెరికా ఆర్థిక శాఖ విడుదల చేసిన జాబితాలో భారత్ కు చెందిన అనేక కంపెనీలు ఉన్నాయి. రష్యాకు చైనా, భారత్ తో పాటు అనేక దేశాల కంపెనీలు సహకరిస్తున్నాయని అమెరికా మండిపడుతోంది. కాగా భారతీయ కంపెనీలపై ఆంక్షలు విధించడంపై భారత్, అమెరికా నుంచి స్పష్టీకరణ కోరింది.



# పినపాక మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన.



పినపాక నియోజకవర్గం ,నవంబర్02(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలో స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు శనివారం పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల రామానాదం ఆధ్వర్యంలో పొట్లపల్లి, మల్లారం గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆదర అభిమానాలు చొరగొన్నతీ కాంగ్రెస్ ప్రభుత్వం.

మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 500 గ్యాస్ సిలెండర్, 200 యూనిట్ల ఉచిత కరెంటు, ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు, రైతు రుణ మాఫీ, నిరుద్యోగులకు ఉద్యోగ జాబ్ క్యాలెండరు, స్కిల్ యూనివర్సిటీ, ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి వారంలో జీతాల చెల్లింపు,సకాలంలో పెన్షన్స్ చెల్లింపులు,వంటి మరెన్నో పథకాలను అమలు చేస్తూ తెలంగాణ ప్రజల మనసులు గెలుసుకుంది కాంగ్రెస్ ప్రభుత్వం.అతి త్వరలో ఇందిరమ్మ ఇల్లు, ఆసరా పెన్షన్స్ పెంపు,మహిళలకు 2500,భృతి,

మరియు అభివృద్ధి, సంక్షేమం,ఉద్యోగాల భర్తీ, మరియు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను తప్పక అమలు చేస్తుంది. 10 ఏళ్ళు అధికారంలో ఉన్న గత ప్రభుత్వం ఎన్నో పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయకుండా మరెన్నో పథకాలు, హామీ ఇచ్చి మరిచిన,విషయాన్నీ సోయిలో ఉండి విమర్శిస్తే బావుంటుంది. గడిచిన 10 ఏళ్ల కాలంలో పల్లె ప్రజలలు నివసించేందుకు పట్టుమని ఉరికి 10 ఇల్లు కుడా నిర్మించి ఇవ్వలేదు గత ప్రభుత్వం.

అరా కోర నిర్మాణం తలపెట్టిన ఇల్లు శిధిలావస్థలో ఉన్నాయి. తెలంగాణ ప్రజల ఆకాంక్షలైన ,నీళ్లు నిధులు నియామకాలు , విద్యలో వెనుక బాటు వంటి అసమానతలు దూరం కావాలని ఆనాడు కేంద్రంలో అధికారంలో ఉన్న యూపీఏ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఇస్తే తెలంగాణ ఆకాంక్షలు ఒక్క కుటుంబానికే పరిమితం అయ్యాయి... ప్రాజక్టుల పేరుతో గత ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రజా ధనాన్ని నీళ్ల పాలు చేసి ప్రాజెక్టులను అసంపూర్తిగా వదిలేసినా ఘన చరిత్ర గత ప్రభుత్వానిది.10 ఏళ్ళ కాలంలో నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికెషన్స్ ఇచ్చినట్టే ఇచ్చి మరల కోర్టులో కేసులు వేయించి ఒక్కటంటే ఒక్కటి నోటిఫికేషన్ భర్తీ చేయకుండా నిరుధ్యోగుల పొట్టకొట్టింది గత ప్రభుత్వం.దళితులకు 3ఎకరాల భూ పంపిణి అని ఎన్నికల హామీ ఇచ్చి గెలిచి 10 ఏళ్ళు ఐన దళితులకు భూ పంపిణి చేయలేదు గత ప్రభుత్వం.దళిత బంధు అని చెప్పి దళితుల్ని దగా చేసింది గత ప్రభుత్వం.ఏడు లక్షల కోట్లు రూపాయలు గత 10 ఏళ్ళ కాలంలో అప్పులు చేసి,రాష్ట్రన్ని అప్పుల ఊబిలో చిక్కుకున్న రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం 10 నెలల కాలంలో రాష్ట్రాన్ని గాడిన పెట్టేందుకు తిద్దుబాటు చర్యలకు పూనుకుంది.దివాళా తీసిన రాష్ట్రాన్ని అభివృధి లో పరుగులు పెట్టిస్తుంది. నెలకు దాదాపు 7వేల కోట్ల రూపాయులు గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీ చెల్లించాల్సిన దుర్భర పరిస్థితి నుండి, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రస్తుతం ఉన్న రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న ఖరుడు గట్టిన మేధావి మంత్రివర్గం తీసుకున్న చర్యలు ముందస్తు ప్రణాళికలు,సమీక్షలు,ఫలితంగా రాష్ట్రం సుదీర్ఘ కాలంలో సబ్బండ వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉండనుంది అనేది కాదనలేని సత్యం.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు ప్రతి పేదవాడికి ఆర్థిక వెసులుబాటును కల్పించేవే.తెలంగాణ రాష్ట్రములో మహిళలకు బస్సు ప్రయాణం భారం కాదు మహిళల.మోముల్లో చిరునవ్వు, వెనుకబడిన పేద వర్గాలకు కరెంటు బిల్లు భారం కాకూడదని 200 యూనిట్లు ఉచిత కరెంట్ ఇచ్చి పేదల గుడిసెల్లో వెలుగయ్యింది కాంగ్రెస్ సర్కారు.

పేదవారికి అనారోగ్యం చేస్తే బ్రతుకు జీవుడా అనుకోవడం తప్ప వైద్యం చేయించుకోలేక ఉన్న పేదవారికి నేనున్నా అంటూ 10 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ పెంపుతో కాంగ్రెస్ ప్రభుత్వం వారికీ ప్రాణదాత వారికీ పరమ సంజీవినిగా మారింది కాంగ్రెస్ ప్రభుత్వం.బీజేపీ కేంద్ర ప్రభుత్వం నిరుపేద మహిళలపై గ్యాస్ బండ భారం మోపిన వంట గ్యాస్ బారం కాకూడదని 500 రూపాయలకి గ్యాస్ అందించింది కాంగ్రెస్ ప్రభుత్వం.రైతు రుణమాఫీ ఏకకాలంలో 2 లక్షలు మాఫీ చేసి ప్రతిపక్షాల నోళ్లు మూయించింది కాంగ్రెస్ ప్రభుత్వం.గత ప్రభుత్వం టీ ఆర్ యస్ పార్టీ చేసిన తప్పిదాలు ప్రాజక్టుల్లో అవినీతి వెలికి తీసి ప్రజా ధనం ప్రతి పేదవారికి పంచేందుకు చర్యలకు సిద్ధం అయ్యింది.ఓ పక్క ఆర్థిక భారం ఉన్న కూడా రాష్ట్ర అభివృధి కోసం 18 గంటలు పనిచేటున్నారు రాష్ట్ర మంత్రులు

ఎమ్ ఎల్ ఏ.లు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయనందుకే టీ ఆర్ యస్ పార్టీని తిరస్కరిచారు కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం ఉంచారు ప్రజలు. ప్రస్తుతం ప్రజల అవసరాలు,ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసుకుంటూ వెళుంది కాంగ్రెస్ ప్రభుత్వం.ప్రజల్లో నానాటికి కాంగ్రెస్ పార్టీ పై విశ్వాసం పెరిగింది స్థానిక ఎన్నికల్లో 80 శాతం స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుస్తుంది.అనే అక్కసుతో ప్రజల్లో విశ్వాసం నమ్మకాన్ని,కోల్పోయి ప్రభావం కోల్పోయి మసకబారిన తెరాస పార్టీ వచ్చే స్థానిక ఎన్నికల్లో ఉనికి చాటుకునేందుకు,కాంగ్రెస్ పార్టీపై చవకబారు,చవకబారు ఆరోపణ చేయడం గురివింద నీతులు చెప్పడం వంటివి సిగ్గుచేటు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉంది.ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది.గత ప్రభుత్వం మాదిరి అడావుడి చేసి అవినీతి చేసి ప్రజల సొమ్ము పొగిసుకున్నోళ్లు ఉన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆలా కాదు కొంత ఆలస్యమైనా కచ్చితంగా అర్హులైన పేదవారికి పథకాలు అందేలా చేస్తుంది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధికారులు ప్రజలు పాల్గొన్నారు

## ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



భద్రాచలంనియోజకవర్గం ,నవంబర్02(వుదయం ప్రతినిధి): భద్రాచలం మారుతి నర్సింగ్ కాలేజ్, లైన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం వారి ఆధ్వర్యంలో ఎన్.ఆర్.ఐ, వాసవి అసోసియేషన్ యు.ఎస్.ఎ వారి సహకారంతో ఉచిత నేత్ర శాస్త్ర చికిత్స శిబిరం కార్యక్రమ వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కంటి చూపు తక్కువ ఉన్న వారిని పరీక్షించి అవసరమైన వారికి ప్రఖ్యాతి గాంచిన పుష్పగిరి కంటి ఆసుపత్రి, సికింద్రాబాద్ వారిచే ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తారని తెలియజేశారు.బుధవారం అనగా 06-11-24, ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు మారుతి నర్సింగ్ కాలేజ్ కూనవరం రోడ్డు నందు నేత్ర శస్త్ర చికిత్సలు చేయబడునని తెలియజేశారు.ఈ అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలందరూ వినియోగించుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎండి నవాబ్,రెడ్ క్రాస్ సభ్యులు సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ గౌరవాధ్యక్షులు ఎస్ఎల్ కాంతారావు,

## 25 కోట్ల సి ఆర్ ఐ ఎఫ్ నిధులతో డబుల్ రోడ్డు నిర్మాణ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### : కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 02 ( వుదయం ):జగిత్యాల జిల్లాలోని మల్యాల ఎక్స్ రోడ్ నుండి కాచారం గ్రామం వరకు చేపడుతున్న సి ఆర్ ఐఎఫ్ 25 కోట్ల డబుల్ రోడ్డు నిర్మాణం పనులకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ లతో కలిసి శనివారం సి ఆర్ ఐఫ్ 25 కోట్ల వ్యయంతో రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు.

ముందుగా కలెక్టర్ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రికి పూల మొక్క ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి పట్టుకొమ్మలని దానిలో భాగంగా డబుల్ బెడ్ నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం మల్యాల మండలం ఎక్స్ రోడ్ వద్ద వేములవాడ నియోజకవర్గం మేడిపల్లి మండలానికి వెళ్లే డబుల్ రోడ్డు విస్తరణ పనులకు భూమి పూజా చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ప్రజా రవాణా సమస్యలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్పీ అశోక్ కుమార్, ఆర్డిఓ మధు సుధన్, ఎమ్మార్వో, ఎంపిడిఓ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన ఇంటర్మీడియట్ గోడౌన్ లను గుర్తించాలి**

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**






జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 02 ( వుదయం ):జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ధాన్యం కొనుగోలు పై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహన్ అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు. జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యం సన్న రకం కొనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని అన్నారు. జిల్లాలో రైస్ మిల్లర్ల వద్ద తాళ్ళు పేరుతో ఎటువంటి ధాన్యం కోతలు జర్గవద్దని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని, రైతుకు ఎటువంటి నష్టం రావడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాలని, జీఓ 27 పై చర్చించాలని, రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ సమర్పిస్తామని అండర్ టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నారు.

రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గో డౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద మాట్లాడుతూ, ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు 27 పై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించామని, ముందుగా రైస్ మిల్లర్లు అండర్ టేకింగ్ సమర్పించి తర్వాత బ్యాంకు గ్యారంటీలు సమర్పించాలని సమాచారం అందించామని, జిల్లాలో అవసరమైన మేర ఇంటర్మీడియట్ గోడౌన్లలో స్పేస్ అందుబాటులో ఉందని, రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే కొనుగోలు ప్రక్రియ ప్రారంభిస్తామని తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలి : ఎమ్మెల్యే.



కాగజ్ నగర్, నవంబర్2, (వుదయం ప్రతినిధి) : రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు శనివారం రోజున డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా హైదరాబాద్ నగరంలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యాలకు అంతులేకుండా పోతుందని, ఈ విషయంపై ప్రిన్సిపల్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, తెలంగాణ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ ని కలిసి తెలియజేయడం జరిగిందని అన్నారు. సిర్పూర్ రేంజ్ పరిధిలో రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన అధికారుల పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగిందని తెలిపారు.లేనిపక్షంలో సోమవారం ఉదయం నుంచి పెద్ద ఎత్తున రైతుల ఆధ్వర్యంలో నిరాహార దీక్ష నిర్వహించి ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేస్తామని హెచ్చరించారు.

## ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార మహొత్సవ ఆహ్వానం



బయ్యారం,,నవంబర్02(వుదయం ప్రతినిధి): నూతనంగా ఎన్నికైన ఇల్లందు వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు కలిసి బయ్యారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు మూల మధుకర్ రెడ్డి కి ఇల్లందు మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార మహొత్సవ కార్యక్రమ ఆహ్వాన పత్రిక అందించారు. అనంతరం నూతనంగా ఎన్నికై రేపు ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయబోతున్న బానోత్ రాంబాబు ని బయ్యారం సింగల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి వారి కార్యాలయంలో సాల్వాతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం రోజున సాయంత్రం 5.30 గంటలకు ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం జరుగుతుంది.

ఈ కార్యక్రమానికి వ్యవసాయ, సహకాం & చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, రాష్ట్ర సమాచార, రెవెన్యూ & గృహనిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇల్లందు శాసనసభ సభ్యులు కోరం కనకయ్య, హాజరుకానున్నారు. కావున ఇదే మన అందరికీ ఆహ్వానంగా స్వీకరించి ఆదివారం ఇల్లందులో జరగబోయే వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార మహొత్సవానికి బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,పార్టీ మండల, గ్రామ స్థాయి నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు ప్రతి ఒక్కరు తప్పకుండా హాజరు కావాలని వారు కోరారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ,సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన చిట్యాల మోడల్ స్కూల్/ కళాశాల విద్యార్థులు.



భూపాలపల్లి ,నవంబర్02(వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని మోడల్ స్కూల్ మరియు విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఆటల పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ తెలియజేశారు. వారుమాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని హనుమకొండలో ( జె ఎన్ ఎస్ ) జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో అండర్ 17 బాల బాలికలకు నిర్వహించిన ఆటల పోటీలలో బాలుర కబడ్డీ విభాగంలో నాగబెల్లి సిద్ధూ ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీ, సాఫ్ట్ బాల్ బాలికల విభాగంలో బొల్లావేణి అనూష ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీ విద్యార్థిని విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ వాసాల వెంకటేశ్వర్లతెలిపారు

అదేవిధంగా ఎంపికైన విద్యార్థులకు పాఠశాల కళాశాల అధ్యాపకులు ధనలక్ష్మి, సమీరా, ఆయేషా, శివప్రసాద్ రాజు, పి ఈ టి, జంగ పెల్లి,సమ్మయ్య,ఎండి కలీం పాషా, శ్రీకాంత్, రామస్వామి, చెబిరుద్దీన్ రాజు, సాగర్.పిల్లలని అభినందించారు

## వృద్ధాప్యంలో దంత సమస్యలకు ఆధునిక పరిష్కారం...

**సీనియర్ దంత వైద్యనిపుణులు ఇంప్లాంటాలజీస్ట్ డాక్టర్ హరి విక్రమ్**



కోరుట్ల నవంబర్ 02(శ్రీనివాస్ వుదయం ప్రతినిధి) వృద్ధాప్యంలో దంత సమస్యలు తీవ్ర దుష్ప్రభావాన్ని చూపుతాయని జగిత్యాల జిల్లా కేంద్రంలోని అభిషేక్ సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల సీనియర్ దంత వైద్య నిపుణులు ఇంప్లాంటాలజిస్ట్ డాక్టర్ హరి విక్రమ్ తెలిపారు శనివారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ అల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ కార్యాలయంలో సీనియర్ సిటిజన్లకు దంత సమస్యలు-పరిష్కారం పై డాక్టర్ హరి విక్రమ్ అవగాహన కల్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో 65 ఏళ్లు దాటిన వారిలో పూర్తిగా దంతాలు కోల్పోయే వారు సుమారు 30-40 శాతం మంది వరకూ ఉంటారని పేర్కొన్నారు నోటి ఆరోగ్య సంరక్షణను నిర్లక్ష్యం చేస్తే దంతాలు త్వరగా ఊడిపోతాయన్నారు వృద్ధాప్యంలో ఎదురవుతున్న దంత సమస్యలకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో పరిష్కారం లభిస్తుందన్నారు సాధారణంగా ఎక్కువ మంది దంత సమస్యలను తేలిగ్గా తీసుకుంటారు నోటి శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వరు దీంతో వయసు పై బడుతున్న కొద్దీ దంతాలు ఊడిపోతుంటాయి ఆహారాన్ని సరిగ్గా నమిలి తినలేరు ముఖంలోనూ మార్పులు కనిపిస్తాయి ఈ సమస్యలన్నింటికీ ఇప్పుడున్న అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కృత్రిమ దంతాలను అమర్చవచ్చు కట్టుడు దంతాల మాదిరిగా కాకుండా ఇప్పుడొస్తున్న అధునాతన ఇంప్లాంట్లు సహజ సిద్ధంగా అమరుతాయి వృద్ధుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు ఆరోగ్య సమస్యలను కూడా దూరం చేయొచ్చు జీవన నాణ్యత కూడా పెరుగుతుంది పలు దంత వైద్య విషయాలపై అవగాహన కల్పించారు ఈకార్యక్రమంలో సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విష్వనాథం కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు ఉపాధ్యక్షులు బొల్లం విజయ్ పిసి హన్మంత్ రెడ్డి ఎండి యాకూబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ కుమార్ కొయ్యడ సత్యనారాయణ సంయుక్త కార్యదర్శులు దిండిగాల విఠల్ రాజ్ గోపాల్ చారి బి కరుణ కోరుట్ల అధ్యక్షుల పబ్బా శివానందం మెట్ పల్లి అధ్యక్షులు ఒజ్జల బుచ్చి రెడ్డి జగిత్యాల డివిజన్ అధ్యక్షులు బి రాజేశ్వర్ జిల్లా డివిజన్ మండల గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు

# ప్రజల వద్ద కే రక్షక భటులు..

ప్రజా సమస్యల పరిష్కారంమే ద్యేయంగా
పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహణ
ప్రజల వద్ద కే పోలీసులు




ఏటూరునాగారం నవంబర్ 02 (వుదయం ప్రతినిది) ప్రజా సమస్యల పరిష్కారంమే ద్వేయం గా ఏటూరు నాగారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలో గ్రామ సభలు నిర్వహణ ఏర్పాటు చేసి సమస్య లు పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందినీ. ఏటూరు నాగారం
ఎస్ఐ తాజుద్దీన్ అన్నారు .ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శభరిష్ ఆదేశాల మేరకు ఏటూరు నాగారం . సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు ప్రతి గ్రామంలో గ్రామ సభలు సమావేశాలు ఏర్పాటు చేసి. వెంటనే స్పందించి అట్టి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామస్తులు ప్రజల నుండి గ్రామాలలో సమస్యలు పై చర్చించారు.ప్రధాన సమస్యలు సైడ్ .కాల్వలు. రోడ్లు . మంచినీటి సరఫరా సమస్య. కరెంట్ఊ,ర్లో నుండి బస్ రూట్ నడిపించాలినీ కోరరూ డ్రైవింగ్ లైసెన్స్ లు అందించాలినీ యువత కోరారు. వెంటనే స్పందించి ఆర్టీవో తో మాట్లాడి డ్రైవింగ్ లైసెన్స్ మేళ నిర్వహించడం కోసం కృషి చేస్తానన్నారు. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసులు గ్రామస్తులు శివ. మంజుల. రాజుకుమర్. రాములు. సూర్యం. అమెదు. తదితరులు పాల్గొన్నారు.

# బూత్ అధ్యక్షుడికి నివాళు లు అర్పించిన మెదక్ ఎంపీ



నర్సాపూర్ అక్టోబర్ 2 ( వుదయం ప్రతినిధి ) సంగారెడ్డి జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం హత్నూర మండలం బడంపేట గ్రామ బిజెపి బూత్ అధ్యక్షులు గువ్వల కొమురయ్య మృతి చెందిన విషయం మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు తెలుసుకుని, నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ మండల కార్యవర్గ సభ్యుడు యల్ల భాస్కర్ రెడ్డి మరణం ...



ఎల్కతుర్తి ,నవంబర్02(వుదయం ప్రతినిధి): సిపిఐ మండల కార్యవర్గ సభ్యుడు యాళ్ల భాస్కర్ రెడ్డి మరణం సిపిఐ పార్టీకి తీరని లోటు పార్టీ జెండా కప్పి మృతదేహంపై పూలమాల వేసిన సిపిఐ నాయకులు ఘన నివాళులు అర్పించినారు అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ లో చేరి దాదాపు 30 నుండి 35 సంవత్సరాలు లో ప్రజా సమస్యలపై పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొనే వారని రైతు సమస్యలపై కూలీల కార్మికుల సమస్యలపై నిరంతరం ఉద్యమాలలో భాస్కర్ రెడ్డి ముందు ఉండేవారని వారి మృతి సిపిఐ పార్టీకి ఈ ప్రాంత ప్రజలకు తీరనిలోటని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి రాములు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్ సిపిఐ జిల్లా సమితి సభ్యులు మద్రి శ్రీనివాస్ మండల కార్యవర్గ సభ్యులు తండ మొండయ్య రాజ్ కుమార్ గడ్డం రాజ్ నర్సు ఆరపల్లి చంద్రమౌళి నిమ్మల మనోహర్ వేముల కుమారస్వామి పెన్ రెడ్డి మోహన్ రెడ్డి అంబాల స్వామి గడ్డం సంజీవ్ మనోహర్రావు తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

–ధాన్యం కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను జాప్యం చేయకుండా ట్యాబ్ ఎంట్రీ చేయాలి
–జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




నల్లగొండ నవంబర్ 02(వుదయం ప్రతినిధి): ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను జాప్యం చేయకుండా ట్యాబ్ ఎంట్రీ చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. శనివారం ఆమె నల్గొండ జిల్లా, తిప్పర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, అలాగే ఇదే మండలం అంతాయ గూడెం వద్ద ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ రెండు కేంద్రాలలో రైతులు, కేంద్రం నిర్వాహకులు, కూలీలు, హమాలీలతో ఆమె ధాన్యం సేకరణకు సంబంధించిన ముఖాముఖి మాట్లాడారు. వ్యవసాయ మార్కెట్ యార్డు లోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతు నాగయ్యతో మాట్లాడుతూ ఎన్ని రోజుల క్రితం ధాన్యాన్ని తీసుకువచ్చారని......? అడగగా, వారం రోజుల క్రితం ధాన్యం తేవడం జరిగిందని, తేమ ఎక్కువగా ఉన్నందున ఇక్కడే ఆరబెట్టుకుంటున్నట్లు రైతు జవాబు ఇవ్వగా, తిరిగి వర్షం వచ్చే అవకాశం ఉన్నందున వెంటనే ధాన్యం కొనుగోలు చేసి పంపించాలని నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రంలో ఎంత మంది హమాలీలు ఉన్నారని.....? అడగగా, కాంట్రాక్టర్ మాట్లాడుతూ 45 మంది ఉన్నారని తెలిపారు. అనంతరం కలెక్టర్ అంతాయ గూడెం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులతో మాట్లాడుతూ ఇప్పటివరకు ఎంతమంది రైతులు ధాన్యం తీసుకువచ్చారని ప్రశ్నించగా......? 60 మంది రైతులు వచ్చారని, 30 కాంట ఏర్పాటు చేయడం జరిగిందని, రోజు ఒక లారీ లోడుకు సంబంధించిన దాన్యం కేంద్రానికి వస్తున్నదని, ఇప్పటివరకు 500 ట్రక్ షీట్లు పంపించడం జరిగిందని తెలిపారు. అయితే వాటికి సంబంధించి ఇంకా ట్యాబ్ ఎంట్రీ చేయకపోవడంపై ధాన్యం అమ్మిన రైతులకు ప్రభుత్వం రెండు రోజుల్లోనే డబ్బులు జమ చేస్తున్నదని, అందువల్ల ఆలస్యం చేయకుండా ట్రక్ షీట్లు వాపస్ తెప్పించుకొని ట్యాబ్ ఎంట్రీలను ఎప్పటికప్పుడు వేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఈ కొనుగోలు కేంద్రం ద్వారా కొన్న ధాన్యాన్ని పరిశీలించారు. ధాన్యం చెత్త, చెదారం, మట్టి పెల్లలు లేకుండా శుభ్రంగా మిల్లులకు పంపించాలని చెప్పారు.కూలీలతో ఆమె మాట్లాడుతూ ఎక్కడినుండి వచ్చారని......? అడగగా బీహార్ నుండి వచ్చినట్లు తెలిపారు. తెలంగాణలో ప్రజలు పూర్తిగా ధాన్యం భోజనం పైన ఆధారపడి ఉంటారని, అందువల్ల ఎలాంటి తాలు, మట్టి పెల్లలు తేమ వంటివి లేకుండా ధాన్యాన్ని శుభ్రం చేసి పంపించాలని ఆమె కూలీలకు సూచించారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు,పౌర సరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, తహసిల్దార్, నిర్వాహకులు, కలెక్టర్ వెంట ఉన్నారు.

# కవ్వాల్ టైగర్ జోన్ లో పర్యటించిన తెలంగాణ రాష్ట్ర అదనపు కార్యదర్శి



జన్నారం,నవంబర్ 2(వుదయం విలేఖరి) కవ్వాల్ టైగర్ జోన్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి అదనపు కార్యదర్శి జి.అశోక్ కుమార్ శుక్రవారం రోజున సందర్శించారని ఎఫ్ఆర్వో సుష్మారావు తెలిపారు.ఈ సందర్భంగా గైడెడ్ జంగిల్ సఫారీని ప్రారంభించారు.కవ్వాల్ టైగర్ రిజర్వును సందర్శించిన అనంతరం తెలంగాణ రాష్ట్ర అదనపు కార్యదర్శి అశోక్ కుమార్ మాట్లాడుతూ శక్తివంతమైన వన్యప్రాణులు వాటి జీవవైవిధ్యాన్ని ప్రత్యక్షంగా చూడడం గొప్ప అనుభూతి అని అన్నారు.ప్రకృతికి సమాజానికి మధ్య సమతుల్యమైన,సామరస్యపూర్వకమైన సంబంధాన్ని కలిగి ఉంటాయన్నారు.టైగర్ రిజర్వ్‌లోని విభిన్న వృక్షజాలం,జంతుజాలం ??పట్ల ఆకర్షితులయ్యారు.ఈ కార్యక్రమంలో అటవీ అధికారులు ఉన్నారు.

# డైట్ ఛార్జిల పెంపుపై గొల్లపల్లిలో గురుకులంలో సంబరాలు...

విద్యార్థులతో కేక్ కట్ చేయించిన ప్రిన్సిపాల్



కోరుట్ల నవంబర్ 02 (వుదయం ప్రతినిధి) రాష్ట్ర సర్కారు ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల డైట్ కాస్మోటిక్ చార్జీలు పెంచడంతో గొల్లపల్లి లోని మహాత్మా జ్యోతి బాపూలే బాలికల గురుకుల పాఠశాలలో సంబరాలు జరుపుకొన్నారు పాఠశాల అవరణలోనే ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చెరుకు సుష్మిత విద్యార్థులతో కేక్ కట్ చేయించి సంబరాలను జరుపుకొన్నారు ఈసందర్భంగా డిసివో ప్రిన్సిపాల్ చెరుకు సుష్మిత మాట్లాడుతూ నిరుపేద విద్యార్థిని విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం అందించాలని డైట్ కాస్మోటిక్ ఛార్జిలను పెంచారన్నారు అలాగే ఈ నిధులు పక్కదారి పట్టకుండా ఉండేందుకు గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లించే ఏర్పాట్లు చేయడం విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతోందన్నారు
ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో ఈ సారి 40శాతం డైట్ కాస్మోటిక్ చార్జీలు పెంచడంతో రాష్ట్రంలోని 7 లక్షల 65వేల 705 మంది విద్యార్థులకు న్యాయం జరుగుతుందన్నారు డైట్ కాస్మోటిక్ చార్జీలు పెంచిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం లతో పాటు పలు శాఖల కార్యదర్శులకు విద్యార్థుల పక్షాన ప్రిన్సిపాల్ చెరుకు సుష్మిత కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో అ పాఠశాల టీచర్లు సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు

# విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు అందరి సలహాలు, సూచనలు తీసుకుంటాము

విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి



గద్వాల నవంబర్ 2 (వుదయం ప్రతినిధి) తెలంగాణలో పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించి విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలంగాణ విద్యా కమిషన్ చైర్ పర్సన్ ఆకునూరి మురళి అన్నారు. శనివారం కలెక్టరేట్ ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్, అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఎంఈఓ, కేజీబీవీలు, డిఇఓలతో విద్యా వ్యవస్థపై సూచనలు సలహాలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆకునూరి మురళి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాష్ట్రంలో నాణ్యమైన విద్యను అందించే దిశగా అడుగులు వేస్తున్నారని అందుకు ప్రతి ప్రభుత్వ పాఠశాల బలోపేతం చేసేందుకు సూచనలు ఇవ్వాలని కోరారు. పూర్వ ప్రాథమిక విద్య బలోపేతం చేయడానికి కృషి చేస్తామన్నారు. ప్రధానంగా ఉపాధ్యాయుల సమస్య ఉందని విద్యార్థుల నిష్పత్తి ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పాఠశాలలు కళాశాలలకు వెళ్ళేందుకు రవాణా సౌకర్యం కూడా కావాలన్నారు. పలు రంగాల నుండి సూచనలు సలహాలు స్వీకరించి ముఖ్యమంత్రికి నివేదిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు వారి పాఠశాలలో కళాశాలలో ఉన్న సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా తల్లిదండ్రులకు విద్యార్థులను బడికి పంపే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి గ్రామంలో హైస్కూల్ ఏర్పాటు చేయాలని అలాగే జూనియర్ కళాశాలలో విస్తరించాలన్నారు. గద్వాలలో డైట్, బిఈడి కళాశాలలను ఏర్పాటు చేయాలని సూచించారు. కళాశాలలకు హాస్టల్ వసతి కల్పించాలన్నారు. కమిషన్ సభ్యులు జోష్ణ శివారెడ్డి, చారకొండ వెంకటేష్, విశ్వేశ్వరయ్య మాట్లాడుతూ తెలంగాణ విద్యా కమిషన్ ఏర్పాటు చేసి రాష్ట్రంలో మెరుగైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని గట్టు, కేటీ దొడ్డి మండలాల్లో అక్షరాస్యత శాతం తక్కువగా ఉందని జిల్లాకు ప్రత్యేకంగా విద్యా ప్యాకేజీ ప్రకటించాలని కమిషన్ కు సూచించారు. ఈ సందర్భంగా 109 సమస్యలు విన్నవించారని తెలిపారు. జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ విద్యా కమిషన్ జిల్లాలో పర్యటించి అక్షరాస్యతా శాతం పెంచేందుకు కృషి చేస్తారని తెలిపారు. ఇంకా ఏవైనా సలహాలు సూచనలు ఉంటే, tectelangana@gmail.com కు సలహాలు పంపాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదరపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగ్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, కమిషన్ సభ్యులు ప్రో. జ్యోష్ణ, శివారెడ్డి, రాచకొండ వెంకటేష్, విశ్వేశ్వరయ్య, యం.బి.ఫౌండేషన్ అధ్యక్షులు వెంకటరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ ప్రియాంక, ఎంఈఓ లు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమానికి చిన్నారుల చిరు సాయం



జన్నారం, నవంబర్ 2(వుదయం విలేఖరి) వృద్ధాశ్రమానికి చిన్నారులు తమ వంతు గా నగదు రూపంలో సహాయం చేశారు.జన్నారం పట్టణంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు వారు పోగు చేసిన పదకొండు వేల రూపాయలను నస్పూర్ లో గల శ్రీ సాయి అనాథ వృద్ధాశ్రమ నిర్వాహకులకు శనివారం రోజున మధ్యాహ్నం పాఠశాల ఆవరణలో అందజేశారు.చిన్నారుల చిరు సహాయాన్ని వారు గొప్ప మనసుతో తీసుకున్నారు.
ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కస్తూరి సతీష్ కుమార్,డైరెక్టర్ లు జక్కు భూమేష్,వావిలాల రాజేందర్,విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ వార్డుల్లో పర్యటించిన మున్సిపల్ చైర్మన్



నర్సాపూర్ అక్టోబర్ 2 (వుదయం ప్రతినిధి ) మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలోని 10వ, వార్డులోని నీటి పైప్ లైన్ ను, డ్రైనేజ్ లైన్ ఇబ్బందులను నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్ శనివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బుచ్చేష్ యాదవ్, వార్డు ఆఫీసర్ దుర్గయ్య, రాములు, సానిటేషన్ ఇన్స్పెక్టర్ సల్ల మురళి, వాటర్ సప్లై ఇన్స్పెక్టర్ వినీత్ రాజ్, జవాన్ ఎల్లం, కాలనీ వాసులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్ సంపత్ పై పీడీయాక్ట్.!




వరంగల్ వెస్ట్, నవంబర్ 02(వుదయం విలేకరి) : రౌడీ షీటర్ పై వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం వారం పీడీయాక్ట్ ఉత్తర్వులు జారీ చేసారు. నగరంలో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, హత్యకు పాల్పడిన కాశిబుగ్గ, మధురనగర్ ప్రాంతానికి చెందిన గడ్డం సంపత్ పై వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా జారీచేసిన పీడీయాక్ట్ ఉత్తర్వులను మీల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ వెంకటరత్నం , నిందితుడికి హుజురాబాద్ సబ్ జైల్లో అందజేసి చర్లపల్లి జైలుకు తరలించారు. పీడీ యాక్ట్ అందుకున్న నిందితుడు గత సెప్టెంబర్ నెల 13వ తేదీన మరో నిందితుడితో కలసి మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో అతి దారుణముగా కొట్టిన సంఘటనతో పాటు ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో దోపిడీ కేసులో అరెస్ట్ చేసి జైలుకు తరలించగా , అలాగే గతంలో తాడ్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో హత్య కేసు, మరికొన్ని హత్య యత్నం కేసుల్లో నిందితుడు జైలుకు వెళ్ళిన అతనిలో మార్పు రాకపోవడంతో నిందితుడి పై పిడి యాక్ట్ నమోదు చేయడం జరిగిందని.. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాటం కలిగించే చర్యలకు పాల్పడితే సహించేది లేదని వారిపై చట్టపరమైన చర్యలతో పాటు పీడీ యాక్ట్ క్రింద కేసు నమోదు చేయబడుతుందని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

# కలిసికట్టుగా ఉంటూ సంఘాన్ని బలోపేతం చేయాలి

సగర సంఘం జిల్లా అధ్యక్షుడు గట్టు శ్రీనివాసులు



నాగర్ కర్నూల్ నవంబర్ 02(వుదయం ప్రతినిధి)సగర సంఘం సభ్యులు కలిసికట్టుగా ఉంటూ సంఘాన్ని బలోపేతం చేయాలని సగర సంఘం జిల్లా అధ్యక్షుడు గట్టు శ్రీనివాసులు అన్నారు. శనివారం జిల్లాలోని బిజినపల్లి మండలం సల్కర్ పేట గ్రామం, నాగర్ కర్నూల్ మండలం తూడుకుర్తి గ్రామం, బొందలపల్లి గ్రామం, అదేవిధంగా నాగర్ కర్నూల్ టౌన్ సగర సంగం కమిటీలను జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా తూడుకుర్తి గ్రామంలో జిల్లా అధ్యక్షుడు గట్టు శీను భగీరథ మహర్షి విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది. కార్యక్రమంలో అల్లం రాముడు, మొల్ల తిరుపతయ్య , టౌన్ అధ్యక్షుడు బాలన్న, కొమ్ముల శీను గారు, జానకి రాములు, చిలకపర్వతయ, సూరంపల్లి సుధాకర్, అతినారపు వెంకటేష్, సాయిలు,కొమ్ముల వెంకటయ్య,అతినారపు బంగారి, వావిలాల లక్ష్మణ్, స్వామి సాగర్ బాలు, తిరుపతయ్య, తదితర సగర బంధువులు పాల్గొనడం జరిగింది

## అధికారుల పర్యవేక్షణలో... వేగంగా కొనసాగుతున్న ఇంటింటి సర్వే



యాదాద్రి భువనగిరి/రాజాపేట, నవంబర్ 2 వుదయం ప్రతినిధి : రాజాపేట మండలంలో ఈనెల 6వ, తేదీలోగా పూర్తి కావాల్సిన సమగ్ర ఇంటి కుటుంబ సర్వే , ఇండ్ల జాబితా వివరాల సేకరణ అధికారుల పర్యవేక్షణలో వేగంగా కొనసాగుతుంది. తెలంగాణ ప్రభుత్వం సామాజిక ఆర్థిక ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే లో భాగంగా 3వ, తేదీలోగా ఇండ్ల జాబితా పూర్తి కావాలని ఆదేశాలు ఉండగా రాజపేటలో మండల ప్రత్యేక అధికారిని సునంద ఆధ్వర్యంలో కొనసాగుతుంది.

అందుకోసం ఎంపీడీవో నాగవేణి, ఎంపీ ఓ సర్వే చేస్తున్న వారికి అవసరమైన సలహాలు సూచనలు ఇస్తూ అందుబాటులో ఉంటున్నారు.

## డైట్, కాస్మటిక్ చార్జీల పెంపుపై ఆనందం వ్యక్తం చేసిన విద్యార్థులు




ముధోల్,నవంబర్ 2,(వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల దీపావళి కానుకలో భాగంగా డైట్, కాస్మటిక్ చార్జీల పెంపుపై తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు సంతోషం వ్యక్తం చేసారు. ఆర్.సి.ఓ ఆగస్టీన్ ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ శిరీషా ఆధ్వర్యంలో చార్జీల పెంపుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం లకు ధన్యవాదాలు తెలుపుతూ ఫ్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శిరీష మాట్లాడుతూ .. 3 నుండి 7వ తరగతి విద్యార్థులకు ప్రతి నెల 950 బదులుగా 1330 రూపాయలకు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 1100 నుంచి 1540 కి,ఇంటర్ విద్యార్థులకు 1500 నుండి 2100 రూపాయలకు డైట్, కాస్మటిక్ చార్జీలు 40 శాతం పెంచడం సంతోషం కలుగుతుందని అన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీసీ గర్జనను విజయవంతం చేయండి.

**తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు రవి పటేల్.**



భూపాలపల్లి ,నవంబర్02(వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని బిసి ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నవంబర్ 3 న మధ్యాహ్నం మూడు గంటలకు మిర్యాలగూడలో జరగబోయే బీసీ గర్జనకు విజయవంతం చేయాలని భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి బీసీ ప్రజలు అంతా మిర్యాలగూడ రావాలని పిలుపునిస్తూ రవి పటేల్ పిలుపునిచ్చారు.గత కొన్ని సంవత్సరాలుగా బీసీలకు జరుగుతున్నటువంటి రాజకీయ సామాజిక ఆర్థిక పలు అంశాల గురించి మిర్యాలగూడలో మనమందరం కలిసి చర్చించుకుందాం మేమెంతో మాకు అంత అనే నినాదంతో అన్ని బీసీ కులాల బీసీ సంఘాల నాయకులకు వారి సంఘాల యొక్క ప్రజలందరినీ ఐక్యం చేస్తూ సభకు భారీగా భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున మిర్యాలగూడ కు రావాలని మీ అందరిని కోరుకుంటున్నాము తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత ఇంత పెద్ద ఎత్తున బిసి గర్జన జరుపుకోవడం జరుగుతుంది కావున ప్రజలంతా స్వచ్ఛందంగా మధ్యాహ్నం మూడు గంటల వరకు మిర్యాలగూడకు చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగేసభను విజయవంతం చేయాలని రవి పటేల్ తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు తెలియజేశారు.

## కామ్రేడ్ సుధామ ప్రసాద్ తెలంగాణ పర్యటనను విజయవంతం చేయండి.

**సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ .**



భూపాలపల్లి ,నవంబర్02(వుదయం ప్రతినిధి): బీహార్ రాష్ట్ర అర్రా పార్లమెంట్ సభ్యులు పీడిత ప్రజల ప్రజా గొంతుక కామ్రేడ్ సుధామ ప్రసాద్ ఈనెల 6న తెలంగాణ రాష్ట్రంలోని యాదాద్రి జిల్లా ఆలేరులో పర్యటిస్తున్నారు కాబట్టి ఆ పర్యటనను పార్టీ కార్యకర్తలు ప్రజలు మేధావులు విజయవంతం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపెల్లి మల్లేష్ కోరుతున్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో మాట్లాడుతూ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన ప్రజల వెన్నంటే ఉంటూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తుందని తెలుపుతున్నాము. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ పార్టీ నిరంతరం ప్రజల్లోనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజ్జు మహమ్మద్ రవీందర్ పాల్గొన్నారు.

# రఘునాథపురం శ్రీవెంకటేశ్వర ఆలయం నూతన అర్చక స్వామిగా సౌమిత్రి రఘునాథచార్యులు



యాదాద్రి భువనగిరి/రాజపేట నవంబర్ 2 వుదయం ప్రతినిధి: రాజాపేట మండలం రఘునాథపురం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి పాదాల చెంత నుండి అతి చేరువలోనున్న అతి మహిమాన్వితమైన కోరిన కోరికలు తీర్చే శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో కార్తీక మాసం శనివారం పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులుగా నూతనంగా నియమితులైన శ్రీ వైష్ణవ పండితులు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి శిష్యులు శ్రీమాన్ సౌమిత్రి రఘునాథచార్యులు ను ఆలయ వైస్ చైర్మన్ రాచకొండ స్వామి ఆలయ కమిటీ సభ్యులు శ్రీ రఘునాథచార్యులు కి పుష్పగుచ్చం అందజేసి శ్రీ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం నూతన అర్చక స్వామిగా నియమితులై పదవి బాధ్యతలు స్వీకరించిన శ్రీ సౌమిత్రి రఘునాథచార్యులు శ్రీ స్వామివారికి అమ్మవార్లకు అష్టోత్తర శతనామార్చనలు సహస్రనామార్చనములు ప్రత్యేక పూజలు వేదమంత్రాలతో శాస్త్రక్తంగా ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు, సాయంత్రం ఆలయంలో శ్రీ రఘునాథ చార్యులు భక్తుల ఆధ్వర్యంలో విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించారు, అనంతరం కార్తిక మాసం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు ఆకాశ దీపోత్సవ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మీ సేవలు మాకు స్ఫూర్తిదాయకం.!

### – పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



హనుమకొండ, నవంబర్ 02(వుదయం జిల్లా ప్రతినిధి) : ఎన్నో త్యాగాలు, కష్టనష్టాలను అధిగమించి విజయవంతంగా విధులు నిర్వహించపిన మీరూ నేటి తరం పోలీసులకు స్ఫూర్తిదాయకం అవుతారని వరంగల్ పోలీస్ కమిషనర్ పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారులకు తెలిపారు. వరంగల్ పోలీస్ విభాగంలో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి సోమవారం పదవీవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ ఘనంగా సత్కరించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ పదవీవిరమణ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గొని, పదవీవిరమణ పొందుతున్న ఆర్.ఎస్.ఐ అబ్దుల్ ఖయ్యూమ్, ఎస్. ఐ గణపతి, ఎ.ఎస్.ఐ లు సాంబయ్య, రుషేంద్రమని, నర్సింహులు, హెడ్ కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్ లను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాతుడుతూ సుదీర్ఘ కాలంగా పోలీస్ శాఖలో పనిచేయడంమే కాకుండా క్లిష్టసమయాల్లో విధులు నిర్వహించి నేడు శాంతియుతమైన వాతరణం కల్పించడంలో వీరు ప్రధాన కారుకులని. ముఖ్యంగా పోలీసులు తమ విధుల్లో రాణించడం ప్రధాన కారణం వారి కుటుంబ సభ్యులని, కుటుంబ సభ్యులు ఇచ్చిన సహకారంతోనే పోలీసులకు అప్పగించిన పనుల్లో రాణిస్తున్నారని, పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో అదనపు డీసీపీ లు రవి, సంజీవ్, సురేష్‌కుమార్, ఏసీపీ ఆర్.ఐలు సతీష్, స్పర్జన్ రాజ్, శ్రీధర్,ఆర్.ఎస్.ఐ సాయి కిరణ్ తో పాటు పదవీవిరమణ పోందిన పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గోన్నారు.

# అన్నదాతలకు అధైర్యం వద్దు ప్రతి వడ్ల గింజ కొంటాం

- సన్న రకాలకు క్వింటాలకు 500 అదనంగా చెల్లింపు
- వనపర్తి జిల్లాలో 241 కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సర్వం సిద్ధం
- వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





వనపర్తి నవంబర్ 02(వుదయం ప్రతినిధి):అన్నదాతలు పండించిన వరి ధాన్యాన్ని చివరి ప్రతి గింజ కొంటామని, సన్నాలు పండించిన ప్రతి రైతుకు 500 రూపాయలను అదనంగా చెల్లిస్తామని అన్నదాతలు ఎవరు అధైర్య పడకూడదని వనపర్తి ఎమ్మెల్యే గౌరవ తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో మెప్మా, సహకార సంఘం, మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 3 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూవనపర్తి జిల్లాలో మొత్తం 241 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అందులోమహిళా సంఘాల ద్వారా ఒక 151,సహకార సంఘాల ద్వారా117, మెప్మా ద్వారా 2 కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.పదవులు పోయిన బిఆర్ ఎస్ నాయకులు అన్నదాతల పై మొసలి కన్నీరు కారుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పై దుష్ప్రచారాలు చేస్తున్నారని అలాంటి దుష్ప్రచారాలను ఎవరు కూడా నమ్మకూడదని ఎమ్మెల్యే సూచించారు.ప్రతి గ్రామంలో అవసరం ఉన్న మేరకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని స్థానిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అవసరమైతే మరికొన్ని సెంటర్లను కూడా ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యాన్ని తీసుకువచ్చే అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా అధికారులు ఏర్పాటు చేయాలని, గన్ని బ్యాగులు, ప్లాస్టిక్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలని ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్నదాతలకు ఇబ్బందులు లేకుండా కొనుగోల్లు నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించిన రైతుల పూర్తి సమాచారాన్ని నమోదు చేసుకోవాలని డబ్బులు చెల్లింపుల్లోనూ ఎటువంటి జాప్యం లేకుండా ఎప్పటికప్పుడు వివరాలను ఆన్లైన్లో పొందుపరుస్తూ ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, మెప్మా అధికారులు, సహకార సంఘాల సిబ్బంది, మహిళా సంఘాల అధికారులు అన్నదాతలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆమడ దూరంలో అలంపూర్ నియోజక వర్గం

**బిజెపి అధ్యక్షులు జిల్లా ఎస్.రామచంద్రారెడ్డి**



అలంపూర్ నవంబర్ 2 (వుదయం ప్రతినిధి) ఉమ్మడి పాలమూరు జిల్లాలో 14 నియోజక వర్గాల్లో 13 నియోజకవర్గాల్లో అధికార పార్టీ ఎమ్మెల్యేలు, అధికార పార్టీ నియోజకవర్గ ఇన్చార్జులు, మాజీ ఎమ్మెల్యేలు వారి వారి నియోజకవర్గాల్లో కావలసిన మౌలిక సదుపాయాలకు సంబంధించి అనేక రకాల ప్రభుత్వ కార్యాలయాలు మంజూరు చేయించుకున్నప్పటికీ నడిగడ్డ లో ఉన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, అధికార కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తమకేమీ పట్టినట్టుగా వ్యవహరిస్తున్నారని బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి ఆరోపించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో సీఎం హెూదాలో రేవంత్ రెడ్డి కొడంగల్ లో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల, ప్రభుత్వ వైద్య కళాశాల, మహిళా డిగ్రీ కళాశాల, మద్దూర్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల అలాగే నియోజకవర్గ అభివృద్ధి కోసం నాలుగు వేల కోట్ల రూపాయలు మంజూరు చేశారు. గద్వాల ఎమ్మెల్యే 300 పడకల ఆసుపత్రి, నర్సింగ్ కళాశాల, ధరూర్ లో బిసి మహిళా డిగ్రీ కళాశాల, గట్టులో పంచాయతీరాజ్ సబ్ డివిజన్ ఆఫీస్, కల్వకుర్తి ఎమ్మెల్యే ఆమనగల్ పట్టణ ప్రజల కోరిక మేరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, దేవరకద్ర ఎమ్మెల్యే దేవరకద్ర పట్టణానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి మక్తల్ పట్టణంలో జూనియర్ సివిల్ కోర్టును, జడ్చర్ల పట్టణంలో వంద పడకల ఆసుపత్రిని 300 పడకల ఆసుపత్రిగా స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మంజూరు చేయించుకున్నారు. రోడ్డు రవాణా సదుపాయాల కోసం నిత్యం ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు సీఎం ఆఫీస్ కి క్యూ కడుతూ ఉంటే నడిగడ్డ నేతలు మాత్రం ప్రజల అభివృద్ధి మాకు పట్టదు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. అలంపూర్ నియోజకవర్గంలో ఉన్న ప్రధాన సమస్యలునూతన మండలాలలో జూనియర్ కళాశాలలు, కేజీబీవీలు, ఉండవల్లి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అలంపూర్ చౌరస్తాలో ఉన్న 100 పడకల ఆసుపత్రిలో కనీస మౌలిక సదుపాయాలు లేవు. అలంపూర్ చౌరస్తాలో డిగ్రీ కళాశాల, అయిజ పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బాలికల జూనియర్ కళాశాల, బాలికల వసతి గృహాలు, జూనియర్ సివిల్ కోర్టు, 30 పడకల ఆసుపత్రి నిర్మాణం అసంపూర్తి, నూతన బస్ డిపో, మొదలగునవి కావలసి ఉన్నవి. ఆలంపూర్ లో అధికార పార్టీ ఇన్చార్జ్, ప్రతిపక్ష ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు బేషజాలకు వెళ్లి అభివృద్ధి కానివ్వకుండా అడ్డుకుంటున్నారు. ఇటు గెలిచిన వాళ్ళు పట్టించుకోవటం లేదు, అటు ఓడిపోయిన వాళ్ళు తమకు ఓటు వేయలేదని కోపంతో పట్టించుకోవడం లేదు. దీంతో మధ్యలో ఆలంపూర్ ప్రజలు నష్టపోతున్నారు. ఇప్పటికైనా ఆలంపూర్ ఎమ్ఎల్, ఎమ్మెల్యే, అధికార పార్టీ ఇన్చార్జిలుబేషజాలకు వెళ్లకుండా ప్రజల అభివృద్ధి తమకు శ్రీరామ రక్షా అని భావించి జిల్లాలో ప్రజలకు అవసరమైన విద్యాలయాలు, ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు మంజూరుకు ప్రయత్నించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పట్టణం ప్రధాన కార్యదర్శిలు ప్రతీప్ స్వామి, కంపాటి భగత్ రెడ్డి, ఓబీసీ జిల్లా ప్రధానకార్యదర్శి వెంకటేష్ యాదవ్, లక్ష్మణ చారి, రామకృష్ణ, మధు, కాసోజు లక్ష్మన్న ఆచారి, నరసింహ, రామచారి, కృష్ణ చారి తదితరులు పాలుగోన్నారు.

## ఊరుకొండ మండల అభివృద్ధి విషయం లో ఇవాళ ఎంపీ డీకే అరుణమ్మ కలిసిన ముచ్చర్ల జనార్దన్ రెడ్డి



ఊర్కొండ ,నవంబర్02(వుదయం ప్రతినిధి): ఊరుకొండ మండలం మండల కేంద్రము లో డివైడర్ లేనందున తరుచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న సందర్భంగా మండల ప్రధాన రహదారికి 3 కిలో మీటర్ల డివైడర్ తో కూడిన పోర్ లైన్ ను ఏర్పాటు చెయ్యమని ముచ్చర్లా జనార్దన్ రెడ్డి తో పాటు మండల అధ్యక్షుడు ఆంజనేయులు ఎంపీ ని కోరడం జరిగింది దానికి వారు వెంటనే స్పందించి నేషనల్ హైవే ఎక్షగిటివ్వ్ ఇంజనీర్ రమేష్ నీ ఎస్టిమెంట్ కోసం పంపడం జరిగింది అదే విధంగా పలు గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలను ఎంపీ తో మాట్లాడటం జరిగింది వాటికి సంబంధించిన అధికారులతో మాట్లాడి సమస్యలను తొందరలో నే పరిష్కారం చేస్తానని ఎంపీ డీకే అరుణమ్మ చెప్పడం జరిగింది విశ్వకర్మ స్కీమ్ అప్లై చేసుకున్న లబ్ధిరాలకు వెంటనే లబ్దిదారులకు అందేలా చూడాలి అని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడటం జరిగింది రైతులు కరెంట్ ట్రాన్సఫర్ ల కోసం డి డి లు కట్టిన 6 నెలలు అవుతున్నా రైతులకు ఇంకా ట్రాన్స్ఫార్మర్ లు అందలేదు అని నాగర్ కర్నూలు జిల్లా కరెంట్ %ంఎ% తో మాట్లాడి వెంటనే రైతులకు ట్రాన్స్ఫార్మర్లు అందించాలి అని కోరడం జరిగింది.

## అటవీ అధికారులను సస్పెండ్ చేయాలని మంత్రికి వినతి.



కాగజ్ నగర్, నవంబర్2, (వుదయం ప్రతినిధి): సిర్పూర్ నియోజకవర్గంలో అటవీ అధికారుల దౌర్జన్యాలు, దాష్టికలకు అంతే లేకుండా పోతుందని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం రోజున అటవీ శాఖ మంత్రి కొండ సురేఖను కలిసి అటవీ అధికారులపై ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సిర్పూర్ రేంజ్ ఆఫీసర్, రెబ్బెన సెక్షన్ ఆఫీసర్లు కలిసి ఏడుగురు రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి చిత్రహింసలకు గురి చేశారన్నారు. వారిని సస్పెండ్ చేయాలన్నారు.

## విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పు తీసుకుని రావాలని విద్యా కమీషన్ ను కోరిన

### టిపిసిసి గద్వాల నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి




గద్వాల నవంబర్ 2 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాల బలోపేతం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం తరపున కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన విద్యా పబ్లిక్ హియరింగ్ కు విచ్చేసిన తెలంగాణ విద్యా కమీషన్ కమిటీ చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళికి టిపిసిసి గద్వాల నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో విద్యా వ్యవస్థ పూర్తిగా నాశనం చేయడమే కాకుండా పూర్తిగా ప్రైవేటు విద్యకు భరోసాగా నిలిచిందని, కాంగ్రెస్ ప్రభుత్వం లోనైన ప్రభుత్వ పాఠశాలలో సరైన తరగతి గదులు లేని కారణంగా తీవ్ర ఇబ్బందులకు గురౌతూన్నారని, శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలను పునర్నిర్మాణం చేసి,నాణ్యమైన విద్య,నాణ్యత భోజనం అందజేయాలని,ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక పూర్వ విద్యా నర్సరీ, ఎల్.కేజి, యు,కేజి విద్యను అమలు చేయాలని, బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వసతి గృహాలలో, గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, విద్య వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చేందుకు గాను,నడిగడ్డ ప్రాంతంలో విద్యా కేంద్రాల అభివృద్ధికై ప్రత్యేక నిధులు మంజూరు కై ప్రభుత్వం కృషి చేయాలని విద్యా కమీషన్ చైర్మన్ అకునూరి మురళిని సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి, యువ నాయకులు బంగి నవీన్, జంబయ్య కోరారు.

## నవయతన శ్రీరామ మహోత్సవం

సంగారెడ్డి, ,నవంబర్02(వుదయం ప్రతినిధి): సంగారెడ్డి మండలం ఫసల్వాదిలోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో నానాయాతన శ్రీరామ దీక్షాధారణ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు.

విద్యాపీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి భక్తులకు శ్రీరామ దీక్ష ధారణ చేశారు. 17వ తేదీ వరకు నవయతన శ్రీరామ మహోత్సవ కార్యక్రమం జరుగుతుందని సిద్ధాంతి తెలిపారు.

## గురుకులాల్లో ఆనంద కేళి

నారాయణఖేడ్, ,నవంబర్02(వుదయం ప్రతినిధి): సంక్షేమ వసతి గృహాలు, సంక్షేమ గురుకులాల విద్యార్థులకు సంబంధించి డైట్ మరియు కాస్మెటిక్ ఛార్జిలను రెట్టింపు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో సంబంధిత అధికారులు, విద్యార్థులు సంతోషంలో మునిగి తేలారు. దీని ద్వారా సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా దాదాపు 25 వేల మంది విద్యార్థులు లబ్ధి పొందనున్నారు.

ఇట్టి విషయమై మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ బాలుర పాఠశాల ఝరాసంగం (దిగ్వాల్ ) లో సంబరాలు శనివారం నిర్వహించారు.

# జిల్లాలో వరి ధాన్యం కొనుగోలుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు సిద్ధం

## - వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి నవంబర్ 02(వుదయం ప్రతినిధి):జిల్లాలో వరి ధాన్యం కొనుగోలుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు సిద్దం చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శనివారం వరి కొనుగోలు అంశం పై రాష్ట్ర ఇరిగేషన్, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ సివిల్ సప్లై డి.ఎస్. చౌహాన్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.రాష్ట్రంలో ఈసారి అత్యధికంగా వరి ధాన్యం ఉత్తతి అయ్యిందని, రైతులు కష్టపడి పండించిన పంటను సకాలంలో కొనుగోలు చేసే విధంగా వెంటనే అన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని సూచించారు. ఈసారి సన్న రకం ధాన్యానానికి రైతుకు బొనస్ గా క్వింటాలుకు 500 చెల్లించడం జరుగుతుందని, అందువల్ల సన్న రకం, దొడ్డు రకం వరి కొనుగోలు కేంద్రాలు వేరు వేరుగా ఏర్పాటు చేసి ధాన్యం సైతం వేరుగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను సూచించారు. రానున్న కాలంలో చౌక ధర దుకాణాల ద్వారా సన్న రకం బియ్యం ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మిల్లర్లకు మిల్లింగ్ చార్జీలు సైతం భారీగా పెంచడం జరిగిందని తెలిపారు. మిల్లర్ల నుండి బ్యాంక్ అండర్ టేకింగ్ అగ్రిమెంట్ చేసుకోవాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జిల్లాలో వరి కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందనీ తెలిపారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో ఫ్యాన్ లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, తమ శాతం సమస్యను తగ్గించేందుకు రైతులు వ్యవసాయ విస్తిర్ణాధికారి సూచనలు పాటించి వారు చెప్పినప్పుడే కోతలు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారిని ఆదేశించారు. హర్వెస్టర్ ద్వారా కోతలు జరిగినప్పుడు 18-20 ఆర్.పి.యం పెట్టుకొని కోతలు చేసే విధంగా హార్వెస్టర్లను సూచించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డి.యం. ఇర్ఫాన్, మార్కెటింగ్ శాఖ అధికారి స్వరన్ సింగ్, డి.పి.యం అరుణ, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



రాయపర్తి నవంబర్ 2 (వుదయం ప్రతినిధి ): మండలం మైలారం గ్రామంలోని శ్రీ భాగ్యలక్ష్మి జన్నీ%శీ%గ్ మిల్లు, మొరిపిరాల గ్రామంలోని శ్రీ హరిచందన జన్నింగ్ మిల్లులలో సీసీఐ ద్వారా ప్రత్తి కొనుగోలు కేంద్రాలను పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశశ్విని ఝాన్సీ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ తేమ శాతం ద్వారా పత్తి గిట్టుబాటు ధరనిర్ణయించబడుతుందని,రైతులు తేమశాతం తక్కువ ఉండేలా చూసుకొని ప్రభుత్వ మద్దతు ధర 7,521 రూ ,పొందాలని తెలిపారు,రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని,కేంద్రం కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల పైన వివక్ష చూపుతోందని అన్నారు,అకాల వర్షాలతో పంట దిగుబడి తగ్గిందని, రైతులెవ్వరు ఆందోళన చెందవద్దని తెలిపారు,ఇప్పటికే రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మకంగా 18 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసి రైతు పక్షపాతీగానిలిచిందన్నారు,రైతులను అన్ని విధాలుగా ప్రజా ప్రభుత్వం ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ఎం శ్రీనివాస్, ఎంపీడీవో జి కిషన్ నాయక్, మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనివాస్ రాజు, ఏవో గుమ్మడి వీరభద్రం, తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, పాలకుర్తి దేవస్థాన చైర్మన్ కృష్ణమాచార్యులు దేవస్థానం డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి , మాచర్ల ప్రభాకర్ రెంటాల గోవర్ధన్ రెడ్డి, సిరికొండ కృష్ణారెడ్డి , నంగునూరు అశోక్, కుందూరు విక్రమ్ రెడ్డి, మల్యాల నరసింహమూర్తి, ఉల్లెంగాల నర్సయ్య , ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు, యూత్ అధ్యక్షులు ఎండి మహమూద్, బొమ్మర కళ్యాణ్ గౌడ్, మైలారంగ్రామ పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి ఎల్లా రెడ్డి,మొరిపిరాల గ్రామ పార్టీ అధ్యక్షులు రాజి రెడ్డి, మండల ముఖ్య నాయకులు, అధికారులు, తదితరలు, పాల్గొన్నారు..

# రామాలయంలో భక్తిశ్రద్ధలతో కార్తీకమాస పూజలు ప్రారంభం..



నాగర్ కర్నూల్ నవంబర్ 02(వుదయం ప్రతినిధి) జిల్లా కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శ్రీ క్రోధి నామ సంవత్సరం కార్తీకమాసం పురస్కరించుకొని శనివారం నాడు కార్తీక పాద్యమి రోజున రామాలయంలో ప్రత్యేక కార్తీక పూజలు భక్తిశ్రద్ధలతో సామూహికంగా భక్తులచే ప్రారంభమైనట్లు రామాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు.భక్తులు పరమశివునికి వేదమంత్రోచరణల మధ్య పంచామృత అభిషేకాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు,అర్చనలు చేశారు.సామూహిక దీపారాధనలు భక్తులు చేశారు. ప్రదోషకాలంలో సామూహికంగా భక్తులచే వేదమంత్రోచరణాల మధ్య ఆకాశ దీపోత్సవమును వైభవంగా చేశారు.ధ్వజ స్థంభం,శివాలయం,తులసి మాతకు,జంట నాగుల స్వాముల వారికి,బిల్వ వృక్షము చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం సామూహికంగా విష్ణు సహస్ర నామ పారాయణ పఠనంచేశారు.పాల్గొన్న భక్తులందరికీ తీర్థ ప్రసాదాల వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కందడై శ్రీనివాసాచార్యులు,అర్థం రవీందర్,మల్లేష్, వుల్లయ్య,నంద కిషోర్, చెన్నయ్య,మన్యపు రెడ్డి, రంజిత్,శ్రీను,శివ,మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యం

నకిరేకల్, ,నవంబర్02(వుదయం ప్రతినిధి): నిరుపేద కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యంగా పనిచేస్తానని పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బిఆర్ఎస్ మండల నాయకులు పెద్ది బాలనర్సింహ గౌడ్ శనివారం పేర్కొన్నారు. ఇటీవలె మండల కేంద్రానికి చెందిన కొంపెల్లి వెంకటమ్మ అనారోగ్యంతో మృతిచెందగా ఆమె కుటుంబాన్ని పరామర్శించి 10, 000 వేల రూపాయలు, అదే విధంగా బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చౌగోని జనార్దన్ గౌడ్ కు రూ. 5000 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## సమగ్ర ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి: మండల స్పెషల్ ఆఫీసర్ అంజయ్య



బెల్లంపల్లి, నవంబర్02 (వుదయం ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన సామాజిక, ఆర్థిక,విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే( సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)ను పకడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి కె అంజయ్య పంచాయతీ కార్యదర్శులకు, ఎన్యుమారేటర్లకు సూచించారు. శనివారం తాండూర్ మండలంలోని గోపాల్ నగర్, అచ్చులపూర్ గ్రామాల్లో ఎంపీఓ అనిల్ తో కలిసి సర్వే తీరును పరిశీలించారు. గ్రామానికి సంబంధించిన వివరాలను, హౌస్ లిస్టింగ్ తీరుకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే మండలంలోని రాజీవ్ నగర్, తాండూర్ లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ అంశాలపై కుల సర్వే నిర్వహణకై అధికారులు చేస్తున్న సన్నద్ధత తీరును ఎంపీడీఓ శ్రీనివాస్ పరిశీలించారు. గ్రామానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యం సాధించాలి

## క్రీడాభివృద్ధియే మానసిక అభివృద్ధి

## అంతర్జాతీయ వాలీబాల్ ప్లేయర్ భాగ్యరాజ్




మేళ్లచెరువు/ హుజూర్నగర్ నవంబర్ 2 (వుదయం ప్రతినిధి): సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో కృషి విద్యాలయం నందు అంతర్జాతీయ వాలీబాల్ ఆటగాడు భాగ్యరాజ్ క్రీడలలో ఎలా రాణించాలి అనే విషయం గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగ్యరాజ్ మాట్లాడుతూ ప్రతి పాఠశాల నందు కచ్చితంగా ఒక పీరియడ్ను క్రీడలకు కేటాయించాలని క్రీడలలో రాణించాలంటే మన శరీరం ఫిట్ గా ,దృఢంగా ఉండాలని ప్రతిరోజు ఎక్సర్సైజులు చేయాలని ప్రతిరోజు క్రీడలు ఆడటం వలన శారీరకంగా, మానసికంగా,దృఢంగా ఉంటామని ఎటువంటి సమస్యనైనా పరిష్కరించ కోగలిగే నైపుణ్యం వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమవరపు రమేష్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భద్రావతి భావనాఋషి దేవాలయానికి 1,25,000/ రాతి ధ్వజస్తంభాన్ని ఇచ్చిన మహనీయుడు

## మేళ్లచెరువు వాసి జి.యస్.ఆర్ రియాల్టర్ గజ్జెల శంకర్ రెడ్డి



మేళ్లచెరువు /హుజూర్నగర్ నవంబర్ 2 (వుదయం ప్రతినిధి): సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానము నందు నూతనముగా నిర్మిస్తున్న మార్కండేయ సహిత బద్రావతి భావన రుషి దేవాలయమునకు 1,25,000/ విలువచేసే రాతి ధ్వజ స్తంభాన్ని మేళ్లచెరువు వాసి జి.యస్.ఆర్ రియాల్టర్ గజ్జెల శంకర్ రెడ్డి ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో గజ్జెల శంకర్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయమునకు రాతి ధ్వజ స్తంభాన్ని ఇవ్వటంలో తనకు ఎంతో సంతోషంగా ఉన్నదని, పద్మశాలి అందరూ ఇలాగే ఐక్యతగా ఉండి అందరితో పనులు చేయించుకోవాలని నవంబర్ 18 వ తారీకున జరిగే దేవాలయ ప్రతిష్ట, కీర్తిధ్వజ ప్రతిష్ట,విగ్రహ ప్రతిష్టలన్నీ పద్మశాలీలందరూ ఐక్యతతో,సంతోషంతో, భక్తి భావంతో జరుపుకోవాలని పద్మశాలీలకు పలు సూచనలు చేశారు. పద్మశాలీయులందరూ గజ్జల శంకర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. రాబోయే రోజుల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయాలని గజ్జల శంకర్ రెడ్డి ని పద్మశాలీలు కొనియాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ సామి%శ్రీ% లేటి రంగారావు,మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు మిట్టకోలు సాయికుమార్,గ్రామ అధ్యక్షులు అవ్వారు రాజు, పద్మశాలి కుల బాంధవులు ఎలమంద, రమేష్ ,వీరలింగం, శ్రీను, గణేష్, శివ, మధు, చందు, నరసింహారావు, నరేష్, వెంకట్, సురేష్, శ్రీనివాస్, అంజి ,తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి సేవిస్తున్న ముగ్గురి అరెస్ట్...




ఎల్కతుర్తి నవంబర్ 2 ( వుదయం ప్రతి నిది) గంజాయి సేవిస్తున్న ముగ్గురిని ఎల్కతుర్తి పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ పులి రమేష్ వివరాలు వెల్లడించారు. వారి కథనం ప్రకారం.. ఎల్కతుర్తి మండలం సూరారం ఎల్లమ్మ టెంపుల్ వద్ద యువకులు గంజాయి సేవిస్తున్నట్లు పక్కా సమాచారం రావడంతో ఎల్కతుర్తి ఎస్సై గోదరి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు శనివారం ఉదయం దాడులు నిర్వహించారు. దాడుల్లో సూరారం విలేజ్ కు చెందిన కుర్ర అభినేష్, మొలుగూరి నవీన్, ఛత్తీస్‌గఢ్ కు చెందిన వలస కూలీ సంతోష్ కుమార్ సాహూ గంజాయి తాగుతుండగా చాకచక్యంగా పట్టుకున్నారు. వారిని శనివారం రిమాండ్ కు తరలించినట్లు సీఐ తెలిపారు. ముగ్గురిని చాకచక్యంగా పట్టుకున్న ఎస్సై గోదరి రాజ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ సారంగపాణి, విఠల్, బక్కయ్యను సీఐ అభినందించారు.

సమావేశంలో హెడ్ కానిస్టేబుల్ మల్లేశం, కానిస్టేబుల్ రాజన్న, నిరంజన్, రంజిత్, వలీ, స్వరూప పాల్గొన్నారు.

# జాతీయ సెమినార్ ను జయప్రదం చేయండి

## ♦ యంసిపిఐ (యు) జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సబ్బని రాజేంద్రప్రసాద్



బెల్లంపల్లి, నవంబర్02 (వుదయం ప్రతినిధి) మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (ఐక్య), రివల్యూషనరి మార్క్సిస్టు పార్టీ ఆఫ్ ఇండియా ల ఆధ్వర్యంలో ఏర్పడ్డ కమ్యూనిస్టు కో-ఆర్డినేషన్ కమిటీ సమావేషాలు నవంబర్ 5,6,7 తేదీలలో హైదరాబాద్ బాగ్ లింగం పల్లి ఓంకార్ భవన్ లో జరుగుతున్న సందర్భంగా అక్టోబర్ విప్లవ వార్షికోత్సవం సందర్భంగా నవంబర్ 7న ఉదయం 10-30 నుంచి సాయంత్రం 6 గంటల వరకు సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాదులోప్రస్తుత రాజకీయ పరిస్థితులు - మతోన్మాద కార్పోరేట్ శక్తుల ప్రమాదం - వామపక్ష కమ్యూనిస్టు శక్తుల కర్తవ్యం అనే అంశంపై జాతీయ సెమినార్ ను జయప్రదం చేయాలని యంసిపిఐ (యు) మంచిర్యాల జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ పిలుపు నిచ్చారు. శనివారం కన్నెపల్లి మండలం కొత్తపల్లి లో జాతీయ సెమినార్ గోడ పత్రులను (వాల్ పోస్టర్స్) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో కమ్యూనిస్టు పార్టీ లు ఐక్యంగా లేక పోవటం వలన దేశ ప్రజలు ఆర్దికంగా, సామాజికంగా, రాజకీయంగా, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో తీవ్ర అణిచివేత కు గురై పేదరికం, నిరుద్యోగం, అసమానతలు తీవ్రంగా పెరుగుతున్న తీరు ఆందోళన కలిగిస్తోందని,వీటికి మరింత ఆజ్యం పోసినట్టుగా కేంద్రం లో అదికారంలో ఉన్న మైనారిటీ బిజెపి ప్రభుత్వం దేశ ప్రజలపై యుద్దం చేస్తున్నదని,దేశం లో 80'/, ఉన్న హిందూ ప్రజలపై జి యస్ టి పేరుతో, రైల్వే రంగం ప్రైవేటీకరణ పేరుతో, యల్ ఐ సి, రక్షణ రంగం, విమాన యానం,ఓడ రేవులు, చివరి కి యుద్ద రంగంలో వాడుతున్న పరికారాలను కూడా కార్పోరేట్ సంపన్న వర్గాల కు ఆదాని, అంబానీ లకు అప్పచెప్పి, 78 సంవత్సరాల కాలం నుంచి ఉన్న విదేశాంగ విధానాన్ని కూడా దెబ్బ కొట్టేందుకు కూడా వెనుకాడడం లేదని,అందులో బాగంగానే ఆదాని ఏరో అండ్ డిఫెన్స్ కంపెనీ హెర్మస్ 900 అనే డ్రోన్లను ఇజ్రాయెల్ కు సరపరా చేస్తు కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల ప్రభుత్వంగా మారుతున్నదని, ఈ కార్పొరేట్ వర్గాల దోపిడీ యదేచ్ఛగా సాగేందుకు ఫాసిస్టు విధానాలను అనుసరించి ప్రజా పోరాటాల ను,ఉద్యమాలను అణిచి వేస్తున్నదని,దీనికి ప్రజా పక్ష పార్టీలు అయిన కమ్యూనిస్టు పార్టీలు తగిన ఐక్య కార్యాచరణ తో ముందుకు వెళ్ళుటకు యంసిపిఐ(యు)-ఆర్ యం పి ఐ ల ఆధ్వర్యంలో కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ జాతీయ సెమినార్ అక్టోబర్ విప్లవ వార్షికోత్సవ స్ఫూర్తితో నవంబర్ 7న తేదీన సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కొనసాగుతుందని దీనికి వామపక్ష మేదావులు, విద్యావంతులు, ప్రజాతంత్ర వాదులు,యువతవిద్యార్థి, కార్మిక సకల వర్గాలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు)పార్టీ,ఎఐఎఫ్డి డబ్ల్యు నాయకులు దుర్గం లక్ష్మి, కావెంర పద్మ,సంతోష్,అనిల్,నరేష్,వెంకట్,రాజలింగు, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్మశానవాటిక స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

కార్వాన్, ,నవంబర్02(వుదయం ప్రతినిధి): కార్వాన్ పరిధి ఇబ్రహీం బాగ్ లో గల సర్వే నెంబర్లు 166, 177 లో క్రిస్టియన్ స్మశానవాటిక ఏర్పాటు కోసం స్థలాన్ని కార్వాన్ ఎమ్మెల్యే కౌసార్ మొహియుద్దీన్ శనివారం పరిశీలించారు. రెండు ఎకరాల స్థలాన్ని శ్మశానవాటికకు కేటాయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎంఐఎం పార్టీ ప్రతి ఒక్కరికీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ వజీఉజ్జమా తదితరులు పాల్గొన్నారు.

## ముషీరాబాద్‌లో నేడు ప్రత్యేక ఆకర్షణగా దున్నరాజు

ముషీరాబాద్,,నవంబర్02(వుదయం ప్రతినిధి): ముషీరాబాద్ లో గోలు టూ దున్నరాజు ఈసారి ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందని బీఆర్ఎస్ నేత ఎడ్ల హరిబాబు యాదవ్ తెలిపారు. నారాయణగూడ సదర్ సమ్మేళనంలో ఈ దున్నరాజుని ప్రదర్శించనున్నారు. గోలు టూ 7 అడుగులకు పైగా ఎత్తు, 14 అడుగుల పొడవు, 2వేల కిలోల బరువుతో భారీ ఆకారంలో ఉంది. శనివారం సాయంత్రం ముషీరాబాద్ నుంచి నారాయణగూడ వరకు ర్యాలీగా వెళ్తారు. అక్కడ యాదవ సోదరులతో అలయ్ బలయ్ తీసుకోనున్నట్లు హరిబాబు యాదవ్ తెలిపారు.

# పోలీసుల చేతికి చిక్కిన దొంగల ముఠా

## 9, లక్షల 35 వేల రూపాయల విలువైన ఆభరణాలు రికవరీ



వెల్దండ నవంబర్ 2 (ఆవుద యం ప్రతినిధి) పోలీసుల కళ్ళు కప్పి గత కొంతకాలంగా దొంగతనా లకు పాల్పడుతున్న అంతర్ జిల్లా దొంగల ముఠాను ఎట్టకేలకు వెల్దండ సర్కిల్ ఇన్స్పెక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో వంగూరు మండలం శ్రీశైలం చౌరస్తాలో వాహనాల తనిఖీలు భాగంగా దొంగల ముఠాను పట్టుకున్నారు మండల కేంద్రంలోని సర్కిల్ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలను సీఐ వెల్లడించారు జిల్లా ఎస్పీ, డి.ఎస్.పి ఆదేశాల మేరకు శ్రీశైలం చౌరస్తాలో వాహనాల తనిఖీ చేస్తుండగా ఎర్టిగా కారులో వెళ్తున్న దొంగల ముఠాను పట్టుకొని విచారించగా వికారాబాద్ కు చెందిన మాణిక్యం, బాల్రాజ్ మరో ఇద్దరు కలిసి వంగూరు, ఉప్పు నుంతల, కల్వకుర్తి లోని గ్రామాల్లో పలు దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నారు వీరి వద్ద నుంచి తొమ్మిది లక్షల 35 వేల విలువైన బంగారు, వెండి ఆవరణలు, రెండు సెల్ ఫోన్లు, 50 వేల రూపాయలు నగదును రికవరీ చేసినట్లు సిఐ తెలిపారు దొంగతనానికి పాల్పడిన దొంగలను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు పేర్కొన్నారు ఈ మేరకు చాకచక్యంతో దొంగల ముఠాను పట్టుకున్న వెల్దండ, వంగూరు, కల్వకుర్తి ఎస్సైలను,, వంగూరు పిసి ఆంజనేయులు,, పీసీ ఆంజనేయులు, కిషోర్ రెడ్డి, రాంబాబు, శ్రీనివాస్ రెడ్డి లను లను జిల్లా ఎస్పీ అభినందించి రివార్డ్ అందజేసినట్లు సిఐ తెలిపారు

# కులగణన సర్వేపై



పెద్దపల్లి జిల్లా: నవంబర్,2 (వుదయం) ప్రతినిధి,ః సమానత్వం లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 6 నుంచి సామాజిక, ఆర్థిక, కుల గణన సర్వే ప్రారంభం.ఇంటింటి సర్వేలో సంపూర్ణ వివరాలు సేకరణ – ఉపాధ్యాయులు ఎన్యుమరేటర్లుగా సేవలు.పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు ఆధ్వర్యంలో పెద్దపల్లి డిసిసి అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ రాజ్ ఠాకూర్ తో కలిసి కుల గణన పై జిల్లా స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఇంటింటి సర్వేతో ప్రజా సంక్షేమం, ఎన్నికల మేనిఫెస్టో హామీల అమలు – నేతలకు, కార్యకర్తలకు సర్వే అంశాల వివరాలు.

# మాజీ మంత్రి కొప్పులను కలిసిన బీఆర్ఎస్ నాయకులు



ఎండపల్లి,నవంబర్ 2 (వుదయం విలేఖరి): మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఇటీవల విదేశీ పర్యటన ముగించుకొని స్వదేశానికి తిరిగి రాగా శనివారం మండలంలోని పాత గూడూరు గ్రామ బీఆర్ఎస్ నాయకులు కరీంనగర్ లోని వారి స్వగృహంలో మాజీ మంత్రి దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బోయిని మధు, ఉప్పు రాజయ్య, పొనుగోటి యుగంధర్ రావు, ఉష్కమల్ల పరంధాములు, ముక్తి చందు తదితరులు పాల్గొన్నారు.

# నేడు పారా లీగల్ వాలంటీర్ల సమావేశం

సంగెం నవంబర్ 2 వుదయం ప్రతినిధి వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా శిక్షణ పొందిన పారా లీగల్ వాలంటీర్ల సమావేశం నేడు మధ్యాహ్నం 3 గంటలకు సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు సంస్థ కార్యదర్శి యం. సాయి కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో గ్రామాలలో, కమ్యూనిటీ సెంటర్లలో, వివిధ న్యాయ సేవలను అందించటానికి వాలంటీర్లను వినియోగించనున్నట్లు ఆయన తెలిపారు.

ఇప్పటికే శిక్షణ పొందిన వాలంటీర్లకు జారీ చేసిన గుర్తింపు కార్డుల గడువు ముగిసిపోయినందున తిరిగి నూతన గుర్తింపు కార్డులను జారీ చేస్తున్నట్లు తెలిపారు. ఈసరికే శిక్షణ పొందిన వాలంటీర్లు వారి పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో సహా సోమవారం సమావేశానికి హాజరు కావాలని కోరారు.

# ఫాన్సీ, పండ్ల దుకాణాలు దగ్ధం



జిన్నారం మండలం ,నవంబర్02(వుదయం ప్రతినిధి): ఐడిఏ బొల్లారంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మార్కెట్లోని ఫ్యాన్సీ స్టోర్ తో పాటు రెండు పండ్ల దుకాణాలు దగ్ధమైన సంఘటన ఐడిఏ బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం... స్థానిక మార్కెట్ లో వలస రాష్ట్రానికి చెందిన జితేందర్ కుటుంబ పోషణ నిమిత్తం భార్యతో కలిసి ఫ్యాన్సీ దుకాణం నడుపుతున్నాడు. గురువారం అర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్ తో ఫ్యాన్సీ స్టోర్ తో పాటు పక్కనే ఉన్న రెండు పండ్ల దుకాణాలు ప్రమాదవశాత్తు మంటలు అంటుకున్నాయి. ఘటనలో ఫాన్సీ షాపులోని సుమారు 5 లక్షల రూపాయల వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి. విషయం తెలుసుకున్న స్థానిక సంఘ సేవకులు ఆనంద్ కృష్ణారెడ్డి వలస కుటుంబానికి ధైర్యం కల్పిస్తూ అండగా నిలిచి రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రభుత్వం నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# నర్సంపేట నియోజకవర్గంలో 21 వేల సభ్యత నమోదు దిశగా బిజెపి.

**సభ్యత్వ నమోదు కు సహకరించిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతా వందనాలు.**

**నర్సంపేట బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కంభంపాటి పుల్లారావు (ప్రతాప్).**



నర్సంపేట వుదయం ప్రతినిధి నవంబర్ 2.నర్సంపేటలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వం 21 వేలకు దరిదాపుల్లో ఉన్నట్టు ఈ సభ్యత్వానికి సహకరించిన నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులందరికి డాక్టర్ కంభంపాటి ప్రతాప్ అభినందనలు తెలియజేశారు. గత 40 రోజులుగా జరుగుతున్న భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నవోదు కార్యక్రమంలో భాగంగా నర్సంపేట నియోజకవర్గంలో 21 వేల సభ్యత్వ నమోదు కావడం ఈ సభ్యత నమోదు ఇంత పెద్ద ఎత్తున కావడంలో కృషి చేసినటువంటి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు జిల్లా నాయకులకు ముఖ్యంగా కార్యకర్త సోదర సోదరీమణులందరికీ కూడా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియ చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ మరియు దేశం కోసం ధర్మం కోసం నిలబడే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ సభ్యత్వం పొందడానికి ఆసక్తి ఉన్న అందరూ కూడా ఈనెల 10వ తారీఖు లోపు మీ యొక్క సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాల్సిందిగా ప్రజలందరిని కోరారు. నీరు నిధులు నియామకాల కోసం సాధించుకునే తెలంగాణలో గత పది సంవత్సరాలు బారాస ప్రభుత్వం నిట్టనిలువునా తెలంగాణ ప్రజలను దోపిడికి గురి చేస్తే మేమేదో ఎలుగబెడతామని వచ్చిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అనతి కాలంలోనే ప్రజాగ్రహానికి గురవుతూ ప్రజా పాలన పక్కకు పెట్టి అంతర్గతకుములాటలతో పాలనని భ్రష్ట పట్టించిన ఈ ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన ఏ ఒక్క హామీ నైనా ఆచరణ లో కొనసాగించిందా ? ఇప్పటికైనా తెలంగాణ ప్రజానీకం కళ్ళు తెరిచి ప్రజలకు నిస్వార్థంగా సేవ చేసే పార్టీ ఏదో తెలుసుకోవాలని అది భారతీయ జనతా పార్టీ మాత్రమేనని భారతీయ జనతా పార్టీతో మాత్రమే సాధ్యమవుతుందని తెలిపారు. భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలోనే ఎన్నో ప్రోత్సకాలను సాధ్యం కాదు అనుకున్న ఎన్నో కార్యక్రమాలను చేసి నిరూపించింది. ఈ సభ్యత్వ నమోదు స్వచ్ఛందంగా ప్రజలందరూ ముందుకు వచ్చి 50 వేలకు చేరాలని నరేంద్ర మోడీ కి మనమందరం అండగా నిలవాలని రాబోయేది తెలంగాణలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమేనని అప్పుడు మనందరికీ చాలా మంచి రోజులు వస్తాయని మాటల ప్రభుత్వం కాకుండ చేతల ప్రభుత్వం వస్తుందని దీనికి నియోజకవర్గ ప్రజలందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సభ్యత్వానికి ముందుకొచ్చి సొంతంగా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి చేతులెత్తి నమస్కరిస్తున్న అని తెలిపారు. మీ అందరి ఆదరణ ఎల్లప్పుడూ ఎల్లవేళలా నాకు పార్టీకి ఇలా కొనసాగించాలని కార్యకర్తలకు ప్రజలకు పిలుపునిచ్చారు.

# దడ పుట్టిస్తున్న గ్యాస్ గోదాం దారి

**గుబులు పుట్టిస్తున్న గుంతలు**

**దుమ్ము లేపుతున్న ఇసుక మేటలు.**

**ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు.**

**పట్టించుకోని యజమాన్యం.**



లక్షెట్టిపేట నవంబర్ 2: (వుదయం ప్రతినిధి): పట్టణంలోని ఇండియన్ గ్యాస్ గోదాం కు వెళ్లే దారి గురించి పట్టించుకునే నాథుడే లేకుండా పోయారని గ్యాస్ కస్టమర్ వినియోగదారులు బాధపడుతున్నరు. మెయిన్ రోడ్ కి అతి చేరువులలో ఇబ్బంది కరంగా ఉందన్నారు. స్థానిక నివాసైన దర్శనాల నవీన్ కుమార్ మాట్లాడుతూ.... నిత్యం ఈ దారి గుండా ప్రయాణించే వినియోగదారులు ఎప్పుడూ ప్రమాదం జరుగుతుందో అని భయపడుతూ ప్రయాణిస్తున్నారని అన్నారు. సంబంధిత యజమాన్యం నిమ్మకు నేరెత్తన్నట్లు వ్యవహరిస్తున్నారని ఆయన వాపోతున్నారు.గ్యాస్ గోదాం నడిపే యాజమాన్యం ఇండ్ల మధ్యలో గ్యాస్ గోదాం ను నిర్మించిన సంబంధిత అధికారులు దృష్టి పెట్టడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులు వినియోగదారుల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు.

# అమరుల ఆశయ సాధనకై పోరాడుదాం

## ముస్మి అమరవీరులకు విప్లవ జోహార్లు



కొత్తగూడ నవంబర్ 02(వుదయం ప్రతినిధి ):నవంబర్ 1 నుండి 9 వరకు జరుగు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి ముస్మీ గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ముస్మీ ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో అమరులు కామ్రేడ్ గట్టి వీరభద్రయ్య, భూక్య ఆక్రు, బానోత్ రాజేందర్, లూనావ జతేశ్వర్ ల స్తూపాలపై ఎర్రజెండాలు ఎగరవేసి డప్పు కళాకారులతో భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించి సంస్మరణ సభ గట్టి సురేందర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం పాల్గొని మాట్లాడుతూ ఏజెన్సీ ఆదివాసి మారుమూల ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నిర్వహించిన ప్రజా ఉద్యమాలలో భాగస్వాములై వారి చివరి శ్వాస వరకు నిస్వార్థంగా ప్రజల కోసం పనిచేసి అమరులు అయ్యారని వారు అన్నారు.ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని అమరుల ఆశయ సాధనకై ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ యొక్క కార్యక్రమంలో పార్టీ నాయకులువసునూరి రాజమల్లు,గట్టి, నాగయ్య, పూర్ణచందర్, రామచంద్రు, జామ్లా, గట్టి సతీష్, నరేష్, పిట్టల దేవేందర్, శ్రీను, రామస్వామి, రామ్ సింగ్, నాగేష్, రాజా, భానోత్ మోహన్, భూక్య స్వామి,తదితరులు పాల్గొన్నారు.


# అమరుల ఆశయ సాధనకై పోరాడుదాం

## ముస్మి అమరవీరులకు విప్లవ జోహార్లు




కొత్తగూడ నవంబర్ 02(వుదయం ప్రతినిధి ):నవంబర్ 1 నుండి 9 వరకు జరుగు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి ముస్మీ గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ముస్మీ ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో అమరులు కామ్రేడ్ గట్టి వీరభద్రయ్య, భూక్య ఆక్రు, బానోత్ రాజేందర్, లూనావ జతేశ్వర్ ల స్తూపాలపై ఎర్రజెండాలు ఎగరవేసి డప్పు కళాకారులతో భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించి సంస్మరణ సభ గట్టి సురేందర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం పాల్గొని మాట్లాడుతూ ఏజెన్సీ ఆదివాసి మారుమూల ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నిర్వహించిన ప్రజా ఉద్యమాలలో భాగస్వాములై వారి చివరి శ్వాస వరకు నిస్వార్థంగా ప్రజల కోసం పనిచేసి అమరులు అయ్యారని వారు అన్నారు.ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని అమరుల ఆశయ సాధనకై ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ యొక్క కార్యక్రమంలో పార్టీ నాయకులుపసునూరి రాజమల్లు,గట్టి, నాగయ్య, పూర్ణచందర్, రామచంద్రు, జామ్లా, గట్టి సతీష్, నరేష్, పిట్టల దేవేందర్, శ్రీను, రామస్వామి, రామ్ సింగ్, నాగేష్, రాజా, భానోత్ మోహన్, భూక్య స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

## – ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



జిన్నారం మండల ,నవంబర్02(వుదయం ప్రతినిధి): కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో శనివారం పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన 21 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా మంజూరైన ఇరవై ఒక్క లక్షల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందన్నారు. పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ప్రభుత్వం పెద్ద దిక్కు గా మారి అండగా నిలుస్తుంది అన్నారు. సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ తాసిల్దార్ బిక్షపతి నాయకులు కృష్ణ శ్రీకాంత్ రెడ్డి ఆయా గ్రామాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఆగి ఉన్న లారీని గుద్ది తీవ్ర రక్తస్రావంతో మృతి





కాసిపేట నవంబర్ 2 (వుదయం విలేకరి) ఆగి ఉన్న లారీని గుద్ది మృతి చెందిన దేవాపూర్ కు చెందిన చేదం తిరుపతి (26) శనివారం ఉదయం 3 గంటల సమయంలో చింతగూడ గ్రామం నుంచి తన మోటార్ సైకిల్ పై దేవాపూర్ లోని తన ఇంటికి తిరిగి వస్తుండగా లారీ యార్డ్ వద్ద ఆగి ఉన్న లారీని ప్రమాదవశాత్తు వెనుక నుండి గుద్దు కోవడం వలన తలకు తీవ్రమైన గాయం అయి తీవ్ర రక్త స్రావం జరిగి చేదం తిరుపతి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తల్లి చేదం రాజక్క ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు దేవాపూర్ ఎస్సై ఆంజనేయులు తెలిపారు

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



గుమ్మడిదల మండల ,నవంబర్02(వుదయం ప్రతినిధి): పరిధిలోని కొత్తపల్లి కానుకుంటా గ్రామాల్లో శనివారం మండల వ్యవసాయ అధికారి డి శ్రీనివాసరావు గ్రామ రైతులు స్థానిక నాయకులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వానికి తమదాన్యాన్ని విక్రయించి మద్దతు పొందడంతోపాటు 500 రూపాయల బోనస్ అందుతుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు అధికారులు రైతు సంఘాల నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన ఘనత మాజీ సిఎం కేసీఆర్ దే

## – ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు ప్రక్రియను నిర్వహించాలి

## – బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



గుమ్మడిదల మండల ,నవంబర్02(వుదయం ప్రతినిధి): రైతాంగం ఆరుకాలం కష్టపడి పండించిన పంటను నేరుగా ప్రభుత్వం కొనుగోలు చేసే ప్రక్రియను ప్రారంభించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ కే దక్కుతుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం పట్ల ఆయన మీడియాతో మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎలాంటి ఆంక్షలు విధించకుండా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు ప్రక్రియను వేగంగా విజయవంతంగా నిర్వహించాలని కోరారు. రైతులకు అన్ని విధాల సహకారాలను అందిస్తూ రైతుబంధు రైతు బీమా లాంటి పథకాలను అందించిన ఘనత.. రైతంగం ఆరుకాలం కష్టపడి పండించిన పంటను నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేసే విధంగా ప్రక్రియ ప్రారంభించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ కి దక్కుతుందని అన్నారు. తెలంగాణ రైతంగానికి ఎల్లప్పుడూ బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు.

# యువత స్వయం ఉపాధితో ముందడుగు వేయాలి

## సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



గుమ్మడిదల మండలం ,నవంబర్02(వుదయం ప్రతినిధి): గుమ్మడిదలలో యువత స్వయం ఉపాధితో ముందడుగు వేయాలని సిజిఆర్ ట్రస్టు చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మండల కేంద్రానికి చెందిన బల్లెపు ధనరాజ్ అనే యువకుడి నూతన కెమెరాను స్థానిక నాయకులతో కలిసి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత కేవలం ఉద్యోగాలపైనే ఆధారపడకుండా తమ స్వయం శక్తితో స్వయం ఉపాధి పై ముందుకు సాగే విధంగా ప్రణాళిక రూపొందించుకోవాలని తమ కాలపై తాము నిలబడేలా స్వయం ఉపాధి కల్పించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చిమ్ముల దేవేందర్ రెడ్డి, ఆకుల సత్యనారాయణ, చెన్నం శెట్టి సూర్యనారాయణ, నల్లూరు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్



## గూగుల్ పిక్సెల్ ఫోన్లపై నిషేధం విధించిన ఇండోనేషియా

గూగుల్ పిక్సెల్ ఫోన్ల అమ్మకాలపై ఇండోనేషియా కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో గూగుల్ పిక్సెల్ ఫోన్ల అమ్మకాలను నిషేధిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. ఐఫోన్ 16 వినియోగాన్ని చట్టవిరుద్ధంగా ప్రకటించిన కొద్ది రోజులకే ఈ నిర్ణయం తీసుకుంది. ఇండోనేషియాలో విక్రయించే నిర్దిష్ట స్మార్ట్‌ఫోన్‌ల్లో కనీసం 40 శాతం స్థానికంగా తయారు చేయబడిన భాగాలను కలిగి ఉండాలనే నిబంధనలను గూగుల్ పాటించనందున ఈ నిర్ణయం తీసుకుంది. నిషేధంపై గూగుల్ స్పందిస్తూ.. ఇండోనేషియాలో పిక్సెల్ ఫోన్‌లు అధికారికంగా పంపిణీ చేయబడలేదని గూగుల్ పేర్కొంది. స్థానిక కంటెంట్‌కు సంబంధించిన ధృవీకరణ పొందేవరకు గూగుల్ తన పిక్సెల్ స్మార్ట్‌ఫోన్‌లను విక్రయించదు. ఇండోనేషియాలోని



పెట్టుబడిదారులందరికీ అవకాశం అందించేందుకు, ప్రాంతీయ పారిశ్రామిక విలువను పెంచడానికి ఈ కొత్త నియమాలను తీసుకొచ్చింది.

"ఇండోనేషియాలో పెట్టుబడి పెట్టే పెట్టుబడిదారులందరి కోసం స్థానిక కంటెంట్ సంబంధిత విధానాలు రూపొందించినట్టు పరిశ్రమ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఫెబ్రి హెండ్రీ ఆంటోని అరీఫ్ పేర్కొన్నారు.

## అక్టోబర్‌లో అత్యధిక జిఎస్‌టి వసూళ్లు

అక్టోబర్ నెలలో జిఎస్‌టి వసూళ్లు రూ.1.87 కోట్లను అధిగమించాయి. గతేడాదిలో అక్టోబర్‌తో పోలిస్తే.. 9 శాతం పెరిగినట్లు ఆర్థిక శాఖ శుక్రవారం విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. గతేడాది అక్టోబర్‌లో రూ 1.72 లక్షల కోట్లు వసూలయ్యాయి. సెప్టెంబర్ నెలలో 40 నెలల కనిష్ట స్థాయి 6.5 శాతం నుండి అక్టోబర్‌లో 8.9 శాతానికి వృద్ధి పుంజుకోవడంతో, రెండవ అత్యధిక నెలవారీ వసూళ్లుగా రికార్డు నమోదైంది. సిజిఎస్‌టి, ఎస్‌జిఎస్‌టి, ఐజిఎస్‌టి మరియు సెస్ అక్టోబర్‌లో పెరిగినట్లు నివేదిక పేర్కొంది. 2024లో ఇప్పటివరకు, మొత్తం జిఎస్‌టి వసూళ్లు 9.4 శాతం పెరిగి రూ.12.74 లక్షల కోట్లకు చేరాయి. 2023లో ఇదే సమయంలో రూ.11.64 లక్షల కోట్లు వసూలయ్యాయి. ఈ ఏడాది ఏప్రిల్‌లో జిఎస్‌టి రికార్డు గరిష్ట స్థాయి రూ. 2.10 లక్షల కోట్లకు చేరుకున్న సంగతి తెలిసిందే. 2023-24 ఆర్థిక సంవత్సరంలో, స్థూల జిఎస్‌టి వసూళ్లు గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 11.7 శాతం పెరుగుదలతో రూ. 20.18 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. దేశీయ లావాదేవీల నుండి జిఎస్‌టి 10.6 శాతం వృద్ధి చెంది రూ.1.42 లక్షల కోట్లకు చేరుకుంది, అయితే అక్టోబర్ 2024లో దిగుమతులపై పన్ను దాదాపు 4 శాతం పెరిగి రూ.45,096 కోట్లకు చేరుకుంది.

## రెపో రేటును 25 పాయింట్లు తగ్గించనున్న ఆర్‌బీఐ?

భారతదేశ ఆర్థిక వృద్ధిని పెంచేందుకు డిసెంబర్ మాసంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) తన కీలక పాలసీ రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించవచ్చని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు. మొత్తంగా 25 బేసిస్ పాయింట్స్ తగ్గించి 6.25 శాతానికి చేరుకుంటుంది. ఇకపోతే, సెప్టెంబర్‌లో ద్రవ్యోల్బణం 5.49 శాతానికి పెరగగా, ప్రస్తుత త్రైమాసికంలో ఇది 4.9 శాతానికి పడిపోతుందని అంచనా వేస్తున్నారు ఆర్థికవేత్తలు. అంతేకాకుండా ఆ తర్వాతి జనవరి-మార్చి త్రైమాసికంలో ద్రవ్యోల్బణం 4.6 శాతానికి తగ్గవచ్చని అంచనాలు వేస్తున్నారు. దీంతో ఆర్‌బీఐ రేట్లను



తగ్గించేలా అర్థమవుతుంది. ద్రవ్యోల్బణం, వృద్ధి మధ్య సమతుల్యత "బాగా దెబ్బతింది" అని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. వచ్చే త్రైమాసికంలో ద్రవ్యోల్బణం తగ్గుతుందని ఆయన ఆశిస్తున్నట్లు ఓ మీడియాతో తెలిపారు. ద్రవ్య విధాన కమిటీ సమావేశంలో, ఆర్‌బిఐ తన వైఖరిని మునుపటి నుండి అనుకూల వైఖరికి తటస్థంగా మార్చుకుంది. ఇప్పుడు, ఆర్థికవేత్తలు వృద్ధిలో కనిష్ట మందగమనాన్ని అంచనా వేస్తున్నారని, అందువల్ల రేటు తగ్గింపు అవకాశం ఉందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అయితే, ఓ సర్వే ప్రకారం 57 మంది ఆర్థికవేత్తలలో 30 మంది మెజారిటీ తదుపరి ద్రవ్య విధాన సమావేశంలో రెపో రేటులో 25 బేసిస్ పాయింట్లను 6.25 శాతానికి తగ్గించాలని భావిస్తున్నారు. మిగిలిన వారు రేటులో ఎటువంటి మార్పును సూచించలేదు. భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని అంచనా వేస్తున్నారు. అయితే, 2023-24 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి అంచనా 8.2 శాతం నుంచి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 6.9 శాతానికి, వచ్చే ఏడాది 6.7 శాతానికి తగ్గింది. ఆర్‌బీఐ అంచనా వేసిన 7.2, 7.1 శాతం కంటే ఇది చాలా తక్కువ.

## భారత్‌లో యాపిల్‌కు రికార్డు ఆదాయాలు



ఐఫోన్ తయారీ కంపెనీ యాపిల్, భారత్‌లో ఆల్‌టైం రికార్డు ఆదాయాన్ని నమోదు చేస్తోందని సీఈఓ టిమ్ కుక్ పేర్కొన్నారు. సెప్టెంబరు 2024 త్రైమాసికంలో ఐప్యాడ్ విక్రయాల్లో రెండంకెల వృద్ధి కనిపించిందని పేర్కొన్నారు. ఏడాది కిందట ఇదే మూడు నెలలతో పోలిస్తే సంస్థ మొత్తం నికర విక్రయాలు 89.49 బి. డాలర్ల నుంచి 6% వృద్ధితో 94.93 బిలియన్ డాలర్లు (సుమారు రూ.8 లక్షల కోట్లు)గా నమోదయ్యాయి. 'అమెరికా, ఐరోపా, ఇతర ఆసియా పసిఫిక్ ప్రాంతాల్లోనూ సెప్టెంబరు త్రైమాసికంలో రికార్డు ఆదాయం నమోదు చేయడానికి సిద్ధంగా ఉన్నాం. అమెరికా, బ్రెజిల్, మెక్సికో, ఫ్రాన్స్, బ్రిటన్, కొరియా, మలేషియా, థాయ్‌ల్యాండ్, సౌదీ అరేబియా, యూఏఈల్లో ఎక్కువ గణాంకాలు నమోదవుతాయి. భారత్ విషయానికొస్తే ఆల్‌టైం రికార్డు ఆదాయాన్ని నమోదు చేయనున్నామ'ని టిమ్ కుక్ కంపెనీ ఎర్నింగ్స్ కాల్‌లో పేర్కొన్నారు. సెప్టెంబరు త్రైమాసికంలో భారత్‌లో రెండు(ముంబయి, దిల్లీ) కొత్త స్టోర్లను ఏర్పాటు చేశాం. నాలుగు కొత్త స్టోర్లను త్వరలోనే ఏర్పాటు చేస్తామనీ తెలిపారు. పుణె, బెంగళూరు, దిల్లీ-ఎన్‌సీఆర్, ముంబయిలలో ఇవి రానున్నాయని కంపెనీ ప్రకటించింది.

## దేశంలో రెండు లక్షల కిరాణా షాపులు బంద్..



దేశంలో ఆన్‌లైన్ కొనుగోళ్ల సంస్కృతి క్రమంగా పెరుగుతోంది. చిప్స్ ప్యాకెట్, చాక్లెట్ నుంచి మొదలుకుని ఏ వస్తువు కావాలన్నా కూడా అనేక మంది ఆన్‌లైన్ సేల్స్ వైపే మొగ్గుచూపుతున్నారు. ఇటీవల మార్కెట్లోకి వచ్చిన క్విక్ కామర్స్ సంస్థలు జెప్టో, బ్లింకిట్ వంటి కంపెనీలు 10 నిమిషాల్లోనే వారి గిడ్డంగుల నుంచి ఆయా వస్తువలను కస్టమర్ల ఇంటికి తెచ్చి డెలివరీ చేస్తున్నాయి. దీంతో అనేక మంది ఆన్‌లైన్‌లో కొనుగోళ్లు చేసేందుకు ఇష్టపడుతున్నారు. దీనికి తోడు పలురకాల ఆఫర్ల పేరుతో కస్టమర్లకు తక్కువ ధరకు ఉత్పత్తులను ఇస్తామని ప్రకటిస్తున్న నేపథ్యంలో ప్రధానంగా నగరాల్లోని జనాలు వీటివైపే చూస్తున్నారు. ఈ ఆన్‌లైన్ విక్రయాల ప్రభావం కాస్తా సూపర్‌మార్కెట్లు, కిరాణా షాపులపై పడింది. దీంతో గత కొన్ని నెలల్లో దేశవ్యాప్తంగా దాదాపు రెండు లక్షల కిరాణా షాపులు మూతపడ్డాయి. ఆల్ ఇండియా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ ఈ నివేదికను ప్రకటించడం విశేషం. క్విక్ కామర్స్ వ్యాపారం వేగంగా వృద్ధి చెందడం వల్ల సుమారు 2 లక్షల కిరాణా షాపులు బంద్ అయినట్లు ప్రకటించారు. ఈ వృద్ధి ప్రధానంగా మెట్రోపాలిటన్ ప్రాంతాల్లో అత్యధిక ప్రభావాన్ని చూపించింది. ఆ తర్వాత టైర్-1 నగరాల్లో (30 శాతం), టైర్ 2, 3 నగరాల్లో (25 శాతం) కిరాణా దుకాణాలు మూసివేయబడ్డాయి. నివేదిక ప్రకారం మెట్రోలలో నెలవారీ సగటు టర్నోవర్ రూ. 5.5 లక్షలతో 17 లక్షల దుకాణాలు ఉన్నాయి. వాటిలో 45% మూతపడ్డాయి. సగటు నెలవారీ టర్నోవర్ రూ. 3.5 లక్షలతో 12 లక్షల దుకాణాలు ఉన్న టైర్-1 నగరాల్లో 30% దుకాణాలు మూతపడగా, టైర్-2 నగరాల్లో 25% షాపులు బంద్ అయ్యాయి. దేశంలో మొత్తం 1.3 కోట్ల కిరాణా షాపులున్నాయి. వీటిలో టైర్ 1 నగరాల్లో అంటే పెద్ద నగరాల్లో 12 లక్షల దుకాణాలు ఉండగా, టైర్-2, టైర్-3 నగరాల్లో కోటి కిరాణా షాపులున్నాయి.

## చిక్కుల్లో అనిల్ అంబానీ..

### సెబీ డిమాండ్ నోటీస్‌లో ఏముదంటే..?

రిలయన్స్ హోమ్ ఫైనాన్స్, ఆరు అనుబంధ కంపెనీలు రూ. 154.50 కోట్లు చెల్లించాలని సెబీ నోటీసులు జారీ చేయడంతో రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీ సవాళ్ల ఎదుర్కొంటున్నారు. నిధుల దుర్వినియోగానికి సంబంధించి బకాయిలను చెల్లించాలని దీనికి ఈ సంస్థలకు 15 రోజుల గడువు ఇచ్చింది. పాటించకుంటే ఆస్తులు, బ్యాంకు ఖాతాలను సీజ్ చేస్తామని సెబీ హెచ్చరించింది.



క్రెస్ట్ లాజిస్టిక్స్, రిలయన్స్ యూనికార్న్ ఎంటర్‌ప్రైజెస్, రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్, రిలయన్స్ బ్రాడ్‌కాస్ట్ హోల్డింగ్స్ వంటి కంపెనీలు గతంలో చెల్లించకుండా మిగిలిపోయాయి. రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ ప్రమోటర్ సంస్థతో సహా 6 సంస్థలకు రూ. 154.50 కోట్లు చెల్లించాలని సెబీ బుధవారం డిమాండ్ నోటీసులు పంపింది. 15 రోజుల్లోగా చెల్లించకుంటే ఆస్తులు, బ్యాంకు ఖాతాలను జప్తు చేస్తామని రెగ్యులేటర్ ఈ సంస్థలను హెచ్చరించింది. క్రెస్ట్ లాజిస్టిక్స్ అండ్ ఇంజినీర్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ప్రస్తుతం సీఎల్ఈ ప్రైవేట్ లిమిటెడ్), రిలయన్స్ యూనికార్న్ ఎంటర్‌ప్రైవేట్ లిమిటెడ్, రిలయన్స్ ఎక్స్ఛేంజ్ నెక్ట్స్ లిమిటెడ్, రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్, రిలయన్స్ బిజినెస్ బ్రాడ్కాస్ట్ న్యూస్ హోల్డింగ్స్ లిమిటెడ్, రిలయన్స్ క్లీన్జెన్ లిమిటెడ్లకు నోటీసులు పంపారు. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) ఆగస్టులో విధించిన జరిమానాను చెల్లించడంలో ఈ సంస్థలు విఫలం కావడంతో డిమాండ్ నోటీసులు అందాయి. ఈ ఆరు సంస్థలకు చెరో రూ. 25.75 కోట్లు చెల్లించాలని ఆరు వేర్వేరు నోటీసుల్లో మార్కెట్ వాచ్ డాగ్ ఆదేశించింది. ఇందులో 15 రోజుల్లో వడ్డీ, రికవరీ ఖర్చులు ఉంటాయి. బకాయిలు చెల్లించని పక్షంలో ఈ సంస్థల చరాస్తులు, స్థిరాస్తులను జప్తు చేసి విక్రయించడం ద్వారా మార్కెట్ రెగ్యులేటర్ ఆ మొత్తాన్ని రికవరీ చేస్తుంది. అంతేకాకుండా వారి బ్యాంకు ఖాతాలను జప్తు చేయాల్సి ఉంటుంది.

ఈ ఏడాది ఆగస్టులో పారిశ్రామికవేత్త అనిల్ అంబానీతో పాటు రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ మాజీ కీలక అధికారులు సహా 24 సంస్థలను సెక్యూరిటీస్ మార్కెట్ నుంచి ఐదేళ్ల పాటు సెబీ నిషేధించింది.

## రాణించిన సూచీలు..

### లాభాలతో కొత్త సంవత్సరం ప్రారంభం

దీపావళి సందర్భంగా ప్రత్యేకంగా నిర్వహించిన మూరత్ ట్రేడింగ్‌లో సూచీలు అదరగొట్టాయి. గంటపాటు నిర్వహించిన ఈ ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 300 పాయింట్లకు పైగా లాభపడగా.. నిఫ్టీ 24,300 వద్ద ముగిసింది. అన్ని రంగాల షేర్లూ లాభాల్లో ముగిశాయి. ముఖ్యంగా ఆటో మొబైల్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు కనిపించింది. దీంతో రెండు రోజుల సూచీల వరుస నష్టాలకు బ్రేక్ పడింది. కొత్త సంవత్ లాభాలతో మొదలైంది. సెన్సెక్స్ సాయంత్రం 6 గంటలకు 635 పాయింట్ల లాభంతో 80,024 వద్ద లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే లాభం క్షీణించినప్పటికీ.. ఆద్యంతం లాభాల్లోనే కొనసాగింది. చివరికి 335 పాయింట్ల లాభంతో 79,724.12 వద్ద ముగిసింది. నిఫ్టీ 94.20 పాయింట్లు లాభపడి 24,299.55 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30 సూచీలో హెచ్‌సీఎల్, టెక్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, అదానీ పోర్ట్స్, టాటా మోటార్స్, ఎన్టీపీసీ, యాక్సిస్ బ్యాంక్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఉగాది నుంచి తెలుగు సంవత్సరాది.. జనవరి 1 నుంచి క్యాలెండర్ ఇయర్.. ఏప్రిల్ 1 నుంచి ఆర్థిక సంవత్సరం ఎలా ప్రారంభమవుతుందో.. మార్కెట్లకు దీపావళితో కొత్త ఏడాది ప్రారంభమవుతుంది. నేటి నుంచి సంవత్ 2081 ప్రారంభమైంది. దీపావళి రోజున ఏదైనా పని ప్రారంభిస్తే విజయం వరిస్తుందన్నది భారతీయుల విశ్వాసం.



అదే తరహాలో స్టాక్ మార్కెట్‌లో ఈ పర్వదినం రోజు ట్రేడింగ్ చేస్తే.. వచ్చే దీపావళి వరకు లాభాల పంట పండుతుందని చాలా మంది భావిస్తారు. ఆ నమ్మకంతోనే చాలా మంది మూరత్ ట్రేడింగ్‌లో పాల్గొనేందుకు మక్కువ చూపుతుంటారు. చాలా మంది ఈ ట్రేడింగ్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. ఇప్పటికే పెట్టుబడులు పెడుతున్న వారికీ, కొత్తగా మార్కెట్లోకి రావాలనుకునే వారికీ ఇది ఎంతో ప్రత్యేకం.

# జాతీయం – అంతర్జాతీయం

## ఇది కాశ్మీర్ ప్రజలను అవమానించడమే

శ్రీనగర్ : జమ్మూ కాశ్మీర్‌కు వున్న రాష్ట్ర హోదాను తొలగించి, కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చడం ద్వారా కాశ్మీర్ ప్రజల మనసుల్ని గాయపరచిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు కేంద్ర పాలిత ప్రాంత స్థాపన దినోత్సవాల పేరుతో నిర్వహిస్తున్న తతంగం ద్వారా ఈ ప్రాంత ప్రజలను అవమానిస్తున్నదని సిపిఎం నేత, కుర్గావ్ నుంచి అయిదోసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన యూసఫ్ తరిగామి విమర్శించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఒక చారిత్రిక రాష్ట్రాన్ని మున్సిపాలిటీ స్థాయికి దిగజార్చి జమ్మూ కాశ్మీర్, లడఖ్ వాసులను కేంద్రం అవమానించిందని అన్నారు. జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించడానికి బిజెపి పూర్తి వ్యతిరేక మార్గంలో నడుస్తోందని అన్నారు. కొత్తగా ఎన్నికైన ప్రభుత్వం హామీ ఇచ్చినట్టుగా జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయమై సుప్రీం కోర్టుకు కేంద్రం ఇచ్చిన హామీని గౌరవించాలని ఆయన కోరారు. జమ్మూ కాశ్మీర్, లడఖ్‌లను రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా ఏర్పాటు చేయడం ద్వారా ఫెడరల్ వ్యవస్థను దెబ్బ తీసిన కేంద్రం, ఇప్పుడు ఆ పేరుతో అయిదవ వార్షికోత్సవం జరపాలన్న లెఫ్టినెంట్ గవర్నర్ కార్యక్రమం నిర్వహించడాన్ని జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దులా, ఆయన



మంత్రివర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తూ, ఆ కార్యక్రమాన్ని బహిష్కరించారు. పిడిపి నాయకురాలు మెహబూబా ముఫ్తీ మాట్లాడుతూ, కేంద్ర పాలిత ప్రాంతానికి రాష్ట్ర హోదా కల్పించడం చూశాం. కానీ, రాష్ట్రంగా ఉన్న జమ్ముూకాశ్మీర్‌ను ముక్కలు చేసి రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా మార్చడం దేశంలో ఎక్కడూ చూసి ఎరుగం. ఇది వేడుక జరుపుకునే సందర్భం కాదు, చీకటి రోజు అని ఆమె పేర్కొన్నారు.

## నేను అధికారంలోకి వస్తే సరికొత్త ఆర్థిక అద్భుతాన్ని సృష్టిస్తా

వాషింగ్టన్: అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో తాను విజయం సాధించి అధికారంలోకి వస్తే దేశంలో సరికొత్త ఆర్థిక అద్భుతాన్ని సృష్టిస్తానని అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ అన్నారు. మిచిగాన్‌లోని డెట్రాయిట్‌లో జరిగిన ప్రచార ర్యాలీలో ఆయన మాట్లాడుతూ డెమోక్రటిక్ అభ్యర్థి కమలాహారిస్ ఆర్థిక విధానాల్లో పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శించారు. ఆమె విఫల ఆర్థిక అజెండా కారణంగా ఇటీవలే ప్రైవేటురంగంలో 30 వేల ఉద్యోగాలు తుడిచిపెట్టుకుపోయాయన్నారు. తయారీరంగంలోనూ దాదాపు 50వేల ఉద్యోగాలు కోల్పోయామని పేర్కొన్నారు. హారిస్ అధికారంలోకి వస్తే ఆర్థికవ్యవస్థ విపత్తులను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. "హారిస్ విధానాలు దేశాన్ని నాశనం చేసేలా ఉన్నాయి. వాటివల్ల అమెరికన్ కార్మికులు మునిగిపోతున్నారు. ఆమె ఒక రాడికల్ లెఫ్ట్ మార్క్సిస్ట్, ICEని రద్దు చేస్తానని, మీ తుపాకులు జప్తు చేస్తానని ప్రతిజ్ఞ చేసింది. కాని నేను మాత్రం దేశంలో ఉన్న ద్రవ్యోల్బణాన్ని అంతం చేస్తానని, పన్నులు తగ్గిస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. వేలకొద్దీ కర్మాగారాలను అభివృద్ధి



చేస్తాను. నా పాలనలో హింసాత్మక నేరాలు జరగకుండా అణచివేస్తాను" అని పేర్కొన్నారు. దేశ సమస్యలే కాకుండా ప్రపంచదేశాల పరిస్థితులను నిరంతరం గమనిస్తుంటానని డొనాల్డ్ ట్రంప్ అన్నారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలను నివారించడానికి, రష్యా- ఉక్రెయిన్‌కు మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ఆపడానికి ప్రయత్నిస్తానన్నారు. మూడో ప్రపంచయుద్ధం రాకుండా నిరోధిస్తానని హామీ ఇచ్చారు. అమెరికా సైన్యాన్ని బలోపేతం చేయడానికి, ఆధునికీకరించడానికి తగిన చర్యలు తీసుకుంటామని ట్రంప్ అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద క్షిపణి రక్షణ కవచాన్ని నిర్మిస్తామన్నారు.

## హర్యానా ఎన్నికల్లో అక్రమాలపై కోర్టుకు వెళ్తాం

న్యూఢిల్లీ : హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయనే తమ ఫిర్యాదులపై విచారణ కోసం న్యాయపరమైన మార్గాలను అన్వేషిస్తామని, కోర్టును కూడా ఆశ్రయిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషన్‌ను శుక్రవారం హెచ్చరించింది. హర్యానా ఎన్నికల్లో అక్రమాలపై తమ ఫిర్యాదులను ఇసి తిరస్కరించడాన్ని కాంగ్రెస్ తీవ్రంగా ఖండించింది. తటస్థంగా ఉంటడం అనే లక్షణాన్ని ఇసి వదులుకుందని కాంగ్రెస్ మండిపడింది. తమ ఫిర్యాదులను ఇసి తిరస్కరించడం మొత్తం ఫలితాల విశ్వసనీయతపై అనుమానం వ్యక్తమవుతుందని పేర్కొంది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ఇసికి లేఖ రాసింది. ఈ లేఖపై కాంగ్రెస్ సీనియర్ నాయకులు కెసి వేణుగోపాల్, అశోక్ గెహ్లాట్, భూపీందర్ హుడా, జైరాం రమేష్, పవన్ ఖేరా, అజయ్ మాకెన్, అభిషేక్ సింఘ్వీ, ఉదయ్ భాన్, పర్తాప్ బజ్వా సంతకాలు చేశారు. 'కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదులపై ఇసి ప్రతిస్పందనను జాగ్రత్తగా అధ్యయనం చేశాం. హర్యానా ఎన్నికలకు ఇసి క్లీన్‌చిట్ ఇచ్చినా ఆశ్చర్యపోనవసరం లేదు. ఇసి ప్రతిస్పందనపై స్పందించాలని మేం ముందుగా అనుకోలేదు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఇసి ఉపయోగించిన భాష, కాంగ్రెస్‌పై ఇసి చేసిన ఆరోపణలు మమ్మల్ని స్పందించే విధంగా చేశాయి' అని లేఖలో నాయకులు పేర్కొన్నారు. తమ ఫిర్యాదులపై ఇసి ఇచ్చిన ప్రత్యుత్తరం అణిచివేసే స్వరంలో ఉందని విమర్శించారు. ఇసి తటస్థత అనే లక్షణాన్ని వదిలి వేసుకుంటుందనే అభిప్రాయం కలుగుతోందని, నిర్ణయాలను తీసుకోవాల్సిన వ్యక్తులు ఫిర్యాదులు చేసే పార్టీపై దాడి చేయరని కాంగ్రెస్ నాయకులు లేఖలో పేర్కొన్నారు.

## ఢిల్లీలో రోజురోజుకీ పడిపోతున్న గాలినాణ్యతలు

న్యూఢిల్లీ: ఢిల్లీలో గాలి నాణ్యతలు రోజురోజుకీ పడిపోతున్నాయి. దీపావళి పండుగకి పటాకులు కాల్చొద్దని ఢిల్లీవాసులకు ప్రభుత్వం విజ్ఞప్తి చేసినా.. నిబంధనల్ని ఉల్లంఘించి బాణాసంచా కాల్చడంతో అక్కడ వాయుకాలుష్యం మరింత పెరిగింది. ఢిల్లీని దట్టమైన పొగమంచు కమ్మేస్తోంది. శనివారం ఉదయం 7 గంటలకు దేశ రాజధాని ఢిల్లీలో ఎక్యూఐ (ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్) 296 పాయింట్లుగా నమోదైంది. దీంతో 'వెరీ పూర్ ' కేటగిరీగా కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి వర్గీకరించింది. కాగా, ఢిల్లీలోని ఆనంద్ విహార్ 380, ఆర్ కె పురం 346, ద్వారకా సెక్టార్ 308, ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ విమానాశ్రయం సమీపంలో 342 వద్ద ఎక్యూఐ నమోదైనట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి వెల్లడించింది.

దీపావళి పండుగ కారణంగా పేల్చిన టపాసుల వల్ల ఈ రెండు మూడు రోజుల్లో తీవ్రంగా వాయుకాలుష్యం పెరిగింది. శ్వాసకోశ సమస్యల్ని ఎదుర్కోవాల్సి వస్తుందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

## పశ్చిమాసియాకు అమెరికా నుంచి మరింత సైనిక సామగ్రి



పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్ర ఆందోళనలు కలిగిస్తున్నాయి. ఈనేపథ్యంలో ఇరాన్‌కు హెచ్చరికగా అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. ఆ దేశం నుంచి మరింత సైనిక సామగ్రిని పశ్చిమాసియాకు తరలిస్తున్నట్లు పేర్కొంది. ఈమేరకు పెంటగాన్ అధికార ప్రతినిధి మేజర్ జనరల్ పాట్ రైడర్ పేర్కొన్నారు. 'ఇరాన్, దాని మద్దతుదారులు అమెరికన్ పౌరులను, సిబ్బందిని లక్ష్యంగా చేసుకుంటే.. వారిని రక్షించేందుకు మేము అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం' అని పాట్ రైడర్ ఓ ప్రకటనలో తెలిపారు. వచ్చే నెలలో కొత్త ఆయుధాలను తరలించనున్నట్లు వెల్లడించారు. తాజాగా తరలిస్తున్న సైనిక సామగ్రిలో దీర్ఘశ్రేణి బీ-52 బాంబర్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు, బాలిస్టిక్ క్షిపణులను విధ్వంసం చేసే మిషన్లు ఉంటాయని అమెరికా వెల్లడించింది. ఇరాన్‌కు హెచ్చరికగా ఈ సామగ్రిని తరలిస్తున్నట్లు తెలిపింది. ఇటీవల టెర్మినల్ 'హై ఆల్టిట్యూడ్ ఏరియా డిఫెన్స్ బ్యాటరీ'తో పాటు సైనిక దళాలను ఇజ్రాయెల్‌కు పంపుతున్నట్లు పెంటగాన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈక్రమంలోనే మరిన్ని ఆయుధాలు పంపేందుకు సిద్ధమవడం గమనార్హం. అక్టోబరు 1న టెల్అవీవ్‌పై దాదాపు 200 క్షిపణులతో ఇరాన్ విరుచుకుపడింది. దీనికి ప్రతీకారంగా ఇరాన్ సైనిక స్థావరాలు, క్షిపణి తయారీకేంద్రాలపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో టెహ్రాన్‌కు చెందిన నలుగురు సైనికులు మృతిచెందగా.. క్షిపణి తయారీ కేంద్రాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఈ దాడులను తీవ్రంగా పరిగణిస్తున్నట్లు ఇరాన్ హెచ్చరించింది. ఈ అంశాన్ని తీవ్రతరం చేయొద్దని పలు దేశాలు ఇరాన్‌కు సూచించాయి. ఈక్రమంలోనే అమెరికా మరింత ఆయుధ సంపత్తిని అందించడంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత తీవ్రతరం అవుతాయని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు.

## ఆ పని ఎన్నికల సంఘం అద్భుతంగా చేస్తోంది



న్యూఢిల్లీ: కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ తీవ్రస్థాయిలో విమర్శలు చేసింది. తన స్వతంత్రతను పూర్తిగా పక్కనపెట్టడమే లక్ష్యమైతే.. ఆ విషయంలో ఎన్నికల సంఘం అద్భుతమైన పనితీరు చూపుతోందని మండిపడింది. ఇటీవల జరిగిన హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తలకిందులు చేస్తూ ఫలితాలు వెలువడ్డాయి. భాజపా అనూహ్య విజయాన్ని సొంతం చేసుకుంది. ఎన్నికల్లో అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆరోపిస్తూ కాంగ్రెస్ ఫిర్యాదు చేయగా.. ఈసీ తోసిపుచ్చింది. "తమకు అనుకూల ఫలితాలు రానప్పుడు కాంగ్రెస్ నిరాధార ఆరోపణలు చేస్తుంటుంది" అని విమర్శించింది. ఆ ఆరోపణలు బాధ్యతారాహిత్యమైనవని తోసిపుచ్చింది. హరియాణా ఎన్నికల్లో ఎలాంటి అవకతవకలు చోటుచేసుకోలేదని, ఇలాంటి పనికిమాలిన ఫిర్యాదులు చేసే ధోరణిని అరికట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించింది. ఎన్నికల సంఘం తనకు తాను క్లీన్‌చిట్ ఇచ్చుకోవడం తమనేమీ ఆశ్చర్యపర్చలేదని కాంగ్రెస్ వ్యాఖ్యానించింది. అయితే సమాధానం ఇచ్చిన తీరు, వాడిన భాష, పార్టీపై చేసిన ఆరోపణలు తాము తిరిగి లేఖ రాసేందుకు కారణమయ్యాయని వ్యాఖ్యానించింది. ఈసీ ఇదే తరహా భాషను ఉపయోగిస్తూ ఉంటే.. అలాంటి వ్యాఖ్యలను తొలగించేందుకు న్యాయపరమైన ఆశ్రయం పొందడం మినహా తమకు మరో మార్గం లేదంటూ ఆ లేఖలో తీవ్రంగా స్పందించింది.

## మన చినాబ్ వంతెనపై పాక్ కన్ను.. చైనా కోరిక మేరకేనట..!

శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లోని చినాబ్ నదిపై నిర్మించిన ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన రైల్వే వంతెనపై పొరుగుదేశం పాకిస్థాన్ కన్నేసినట్లుగా ఇంటలిజెన్స్ వర్గాలు పేర్కొన్నట్లు పలు మీడియా సంస్థలు వెల్లడిస్తున్నాయి. జమ్మూకశ్మీర్‌లోని రైసీ, రామబాణ్ జిల్లాల మధ్య నిర్మిస్తున్న ఈ వంతెనకు సంబంధించిన వివరాలు సేకరించమని చైనా, పాకిస్థాన్‌ను కోరడంతో ఆ దేశ ఇంటెలిజెన్స్ వర్గాలు ఈ బ్రిడ్జి గురించిన కీలకమైన విషయాలు తెలుసుకుంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే ఆ వివరాలు ఎందుకు తెలుసుకుంటున్నారనే విషయంపై స్పష్టత లేదు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన చినాబ్ రైల్వేవంతెన నిర్మాణం దాదాపు పూర్తయిన విషయం తెలిసిందే. దీని నిర్మాణం పూర్తిచేయడానికి ప్రభుత్వానికి 20 ఏళ్లు పట్టింది. ఇటీవల ఈ వంతెనపై తొలి రైలు ట్రయల్ రన్‌ను విజయవంతంగా నిర్వహించారు. కశ్మీర్‌ను భారత్‌లోని మిగతా ప్రాంతాలతో అనుసంధానించేందుకు చేపట్టిన ఈ నిర్మాణాన్ని ఉధంపుర్-శ్రీనగర్- బారాముల్లా రైల్వే లింక్ ప్రాజెక్టులో భాగంగా నిర్మించారు. ఇప్పటివరకూ చైనాలోని బెయిపాన్ నదిపై నిర్మించిన 275 మీటర్ల పొడవైన షుబాయ్ రైల్వే వంతెన పేరుతో ఉన్న ప్రపంచ రికార్డును ఇది అధిగమించింది. పారిస్‌లోని ప్రఖ్యాత ఐఫిల్ టవర్‌తో పోలిస్తే దీని ఎత్తు 30 మీటర్లు ఎక్కువగా ఉండటం విశేషం. నదీగర్భం నుంచి 359 మీటర్ల ఎత్తున ఉన్న ఈ రైల్వే వంతెన పొడవు 1,315 మీటర్లు.



## అమెరికాలో మళ్లీ కాల్పులు

ఓర్లాండో : అమెరికాలో కాల్పులు కొనసాగుతున్నాయి. శుక్రవారం తెల్లవారుజామున డౌన్‌టౌన్ ఓర్లాండోలో హాలోవీన్ వేడుకల సందర్భంగా వచ్చిన సమూహంపై యువకుడు విచక్షణారహితంగా కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల్లో ఇద్దరు మృతి చెందగా, ఆరుగురు గాయపడ్డారు. ఓర్లాండో పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం.. హాలోవీన్ ఉత్సవాల కోసం వందలాది మంది గుమిగూడిన 7 వేర్వేరు క్లబ్‌లతో కూడిన నైట్‌లైఫ్ ప్రాంతం అయిన ది బ్లాక్ వెలుపల ఘోరమైన కాల్పులు జరిగాయి. గాయపడిన ఆరుగురు వ్యక్తులను "తదుపరి చికిత్స" కోసం ఏరియా ఆసుపత్రులకు తరలించినట్లు స్మిత్ పేర్కొన్నాడు. బాధితుల వయస్సు 19 నుండి 31 సంవత్సరాల మధ్య ఉంటుంది.

ప్రస్తుతం వారి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం. సంఘటన జరిగిన కొద్దిసేపటికే పోలీసులు నిందితుడిని 17 ఏళ్ల జైలెన్ డ్వేన్ ఎడ్గార్‌గా గుర్తించారు. రెండోసారి జనంపై కాల్పులు జరపడంతో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి ఇంతకుముందు 2023లో గ్రాండ్ చోరీ కేసులో అరెస్టయ్యాడని తెలిపారు.

## ఎంపీ వివాదాస్పద వ్యాఖ్యలు.. తిప్పికొట్టిన మహిళా నేత

ముంబయి: శివసేన (యూబీటీ) పార్టీకి చెందిన అరవింద్ సావంత్ ఓ మహిళానేతను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. దాంతో ఆమె తీవ్రంగా స్పందించారు. శివసేన(శిందే వర్గం) నేత షాయినా ఎన్‌సీని ఉద్దేశించి సావంత్ మాట్లాడుతూ.. దిగుమతి చేసుకున్న మెటీరియల్ అనే అర్థంలో అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో ఇటీవల భాజపాను వీడి ఆమె శివసేనలో చేరారు. "ఆమె ఇంతకాలం భాజపాలో ఉన్నారు. అక్కడ టికెట్ రాలేదని, మరో పార్టీలో చేరారు. దిగుమతి చేసుకున్న వస్తువులను అంగీకరించరు. మా వస్తువులు ఒరిజినల్" అంటూ మాట్లాడారు. ఈ వ్యాఖ్యలపై షాయినా తీవ్రంగా స్పందించారు. గతంలో ఆయన తనను ఎన్నికల ప్రచారానికి తీసుకెళ్లారని, ఇప్పుడేమో తనను దిగుమతి చేసుకున్న మెటీరియల్ అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నేను మెటీరియల్‌ను కాను. దీనిపై నేను పోలీసులకు ఫిర్యాదు చేస్తాను. ఇది సావంత్‌తో పాటు ఆయన పార్టీ మైండ్‌సెట్‌ను చూపిస్తోంది. ఆయనకు మహిళల పట్ల గౌరవం లేదు" అని అన్నారు. ఆ తర్వాత ఆమె తమ మద్దతుదారులతో కలిసి స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. భాజపా కూడా ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించింది. మహారాష్ట్రలో నవంబర్ 20న ఎన్నికలు జరగనున్నాయి. 23న ఫలితాలు వెల్లడికానున్నాయి.

## కీలక రాష్ట్రాల్లో హారిస్, ట్రంప్ ప్రచారం



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఫలితాలను ప్రభావితం చేయగల కీలక రాష్ట్రాలుగా భావించే అరిజోనా, నెవడా రాష్ట్రాల్లో డెమోక్రాట్, రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థులు కమలా హారిస్, డొనాల్డ్ ట్రంప్ ప్రచారం ముమ్మరం చేశారు. ప్రధానంగా మధ్య తరగతి వర్గాల ప్రజల ప్రయోజనాల కోసమే తాను పోరాడుతున్నానని హారిస్ పునరుద్ఘాటించారు. గృహ నిర్మాణ వ్యయాన్ని తగ్గించడం, వైద్యానికయ్యే ఖర్చులను, ఆహార ధరలను తగ్గించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. గురువారం అరిజోనాలో ఆమె పర్యటించారు నెవడాలోని లాస్ వేగాస్‌లో కూడా ఆమె పర్యటించారు. ఆమెకు మెక్సికన్ రాక్ బాండ్ మనా, ప్యూర్టెరికాన్ పాప్ స్టార్ జెన్నిఫర్ లోపెజ్‌లు మద్దతిస్తున్నారు. కమలాహారిస్‌కే ఓటు వేయాలని వారు లాటిన్ కమ్యూనిటీకి విజ్ఞప్తి చేస్తున్నారు. దేశంలో గర్భస్రావ హక్కులకు హామీ కల్పిస్తామని చెప్పారు. మహిళల స్వేచ్ఛను ట్రంప్ గౌరవించడం లేదని మండిపడ్డారు. మహిళలకు ఇష్టమున్నా లేకపోయినా తాను చేయాలనుకున్నది చేస్తానని ట్రంప్ గురువారం వ్యాఖ్యానించారు. ఆయన గనక మళ్లీ ఎన్నికైతే గర్భస్రావాన్ని నిషేధిస్తారని ఆమె హెచ్చరించారు. తాను గనక అధికారంలోకి వస్తే తమ శరీరాలకు సంబంధించిన నిర్ణయాలను తామే తీసుకునేలా మహిళా హక్కును పరిరక్షిస్తూ చట్టాన్ని తీసుకువస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు నెవడాలోని హెండార్సన్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ట్రంప్ తన ప్రత్యర్థి హారిస్‌పై తీవ్ర స్థాయిలో విమర్శించారు. అధ్యక్షురాలిగా పోటీ చేసేంత సామర్థ్యం ఆమెకు లేదని, ఆమె ఒక పిల్లని వ్యాఖ్యానించారు.

## పాక్‌లో ఉగ్రదాడి

ఇస్లామాబాద్: పాకిస్థాన్‌లోని బలోచిస్తాన్ ప్రావిన్సులో రిమోట్ కంట్రోల్‌తో బాంబును పేల్చిన ఘటనలో తొమ్మిదిమంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఐదుగురు విద్యార్థినులు, ఒక విద్యార్థి, ఒక పోలీసు అధికారి, ఇద్దరు పౌరులు ఉన్నారు. ఈ ఘటనలో 27 మంది గాయపడ్డారు. పోలీసు వ్యాన్‌ను టార్గెట్ చేస్తూ రిమోట్ కంట్రోల్ బ్లాస్ట్‌కు పాల్పడ్డారు. శుక్రవారం ఉదయం 8.35 నిమిషాలకు ఈ ఘటన జరిగింది. మస్తాంగ్ జిల్లాలోని సివిల్ హాస్పిటల్ చౌక్ వద్ద ఉన్న ఓ గర్ల్స్ హై స్కూల్ సమీపంలో పేలుడు సంభవించింది. పార్కింగ్ చేసి ఉన్న మోటర్‌బైక్‌లో పేలుడు పదార్థాన్ని దాచిపెట్టి.. రిమోట్ కంట్రోల్ ద్వారా ఉగ్రవాదులు ఆ బాంబును పేల్చినట్లు అధికారులు తెలిపారు. పోలీసు మొబైల్ వ్యాన్.. పార్కింగ్ బైక్ వద్దకు రాగానే ఐఇడిని పేల్చారు. ఆ పేలుడులో స్కూల్ వ్యాన్ కూడా చిక్కుకున్నది. శక్తివంతమైన పేలుడు ధాటికి స్కూల్ పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. 8 నుంచి 13 ఏళ్ల మధ్య వయసున్న విద్యార్థినులు గాయపడ్డారు. వారిని సమీప ఆస్పత్రికి తీసుకెళ్లారు. తీవ్రంగా గాయపడ్డవారిని క్వెట్టా హాస్పిటల్‌కు తీసుకెళ్లారు.

# చక్కని ఆరోగ్యం

## అరటిపండు తింటే జలుబు వస్తాయా?



అరటిపండు దాదాపు అందరూ ఇష్టపడే పండు. ఈ పండు రుచితో పాటు ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. అరటిపండులో పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. వాటిలో కాల్షియం, ప్రోటీన్, పొటాషియం, ఫాస్పరస్ వంటి పోషకాలు ఉంటాయి. అరటిపండ్లు లాభాల భాండాగారం అయినప్పటికీ దీనిని తినడం వల్ల జలుబు, దగ్గు వస్తాయని భావిస్తుంటారు. తీవ్రమైన జలుబు, దగ్గు లేదా దగ్గుతో బాధపడేవారు అరటిపండు తినడం మానుకోవాలని నమ్ముతారు. ఎవరికైనా ఈ వ్యాధులు ఉంటే వారు అరటిపండు తినకుండా కూడా నిరోధిస్తుంటారు. అరటిపండుకు సంబంధించిన కొన్ని వాస్తవాలను తెలుసుకుందాం. ఓ నివేదిక ప్రకారం.. జలుబు, ఫ్లూ వైరస్‌లు ఎల్లప్పుడూ మన చుట్టూ ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అయితే అరటిపండ్లు శ్లేష్మాన్ని ప్రోత్సహిస్తాయి కాబట్టి మీరు అనారోగ్యంతో ఉంటే అరటిపండ్లను తినకుండా ఉండాలని ఆమె సూచిస్తున్నారు. కానీ అరటిపండు ఎప్పుడూ ఎలాంటి ప్రత్యక్ష వ్యాధిని కలిగించదు. ఆస్తమా లేదా అలర్జీలతో బాధపడేవారికి ముఖ్యంగా అరటిపండ్లు ఎక్కువగా పక్వానికి వచ్చినట్లయితే, అరటిపండ్లు కొంచెం హానికరం అని చెబుతున్నారు. ఆరోగ్యానికి అరటిపండు చాలా ముఖ్యమైన పండుగా పరిగణించబడుతుంది. జలుబు, దగ్గు రద్దీ నుండి ఉపశమనం పొందడానికి మీరు తులసి, అల్లం, లవంగం, పసుపు వంటి మూలికలను తీసుకోవచ్చు. ఇది కాకుండా మారుతున్న సీజన్లలో మిమ్మల్ని మీరు ఆరోగ్యంగా ఉంచుకోవడానికి పరిశుభ్రత, నిద్రను చూసుకోండి అని నిపుణులు చెబుతున్నారు.

## పనీర్ అతిగా తింటున్నారా?



ఏదైనా ఎక్కువగా తీసుకోవడం హానికరం. పనీర్ విషయంలో కూడా ఇలాంటిదే జరుగుతుంది. పనీర్ ఆరోగ్యకరమైన పాల ఉత్పత్తి. ప్రతిరోజూ తినాలని సిఫార్సు చేస్తారు. అయితే రోజు తినడం వల్ల కొన్ని దుష్ప్రభావాలు కలుగుతాయా? తీవ్రమైన పరిణామాలను నివారించడానికి పనీర్ పరిమిత పరిమాణంలో తినాలని కొందరు నిపుణులు సూచిస్తున్నారు.

పనీర్ కాల్షియం, ప్రోటీన్ వంటి మూలకాల ప్రధాన మూలం. కానీ కొన్నిసార్లు ఇది మిమ్మల్ని అనారోగ్యానికి గురి చేస్తుంది. అందుకే రోజూ పన్నీర్ తినేవాళ్లు కచ్చితంగా కొన్ని విషయాలు తెలుసుకోవాల్సిందే. పనీర్ రోజువారీ ప్రోటీన్, కాల్షియం తీసుకోవడానికి మంచి మూలమని నిపుణులు చెబుతున్నారు. అయితే సాధారణంగా ఒక వ్యక్తి రోజుకు 90 నుండి 100 గ్రాముల పనీర్‌ను మాత్రమే తీసుకోవాలి. ఇంత కంటే ఎక్కువ పనీర్ తింటే తీవ్ర సమస్యలు వస్తాయని కూడా చెబుతున్నారు. బరువు పెరుగుట: పనీర్‌లో అధిక స్థాయిలో కొవ్వు ఉంటుంది. దీని కారణంగా పనీర్ మోతాదుకు మించి తీసుకోవడం వల్ల శరీరంలోని క్యాలరీల సమతుల్యత దెబ్బతింటుంది. ఇది బరువు పెరగడానికి కారణం కావచ్చు. కొలెస్ట్రాల్ స్థాయి పెరుగుదల: పనీర్‌లో చెడు కొవ్వులు, కొలెస్ట్రాల్ ఉంటాయి. ఇది శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిని అసమతుల్యత చేస్తుంది. ఇటువంటి పరిస్థితిలో పనీర్ ఎక్కువగా తినకుండా ఉండటం చాలా ముఖ్యం. ఎందుకంటే కొలెస్ట్రాల్ పెరుగుదల గుండె జబ్బులను కూడా పెంచుతుంది. జీర్ణ సమస్యలు: రోజులో ఎక్కువ పనీర్ తినడం వల్ల మలబద్ధకం, అతిసారం, అసిడిటీ వంటి జీర్ణ సమస్యలు వస్తాయి. పనీర్ జీర్ణవ్యవస్థను బాగా ప్రభావితం చేస్తుంది. కిడ్నీ స్టోన్: పనీర్ తీసుకోవడం వల్ల కూడా మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడవచ్చు. ఎందుకంటే ఇందులో అధిక మొత్తంలో కాల్షియం ఉంటుంది. శరీరంలో కాల్షియం ఎక్కువగా ఉండటం కూడా మంచిది కాదు. ఇది కాల్షియం నుండి ఏర్పడిన రాళ్ల పెరుగుదలకు దారితీస్తుంది.

## ఈజీగా పొట్ట తగ్గాలంటే ఈ జ్యూస్ తప్పనిసరిగా తాగాల్సిందే!



మన వంటింట్లో దొరికే కాయగూరలలో క్యారెట్ కూడా ఒకటి. క్యారెట్ వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. క్యారెట్ ను తరచుగా తీసుకోవడం వల్ల ఎన్నో రకాల లాభాలను కూడా పొందవచ్చు. క్యారెట్ కేవలం కంటికి మాత్రమే కాకుండా ఇంకా ఎన్నో రకాల అనారోగ్య సమస్యలకు కూడా ఔషధంగా పనిచేస్తుంది. అయితే కొందరు క్యారెట్ ని పచ్చిగా తినడానికి ఇష్టపడితే మరి కొందరు కూరల రూపంలో తినడానికి ఇష్టపడుతూ ఉంటారు. ఇకపోతే ఈ క్యారెట్ జ్యూస్ తో బాణా లాంటి పొట్ట అయినా సరే ఈజీగా కరిగించుకోవచ్చు అని చెబుతున్నారు. క్యారెట్ జ్యూస్ తాగడం వల్ల మలబద్ధకం తొలగిపోయి జీర్ణ సమస్యల నుంచి విముక్తి పొందవచ్చుట. క్యారెట్ లో క్యాలరీలు తక్కువగా ఉండి ఫైబర్ ఎక్కువగా ఉండటం వలన మలబద్ధకాన్ని తగ్గిస్తుంది.

అలాగే ఇందులో పోషకాలు ఎక్కువగా ఉండటం వల్ల శరీరంలోని ద్రవాల సమతుల్యతకు ఆస్కారం ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. క్యారెట్ జ్యూస్ డిహైడ్రేషన్ బారిన పడకుండా కాపాడుతుందట. అధిక బరువు సమస్యతో బాధపడేవారు పొట్ట చుట్టూ కొవ్వు ఎక్కువగా ఉంది అని బాధపడేవారు క్యారెట్ జ్యూస్ తాగడం వల్ల అందులో ఉండే విటమిన్ బి వన్, బి టు,బి సిక్స్ లు అధిక కొవ్వును కరిగించడంలో ఎంతో బాగా పనిచేస్తాయట. ప్రోటీన్లను, కొవ్వులను జీర్ణం అయ్యేలా చేయటంలో ఇవి ప్రముఖ పాత్ర పోషిస్తాయిట. ఇందులో ఉండే బిటమిన్ శరీరంలోని మెటబాలిజాన్ని పెంచుతుంది క్యాలరీలు వేగంగా ఖర్చు అవ్వటంతో కొవ్వు కరిగి బరువు బాగా తగ్గేందుకు క్యారెట్ జ్యూస్ ఉపయోగపడుతుందని చెబుతున్నారు. అయితే క్యారెట్ జ్యూస్ ను ఎలా తయారు చేసుకోవాలంటే.. ముందుగా క్యారెట్లు చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకుని మిక్సీలో వేసి మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి, తర్వాత యాలకులు, పుదీనా వేసి మరొకసారి మిక్సీ చేసుకొని వచ్చిన నీటిని వడపోసుకోవాలి. రుచి కోసం కొంచెం తేనె కలుపుకోవచ్చు. ఈ జ్యూస్‌ని రోజుకి ఒక గ్లాస్ చొప్పున టిఫిన్ చేసే సమయానికి ముందు తీసుకుంటే మంచిది. ఇందులో ఉండే ఐరన్, ఫాస్ఫరస్, పొటాషియం, మాంగనీస్ లు రోగనిరోధక శక్తిని పెంపొందించి కొవ్వులని కరిగిస్తాయి. హైబీపీని కూడా అదుపులో ఉంచుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

## ఈ జ్యూస్‌లతో షుగర్ లెవెల్ కంట్రోల్ అవుతుంది!



దీపావళి పండుగ ఆనందం, దీపాలు, తీపికి చిహ్నం. ఈ సమయంలో మనమందరం చాలా స్వీట్లను తినేసి ఉంటాం. ఇది మన ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. ముఖ్యంగా మీరు చక్కెర స్థాయిని పెంచడం, తగ్గించడం వంటి సమస్యలను కలిగి ఉంటే చింతించాల్సిన అవసరం లేదు. కొన్ని ఆరోగ్యకరమైన గ్రీన్ జ్యూస్‌ల గురించి మీకు తెలియజేస్తున్నాము. వీటిని తీసుకోవడం ద్వారా మీరు మీ చక్కెర స్థాయిని సమతుల్యం చేసుకోవచ్చు. వీటిని తాగడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలుసుకుందాం. ఈ రసం మీ శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచుతుంది. మీ చక్కెర స్థాయిని సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. పాలకూరలో పీచు పదార్థం ఎక్కువగా ఉంటుంది. దోసకాయలో నీరు ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఈ జ్యూస్ తాగడం వల్ల శరీరంలో షుగర్ స్పైక్ అవ్వదు. దీన్ని చేయడానికి మీరు సగం దోసకాయ మరియు 1 కప్పు పాలకూర తీసుకోవాలి. ఈ రెండింటినీ కలిపి మిక్సీలో గ్రైండ్ చేసి, నిమ్మరసం, కొద్దిగా బ్లాక్ సాల్ట్ వేసి కలిపి తాగాలి. సెలెరీ (కొత్తిమీర) తక్కువ కేలరీల ఆహారం. దీన్ని తీసుకోవడం వల్ల శరీరంలో బ్లడ్ షుగర్ లెవెల్స్ సమతుల్యంగా ఉంటాయి. ఈ జ్యూస్ తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు దీపావళి, పండుగల సమయంలో ఈ జ్యూస్ తాగవచ్చు. దీన్ని చేయడానికి మీరు ఆకుకూరలను చిన్న ముక్కలుగా కట్ చేసి, రసం తీయడానికి జ్యూసర్‌లో వేయాలి. ఆ తరువాత తేనెలో నిమ్మరసంతో కలిపి త్రాగాలి. కాకరకాయ చేదు అయినప్పటికీ మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఒక వరం. కాకరకాయలో ఉండే సమ్మేళనాలు ఇన్సులిన్ స్థాయిలను నియంత్రిస్తాయి. ఈ జ్యూస్‌ని కొన్ని రోజుల పాటు నిరంతరం తాగడం వల్ల షుగర్ పేషెంట్లకు లాభాలు లభిస్తాయి. కాకరకాయ రసం చేయడానికి, మీరు కాకరను చిన్న ముక్కలుగా కట్ చేయాలి. ఆ తర్వాత గింజలు తీసి మిక్సీలో మెత్తగా చేయాలి. ఇప్పుడు వడపోసి నిమ్మరసం వేసి తాగాలి.

## వారానికి ఒక్కసారైనా తినండి..!



ఆకుకూరలు మన ఆరోగ్యానికి మేలు చేస్తాయని చెప్పడంలో సందేహం లేదు. తోటకూర, పాలకూర, బీట్‌రూట్, పాలకూరతో పాటు, మెంతులు కూడా మన ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి. మెంతికూరలోని పోషకాలు మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. మెంతులు మన గుండె ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా మన శరీరంలో పేర్కొన్న చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో కూడా కీలక పాత్ర పోషిస్తాయి. చాలా మంది జీర్ణ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారు. అలాంటి వారికి మెంతులు బాగా పని చేస్తాయి. ముఖ్యంగా అజీర్ణం, కడుపునొప్పి, గ్యాస్ సమస్యలతో బాధపడేవారికి మెంతులు బాగా ఉపయోగపడతాయి. ఇది జీర్ణ సమస్యలను తగ్గించడంలో వారికి సహాయపడుతుంది.

బరువు తగ్గాలనుకునే వారికి మెంతికూర.. బరువు తగ్గాలనుకునే వారికి మెంతికూర కూడా చాలా మంచిదని డైటీషియన్లు చెబుతున్నారు. ఇందులో ఉండే పీచు పదార్థం మనకు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది మరియు అతిగా తినకుండా చేస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు మెంతికూర దివ్య ఔషధంగా చెబుతారు. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో మెంతులు కీలక పాత్ర పోషిస్తాయి. టైప్ 2 డయాబెటిస్‌తో బాధపడేవారు మెంతికూరను ఆహారంలో భాగం చేసుకోవడం మంచిది. చర్మ ఆరోగ్యాన్ని మెంతికూర.. చర్మ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కూడా మెంతులు బాగా పని చేస్తాయి. మెంతికూరలోని పోషకాలు మన శరీరంలోని టాక్సిన్స్‌ను బయటకు పంపి మన చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. చర్మాన్ని ముడతలు లేకుండా యవ్వనంగా మార్చుతుంది. మెంతికూరలో కాల్షియం, మెగ్నీషియం మరియు విటమిన్ డి పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యాన్ని కాపాడతాయి. చలికాలంలో మెంతికూర తినడం చాలా మంచిది. మెంతికూర తినడం వల్ల మనలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

శరీరానికి విటమిన్లు, మినరల్స్... మెంతులు శరీరంలో వేడిని కూడా ఉత్పత్తి చేస్తాయి. మెంతికూర తీసుకుంటే మన శరీరానికి విటమిన్లు, మినరల్స్ మరియు ఫైబర్ అవసరం. మెంతులు మన హార్మోన్లను సమతుల్యం చేయడానికి మరియు మనల్ని ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడతాయి. లైంగిక సమస్యలకు కూడా మెంతులు పరిష్కారంగా చెప్పవచ్చు. రుతుక్రమ సమస్యలతో బాధపడేవారు మెంతికూర తినడం వల్ల ఆ సమస్య నుంచి కొంత వరకు బయటపడవచ్చు. వారానికి ఒకసారి మెంతికూర తింటే మంచి ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి అనడంలో సందేహం లేదు.

## ఈ పదార్థాలను రోజు తింటున్నారా?



ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే కచ్చితంగా తెల్లని ఆహారాలకు దూరంగా ఉండాలి అంటున్నారు నిపుణులు. ఈ ఆహారాలు రుచికరంగా ఉంటాయి కానీ ఆరోగ్యానికి విషమట. అయితే ఓ 5 వైట్ ఫుడ్స్ ను దూరం చేస్తే సగానిపైగా సమస్యలు దూరం అవుతాయట. ఆరోగ్యం కూడా మీ చేతుల్లోనే ఉంటుంది అంటున్నారు నిపుణులు. అటువంటి 5 వైట్ ఫుడ్స్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం. తెల్ల చక్కెర: శరీరంలో మంట, కేలరీలు, లిపిడ్లు, చక్కెర స్థాయిని పెంచడానికి తెల్ల చక్కెర ప్రధాన పాత్ర వహిస్తుంది. దీన్ని అధికంగా తీసుకుంటే మాత్రం మధుమేహం నుంచి గుండె జబ్బుల వరకు ఎన్నో ప్రాణాంతక వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువ ఉంటుంది. తెల్ల రొట్టె: వైట్ బ్రెడ్ ను చాలా మంది ఇష్టంగా తింటారు. కానీ ఇది ఆరోగ్యానికి సురక్షితం కాదు. ఇందులో ఫైబర్ అసలు ఉండదు. ఇక ఈ రొట్టె జీర్ణక్రియకు హాని కలిగిస్తుంది. అంతే కాకుండా దీన్ని తినడం వల్ల షుగర్ పెరుగుతుంది అంటున్నారు నిపుణులు. తెల్ల బియ్యం: ప్రతి ఒక్కరు ఎక్కువగా అన్నం తింటారు. ఈ అన్నం గురించి అందులోని విటమిన్లు, మినరల్స్ గురించి కూడా చాలా సార్లు తెలుసుకునే ఉంటారు. ఇక ఈ అన్నానికి బదులు చపాతీలు తినడం బెటర్ అంటారు నిపుణులు. అన్నం చాలా తక్కువ తినాలని, దీనికి బదులు బ్రౌన్ రైస్ కూడా తినవచ్చు అంటున్నారు నిపుణులు. అయితే ఈ తెల్ల బియ్యం కూడా శరీరానికి మంచివి కావట. అయితే పాలిష్ చేయడం వల్ల ఇందులోని చాలా పోషకాలు పోతాయి. ఇందులో అత్యధిక కార్బోహైడ్రేట్లు ఉంటాయి.

ఊబకాయం, గుండె జబ్బులు, మధుమేహం వంటి సమస్యలను పెంచుతాయి. తెల్ల ఉప్పు: ఉప్పు లేకుండా ఒక రోజు కూడా గడవదు కద. కూరలో ఉప్పు తక్కువ అయితే చాలు అన్నాన్ని పక్కన పెట్టేస్తుంటారు చాలా మంది. అయితే అధిక మోతాదులో తెల్ల ఉప్పు తీసుకుంటే మాత్రం అధిక రక్తపోటు, గుండె జబ్బులు వస్తాయి అంటున్నారు నిపుణులు. బదులుగా, సముద్రపు ఉప్పు లేదా పింక్ ఉప్పును ఉపయోగించండి.. ఇవి మరింత సహజమైనవి.. తెల్ల వెన్న: వైట్ బటర్ వంటి ప్రాసెస్ చేసిన కొవ్వులు కూడా గుండెకు హాని చేస్తాయి అంటున్నారు నిపుణులు. బదులుగా ఆలివ్ నూనె లేదా కొబ్బరి నూనె ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలని వైద్య నిపుణులు చెబుతున్నారు.




# సినిమా

## 2029 ఎన్నికల ముందు భారీ పొలిటికల్ సినిమా



ప్రస్తుతం ఆల్మోస్ట్ అన్నిచోట్లా ఎన్నికల హడావిడి అయిపోయింది. తెలుగు రాష్ట్రాల్లో అయితే అయిదేళ్ల తర్వాతే మళ్ళీ ఎన్నికల ప్రస్తావన. అయితే ఎన్నికలు వచ్చే సమయంలో పొలిటికల్ సినిమాలు కూడా సందడి చేస్తాయని తెలిసిందే.ప్రతిసారి ఎన్నికల ముందు పొలిటికల్ సినిమాలు కచ్చితంగా వస్తాయి. మొన్న 2024 ఎన్నికల ముందు కూడా జగన్ కోసం యాత్ర 2 సినిమా వచ్చిన సంగతి తెలిసిందే. అయితే రాబోయే 2029 ఎన్నికల ముందు ఓ భారీ పొలిటికల్ సినిమా రాబోతుందట. లక్కీ భాస్కర్ సక్సెస్ మీట్ లో నిర్మాత నాగవంశీ మాట్లాడుతూ.. 2029 ఎన్నికల ముందు భారీ పొలిటికల్ సినిమా చేస్తాము అని తెలిపారు. దీంతో ఈ వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. నాగవంశీ అంటే త్రివిక్రమ్, పవన్ కళ్యాణ్ కాంపౌండ్. అంత భారీ సినిమా చేస్తే త్రివిక్రమ్ తోనే చేయాలి. అలాగే పవన్ కళ్యాణ్ కు సపోర్ట్ గానే చేయాలి. నాగవంశీ గతంలోనే నేను జనసేన పార్టీ అని పబ్లిక్ గానే చెప్పాడు. దీంతో నాగవంశీ చేసిన వ్యాఖ్యలు వైరల్ అవ్వగా టాలీవుడ్ సమాచారం ప్రకారం ప్రస్తుతం త్రివిక్రమ్ అల్లు అర్జున్ తో సినిమా తీయబోతున్నాడు. ఆ సినిమా అయ్యాక త్రివిక్రమ్ పవన్ కు సపోర్ట్ గా ఉండే ఓ భారీ పొలిటికల్ సినిమా చేయబోతున్నట్టు తెలుస్తుంది. 2029 ఎన్నికల ముందు ఆ సినిమా రిలీజ్ అయ్యేలా ప్లాన్ చేస్తారని సమాచారం. మరి అందులో పవన్ కళ్యాణ్ నటిస్తారా లేక ఇంకెవరైనా నటిస్తారా అనేది సందేహమే. చూడాలి మరి నిర్మాత నాగవంశీ తీయబోయే పొలిటికల్ సినిమా ఎవరికోసమో, ఎలాంటిదో..



## ఈ స్థాయి స్పందన ఊహించలేదు

దుల్కర్ సల్మాన్ తెలుగులో నటించిన చిత్రం 'లక్కీ భాస్కర్'. వెంకీ అట్లూరి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో మీనాక్షి చౌదరి కథానాయిక. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మించారు. దీపావళి కానుకగా విడుదలైన ఈ చిత్రానికి విశేష ప్రేక్షకాదరణ లభిస్తోంది. షో, షోకి వసూళ్లు భారీగా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో నిర్మాత సూర్యదేవర నాగవంశీ, దర్శకుడు వెంకీ అట్లూరి తమ సంతోషాన్ని మీడియాతో షేర్ చేసుకున్నారు. నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ, "సోషల్ మీడియాలో ఎక్కడా సినిమా గురించి ఒక్క నెగటివ్ కామెంట్ కూడా కనిపించలేదు. అంతలా సినిమాకి పాజిటివ్ టాక్ వచ్చింది. మా సినిమా పట్ల ప్రేక్షకులు చూపిస్తున్న ప్రేమకు మాటల్లో చెప్పలేనంత సంతోషం కలుగుతోంది. బాలకృష్ణ 109వ సినిమా టీజర్, విడుదల తేదీకి సంబంధించిన అప్డేట్‌ను వారం రోజుల్లో ఇస్తాం. రాబోయే రోజుల్లో ఒక భారీ రాజకీయ నేపథ్యం ఉన్న సినిమా చేసే ఆలోచన ఉంది. అలాగే మా బ్యానర్‌లో భిన్న సినిమాల నిర్మాణమే లక్ష్యంగా పని చేస్తున్నాం' అని తెలిపారు. 'నిర్మాత నాగవంశీ ఈ సినిమా మీద ఎంతో నమ్మకంగా ఉన్నారు. సినిమా విడుదలకు ముందే ఈ సినిమాకి ఎక్కడైనా నెగటివ్ కామెంట్ వస్తే అడగండని చెప్పారు. అయితే ఈస్థాయి స్పందన లభిస్తుందని నేను కూడా ఊహించలేదు. ప్రీమియర్ షోల నుంచే సినిమాకి ఎంతో మంచి టాక్ వచ్చింది. దర్శకుడిగా ఇంత మంచి పేరు రావడమనేది చాలా అరుదైన విషయం. ఈ సినిమా పట్ల మీడియా మద్దతుకి, ప్రేక్షకుల ఆదరణకి చాలా చాలా థ్యాంక్స్. పండగ అయినా కూడా మొదటిరోజు మంచి వసూళ్లు రావడం సంతోషంగా ఉంది.



## బాలీవుడ్‌లోనే పోటీ ఎక్కువ

'దక్షిణాది నుంచి సినిమా పరిశ్రమలోకి అడుగుపెట్టిన ఎంతోమంది భాషాపరమైన సమస్యలు ఎదుర్కొన్న వారే. భాష విషయంలో స్పష్టంగా లేకపోతే..తమ ప్రాజెక్టుల్లోకి తీసుకోవడానికి ఆసక్తి చూపించరు. దక్షిణాదిలో అలా ఉండదు. హిందీ సినిమాల్లో నటించాలని నిర్ణయించుకున్నప్పుడు.. ముంబయిలోనే ఉండాలనీ, మీటింగ్స్‌లో పాల్గొనాలని చెప్పేవారు. పెద్దగా నచ్చకపోయినప్పటికీ అదే ఇక్కడ ముఖ్యమని అర్థమైంది. నాకోసం ఒక టీమ్ ఉంటుంది. అవకాశాల విషయంలో వాళ్లు నాకు సాయం చేస్తారు. నేను కేవలం ఆడిషన్లలో పాల్గొంటా' అని చెప్పారు హీరోయిన్ రెజీనా. 2019లో విడుదలైన 'ఏక్ లడ్కీ కో దేఖా తో ఐసా లగా'తో బాలీవుడ్‌లోకి ఆమె అడుగు పెట్టారు. ప్రస్తుతం ఆమె దక్షిణాదితోపాటు హిందీలోనూ పలు చిత్రాలు చేస్తున్నారు. తాజాగా మీడియాతో మాట్లాడిన రెజీనా బాలీవుడ్ గురించి పై వ్యాఖ్యలు చేశారు. బాలీవుడ్‌లో అడుగుపెట్టే నటీనటులకు ఎదురయ్యే సవాళ్ల గురించి మాట్లాడారు.

## ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ రోహిత్ బాల్ మృతి

భారతదేశపు అతిపెద్ద ఫ్యాషన్ డిజైనర్లలో ఒకరైన రోహిత్ బాల్(63) శుక్రవారం గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. న్యూఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ ఎన్‌క్లేవ్ ప్రాంతంలో ఉన్న ఆశ్లోక్ ఆసుపత్రిలో దిగ్గజ డిజైనర్ శుక్రవారం గుండెపోటుతో మరణించినట్లు సమాచారం. ఆయన మృతిని డిజైన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎఫ్.డి.సి.ఐ) ధృవీకరించింది. ఈ మేరకు ఆయన మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసింది. బాల్ యొక్క వెంచర్, రోహిత్ బాల్ డిజైన్ ప్రముఖులు మరియు బాలీవుడ్ తారలలో ప్రసిద్ధి చెందింది. ఆయన మరణ వార్తతో ఫ్యాషన్ ప్రపంచం శోకసంద్రంలో మునిగిపోయింది. లెజెండరీ డిజైనర్ రోహిత్ బాల్ మృతి పట్ల ఫ్యాషన్ డిజైన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(ఎఫ్.డి.సి.ఐ) సంతాపం ప్రకటించింది. అతను ఫ్యాషన్ డిజైన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎఫ్.డి.సి.ఐ) వ్యవస్థాపక సభ్యుడు. ఆధునిక సున్నితత్వాలతో సాంప్రదాయ నమూనాల యొక్క ప్రత్యేకమైన సమ్మేళనానికి ప్రసిద్ధి చెందాడని పేర్కొంది. బాల్ యొక్క పని భారతీయ ఫ్యాషన్‌ను పునర్నిర్వచించిందని, తరాలకు స్ఫూర్తినిచ్చిందని పేర్కొంది. అతని కళాత్మకత వారసత్వం, వినూత్నతతో పాటుగా ఫార్వర్డ్ థింకింగ్ ఫ్యాషన్ ప్రపంచంలో ఎల్లప్పుడూ చెరగని ముద్ర వేస్తాయని పేర్కొన్నారు. డిగ్రీతో న్యూఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్స్ కళాశాల నుండి డిజైనర్ లో పట్టభద్రుడయ్యాడు. అతను తన సోదరుడు రాజీవ్ బాల్‌తో కలిసి తన కుటుంబ ఎగుమతి వ్యాపారంలో పని చేయడం ప్రారంభించాడు. అతను 1990లో తన స్వతంత్ర వెంచర్‌ను ప్రారంభించాడు.



## ఇక్కడ విజయంతోనే మనుగడ అనుకున్నాం

దీపావళి బరిలో 'క'తో సందడి చేస్తున్నారు కిరణ్ అబ్బవరం. ఆయన హీరోగా నటించిన ఈ చిత్రంతో దర్శకులుగా తొలి అడుగులోనే సత్తా చాటారు సుజీత్ - సందీప్. ఈ సినిమా ఇటీవల విడుదలైన నేపథ్యంలో ఈ దర్శక సోదరులిద్దరూ శుక్రవారం హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించారు. "మా 'క' చిత్రానికి ప్రేక్షకులిచ్చిన విజయం ఎంతో సంతృప్తిని, సంతోషాన్ని అందిస్తోంది. దీని గురించి సామాజిక మాధ్యమాల్లో ఎవరైనా నెగటివ్‌గా రాస్తే ప్రేక్షకులే వాటికి సమాధానాలిస్తున్నారు. ఈ కథ మల్టీప్లెక్స్ ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతుందనుకున్నాం. కానీ, ప్రస్తుతం దీన్ని మల్టీప్లెక్స్‌ల కన్నా బి,సి సెంటర్ల ఆడియెన్స్ ఎక్కువ ఇష్టపడుతున్నారు. ఒకప్పుడు మేము థియేటర్స్ దగ్గర హౌస్‌ఫుల్ బోర్డ్స్ చూశాం. ఇప్పుడు మా చిత్రానికి హౌస్‌ఫుల్స్ కావడం ఆనందాన్నిస్తోంది". "కిరణ్ అబ్బవరం వల్లే ఇంత పెద్ద విజయం సాధ్యమైంది. కొందరు ఇందులో వాణిజ్యాంశాలు కాస్త తక్కువగా ఉన్నాయని అన్నారు.

## నా కెరీర్‌లో నమ్మలేని క్షణాలివి!

'కంగువా'తో మరికొద్ది రోజుల్లో అగ్రకథానాయకుడు సూర్యతో కలిసి తెరపై సందడి చేయడానికి సిద్ధమవుతోంది బాలీవుడ్ తార దిశా పటాని. ఈ ఫాంటసీ యాక్షన్ చిత్రంలో ఏంజెలీనా అనే పాత్రలో సందడి చేయనుందామె.ప్రచార కార్యక్రమంలో భాగంగా.. ఈ చిత్రంలో నటించడం గురించి తన ఉత్సాహాన్ని పంచుకుంది దిశ. "నా కెరీర్‌లో ఇప్పటికీ నమ్మశక్యం కానీ క్షణాలు ఇవి. ఎందుకంటే నేను ఈ చిత్రంలో అద్భుతమైన వ్యక్తులు, దర్శకుడు, నటులతో కలిసి పని చేశాను.తక్కువ సమయంలోనే మేమంతా ఒక కుటుంబంలా అయ్యాము. చిత్రబృందం సహకారంతోనే ఎన్ని సవాళ్లు ఎదురైనా చిత్రీకరణను పూర్తిచేయగలిగాను. తన సినిమాలో నటీనటులు సెట్స్‌కి వచ్చినప్పుడు సంతోషంగా పనిచేసుకోవాలని కోరుకుంటున్నాని దర్శకుడు శివ నాకు తొలి రోజే చెప్పిన మాటలు ఇవి. షూటింగ్ సమయంలో నన్ను ఎంతో జాగ్రత్తగా చూసుకున్నారు. సూర్యతో కలిసి పనిచేయడం నా జీవితంలో మర్చిపోలేని ఓ మంచి అనుభవం. ఆయన కంటే తన కళ్లు ఎక్కువగా మాట్లాడతాయి. ఆయన నుంచి ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చు. బాబీదేవోల్, జగపతి బాబు.. ఇలా చాలా మంది లెజెండ్స్‌తో కలిసి పనిచేయడం నా అదృష్టంగా భావిస్తున్నాన"ని చెప్పుకొచ్చింది. శివ దర్శకత్వం వహించిన ఈ చిత్రం నవంబరు 14న విడుదలకు సిద్ధంగా ఉంది.



# ఆరు గ్యారంటీలపై కాంగ్రెస్ కూటమి



**ముంబై :** నామినేషన్ల పర్వం దాదాపు కొలిక్కి రావడంతో మహారాష్ట్ర ఎన్నికల పోరు మేజికల్ టర్న్ తీసుకోబోతోంది. లోక్‌సభ ఎన్నికల తర్వాత రెండు ప్రధాన కూటములకూ డూఆర్‌డై సిట్యువేషన్ ఇది. ఈసారి కౌన్ బనేగా మహారాష్ట్ర సీఎం.. అనే చర్చ ఒకటైతే, తెలంగాణలో సూపర్‌హిట్ కొట్టిన రాహుల్‌గాంధీ గ్యారంటీ కార్డ్ మహారాష్ట్రలో వర్కవుటౌతుందా అనేది మరో సస్పెన్స్..! గ్యారంటీ కార్డుపై శత్రు కూటమి ఇప్పటికే సీరియస్‌గా సెటైర్లందుకుంది..కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల సెంటిమెంట్‌ను మహారాష్ట్రలో కూడా ప్రయోగించబోతోందన్న వార్తలు అక్కడి పాలిటిక్స్‌లో వేడి పుట్టించేశాయి. బీజేపీ నేత, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఈ అంశంపై తీవ్రంగా స్పందించారు. రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్‌లో అడ్డం తిరిగిన గ్యారంటీ కార్డు, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లో వ్యతిరేకత కూడగట్టిన గ్యారంటీ కార్డు.. మహారాష్ట్రలో ఎలా పని చేస్తుందని, కాంగ్రెస్ ఎక్స్‌పరిమెంట్‌పై సెటైరేశారు ఫడ్నవీస్.అటు.. ఈసారి మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఛాన్స్ ఎవరికి దక్కుతుందన్నది ఆసక్తికరంగా మారింది. మహా యుతి కూటమి గెలుపు ఖాయమని, బీజేపీ నేతకే సీఎం సీటు దక్కుతుందని ఓటో అధినేత రాజ్‌థాకరే చేసిన కామెంట్లు కాక రేపుతున్నాయి. మహా యుతి కూటమికి మేజిక్ ఫిగర్ రాదని, బయట నుంచి తాము మద్దతిస్తామని కూడా చెప్పారు రాజ్‌థాకరే. ప్రస్తుతానికి రెండు కూటములకూ దూరంగా ఉంది రాజ్‌థాకరే పార్టీ. ఆయన వ్యాఖ్యలు మాత్రం రెండు కూటముల్లోనూ అంతర్గతంగా కలకలం రేపాయి. ముఖ్యంగా శివసేన-షిండే వర్గం తాజా పరిణామాల్ని సీరియస్‌గా గమనిస్తోంది.మహారాష్ట్రలో నామినేషన్ల ఉపసంహరణకు ఆఖరి తేదీ నవంబర్ 4. ఆలోగా రెబల్ అభ్యర్థుల్ని దారికి తెచ్చుకుని, నామినేషన్లను వెనక్కు తీసుకునేలా మంతనాలు షురూ చేశాయి పార్టీలన్నీ. అటు.. ఎమ్‌వీఏ కూటమి 11 స్థానాల్లో.. మహా యుతి కూటమి 4 చోట్ల ఇప్పటికీ అభ్యర్థుల్ని ప్రకటించనే లేదు.మహా యుతి కూటమి తరఫున ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, నితిన్ గడ్కరీ, యోగి ఆదిత్యనాథ్ లాంటి స్టార్ క్యాంపెయినర్లు ప్రచార షెడ్యూల్ ఖరారు చేసుకుంటున్నారు. మహా వికాస్ అఘాడీ తరఫున ప్రచారం కోసం రాహుల్‌గాంధీ సుడిగాలి పర్యటన చేపడతారని పార్టీ వర్గాలు తెలిపాయి. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ మేనిఫెస్టోను నవంబర్ 6న ముంబైలో విడుదల చేయనున్నారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తోపాటు శరద్ పవార్, ఉద్ధవ్ ఠాక్రే హాజరుకానున్నారు.288 మంది సభ్యులున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు నవంబర్ 20న పోలింగ్ జరగనుండగా, మూడు రోజుల తర్వాత ఓట్ల లెక్కింపు జరగనుంది. ఎన్నికల కమిషన్‌కు 7,995 మంది అభ్యర్థులు 10,905 నామినేషన్లు దాఖలు చేసినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. మరో వారం రోజుల్లో మహాగల్లీల్లో లౌడ్‌స్పీకర్లు మోతెక్కిపోవడం మాత్రం గ్యారంటీ..!

# కొత్త పుంతలు తొక్కుతున్నపారిశ్రామిక రంగం

**ముంబై :** దేశంలోని పారిశ్రామిక రంగం నుండి ఆర్థిక వ్యవస్థకు గొప్ప వార్త అందింది. దేశ పారిశ్రామికోత్పత్తికి వెన్నెముకగా ఉన్న కోర్ సెక్టార్ ఆగస్టులో షాక్ నుంచి కోలుకుంది. సెప్టెంబర్‌లో 8 ప్రధాన రంగాల ఉత్పత్తి ఏడాది ప్రాతిపదికన 2% పెరిగింది. ఆగస్టులో 1.8 శాతం క్షీణత నమోదైంది. ఆగస్టులో తగ్గుదల భారత పరిశ్రమ, ఆర్థిక వ్యవస్థపై అనేక సందేహాలకు దారితీసింది. దాదాపు 41 నెలల తర్వాత తొలిసారి తగ్గింది. ఆగస్టు నెలతో పోల్చితే ప్రధాన రంగాల ఉత్పత్తి 2 శాతం పెరిగిందని ప్రభుత్వ గణాంకాలు వెల్లడించాయి.సిమెంట్, రిఫైనరీ ఉత్పత్తులు, బొగ్గు, ఎరువులు, విద్యుత్, ఉక్కు ఉత్పత్తి సెప్టెంబర్ 2024లో సానుకూల వృద్ధిని నమోదు చేసిందని వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. బుధవారం పరిశ్రమ మరియు వాణిజ్య మంత్రిత్వ శాఖ ఎనిమిది ప్రధాన పరిశ్రమల సూచీ (ఐసిఐ)ని విడుదల చేసింది. ఇందులో సెప్టెంబర్‌లో దేశంలోని 8 ప్రధాన పరిశ్రమల ఉత్పత్తి గణాంకాలను పంచుకున్నారు. ఈ గణాంకాల ప్రకారం సెప్టెంబర్‌లో కోర్ సెక్టార్ 2% వృద్ధిని సాధించింది. ముఖ్యంగా రిఫైనరీ, సిమెంట్ రంగాల ఉత్పత్తిలో అత్యధిక వృద్ధి నమోదైంది. ఈ 8 పరిశ్రమలు పారిశ్రామిక ఉత్పత్తి సూచిక (ఎఎఖ)లో 40.27% ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ఈ రంగం పనితీరు దేశ పారిశ్రామిక కార్యకలాపాలకు ఆర్థిక ఆరోగ్యానికి బేరోమీటర్‌గా పనిచేస్తుంది.ఇండెక్స్‌లో 2.63 శాతం వెయిటేజీని కలిగి ఉన్న ఎరువుల ఉత్పత్తి, గత ఏడాది ఇదే నెలతో పోలిస్తే 2024 సెప్టెంబర్‌లో 1.9 శాతం పెరిగింది. 2024-25 ఏప్రిల్ నుండి సెప్టెంబరు వరకు దాని సంచిత సూచిక మునుపటి సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 1.7 శాతం పెరిగింది. సెప్టెంబరు 2024లో స్టీల్ ఉత్పత్తి 1.5 శాతం పెరిగింది. సిమెంట్ రంగానికి సంబంధించి, ఉత్పత్తి 7.1 శాతం పెరిగింది. బొగ్గు, ముడి చమురు, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువులు, ఉక్కు, సిమెంట్ మరియు విద్యుత్ ప్రధాన రంగాల వృద్ధి ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-సెప్టెంబర్ మధ్యకాలంలో 4.2 శాతంగా ఉంది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఇది 8.2 శాతంగా ఉంది. ఎఅఎ ఎనిమిది ప్రధాన పరిశ్రమల ఉత్పత్తి సంయుక్త , వ్యక్తిగత పనితీరును కొలుస్తుంది. సిమెంట్, బొగ్గు, ముడి చమురు, విద్యుత్, ఎరువులు, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తులు మరియు ఉక్కు. ఎనిమిది ప్రధాన పరిశ్రమలు పారిశ్రామిక ఉత్పత్తి సూచిక (ఎఎఖ)లో చేర్చబడిన వస్తువుల బరువులో 40.27 శాతం కలిగి ఉంటాయి. మొత్తం పారిశ్రామిక వృద్ధిని కొలిచే పారిశ్రామికోత్పత్తి సూచీ (ఐఐపి)కి ఎనిమిది ప్రధాన రంగాలు 40.27 శాతం సహకారం అందిస్తున్నాయి.

**ప్రథమార్థంలో 4.2 శాతం వృద్ధి**

మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం, జూన్ 2024లో ఎనిమిది ప్రధాన పరిశ్రమల సూచీ తుది వృద్ధి రేటు 5.0 శాతంగా ఉంది. ఇది కాకుండా, 2024-25 ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు సంచిత వృద్ధి రేటు గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 4.2 శాతం ఎక్కువ.

**బొగ్గు ఉత్పత్తి 2.6 శాతం పెరుగుదల**

2023తో పోలిస్తే 2024 సెప్టెంబర్‌లో బొగ్గు ఉత్పత్తి 2.6 శాతం పెరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు తొలి త్రైమాసికంలో గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే క్యుములేటివ్ ఇండెక్స్ 5.9 శాతం పెరిగింది. 8 కోర్ ఇండెక్స్‌లో బొగ్గు ఉత్పత్తి బరువు 10.33 శాతం.

**ముడి చమురు ఉత్పత్తి తగ్గుదల**

సెప్టెంబర్ 2023తో పోలిస్తే 2024 సెప్టెంబర్‌లో ఉత్పత్తిలో 3.9 శాతం క్షీణత ఉంది. 2024-25 ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు సంచిత ఇండెక్స్ మునుపటి సంవత్సరంతో పోలిస్తే 2.1 శాతం క్షీణించింది. ఐసీఐలో ముడి చమురు ఉత్పత్తి బరువు 8.98 శాతం.

**సహజ వాయువు తగ్గింపు**

సహజవాయువు ఉత్పత్తి సెప్టెంబర్ 2023తో పోలిస్తే 2024 సెప్టెంబర్‌లో 1.3 శాతం తగ్గింది. అయితే, 2024-25 ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు దాని సంచిత సూచిక గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 2.0 శాతం పెరిగింది. ఇండెక్స్‌లో దీని బరువు 6.88 శాతం.

**పెట్రోలియం రిఫైనరీ ఉత్పత్తులు**

పెట్రోలియం రిఫైనరీ ఉత్పత్తి సెప్టెంబర్ 2023తో పోలిస్తే 2024 సెప్టెంబర్‌లో 5.8 శాతం పెరిగింది. గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 2024-25 ఏప్రిల్ నుండి సెప్టెంబరు మధ్య కాలంలో దీని సంచిత ఇండెక్స్ కూడా 2.3 శాతం పెరిగింది. ఇండెక్స్‌లో దీని బరువు 28.04 శాతం.

ఎరువుల ఉత్పత్తిలో పెరుగుదల

సెప్టెంబర్ 2023తో పోలిస్తే 2024 సెప్టెంబర్‌లో ఎరువుల ఉత్పత్తి 1.9 శాతం పెరిగింది. దీనితో పాటు, గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 2024-25 ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు దాని సంచిత సూచిక 1.7 శాతం పెరిగింది. ఇండెక్స్‌లో దీని బరువు 2.63 శాతం.

ఉక్కు ఉత్పత్తి

ఎఅఎలో 17.92 శాతం బరువు కలిగిన ఉక్కు ఉత్పత్తి సెప్టెంబర్ 2023తో పోలిస్తే 1.5 శాతం పెరిగింది. ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు, 2024-25, దాని సంచిత ఇండెక్స్ కూడా గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 6.1 శాతం పెరిగింది.

అగ్రగామిగా సిమెంట్ రంగం

సిమెంట్ రంగం ఎఅఎలో అగ్రగామిగా నిరూపించబడింది. 5.37 శాతం బరువు కలిగిన ఈ రంగం సెప్టెంబర్ 2023తో పోలిస్తే 2024 సెప్టెంబర్‌లో 7.1 శాతం వృద్ధిని నమోదు చేసింది. గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 2024-25 ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు దాని సంచిత సూచిక 1.6 శాతం పెరిగింది.

విద్యుత్ ఉత్పత్తి

ఇండెక్స్‌లో 19.85 శాతం వెయిటేజీని కలిగి ఉన్న విద్యుత్ రంగం ఉత్పత్తి సెప్టెంబర్, 2023తో పోలిస్తే 2024 సెప్టెంబర్‌లో 0.5 శాతం తగ్గింది. ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు, 2024-25, దాని సంచిత ఇండెక్స్ కూడా గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 5.9 శాతం క్షీణించింది.

# తిరుమల ప్రక్షాళన అంత ఈజీయేనా



**తిరుమల :** తిరుమల తిరుపతి పాలక మండలి ఏర్పాటు ఎట్టకేలకు కొలిక్కి వచ్చింది. 24 మందితో ధర్మకర్తల మండలి ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సగం మంది సొంత రాష్ట్రానికి చెందిన వారైతే మిగతా సగం ఇతర రాష్ట్రాల సభ్యులతో టీటీడీ పాలక మండలి ఏర్పాటైంది. ఎంతోమంది ఆశావాహులు మరెంతో మంది ప్రముఖులు టీటీడీ బోర్డు కు పోటీ పడ్డా ఎట్టకేలకు బీఆర్ నాయుడు చైర్మన్‌గా కూటమి సర్కార్ తిరుమల పాలక మండలిని నియమించింది. ఎన్నో సవాళ్లు మరెన్నో సమస్యలను చాలెంజ్‌గా టీటీడీ కొత్త పాలక మండలి ఏర్పాటు కాబోతోంది..!తిరుమల తిరుపతి దేవస్థానం. రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు టాప్ ప్రియారిటీగా ఉన్న టీటీడీలో పాలన అత్యంత పారదర్శకంగా ఉండాలన్నదే లక్ష్యం. ఈ మేరకు సీఎంగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచే తిరుమలలో ప్రక్షాళనకు శ్రీకారం చుట్టిన చంద్రబాబు ఇప్పుడు టీటీడీకి నియమించిన కొత్త పాలకమండలి ఏ రకమైన సవాళ్లను, సమస్యలను ఎదుర్కోబోతోంది అన్నది ఇప్పుడు చర్చ.24 మందితో ధర్మకర్తల మండలిని ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ప్రముఖ రంగాలకు చెందిన ప్రముఖులకు బోర్డులో స్థానం కల్పించింది. ఏపీ నుంచి చైర్మన్ తో పాటు 12 మంది, మరో 12 మందిని ఇతర రాష్ట్రాల నుంచి ఎంపిక చేసిన ఏపీ సర్కార్ బోర్డు సభ్యులుగా మహిళలకు కూడా పెద్ద పీట వేసింది. కూటమిలోని పక్షాలు, అంకితభావంతో పనిచేసిన నేతలకు ప్రియారిటి ఇచ్చిన సీఎం చంద్రబాబు సొంత జిల్లాకు చెందిన బిఆర్ నాయుడును టీటీడీ చైర్మన్ గా నియమించారు.టీటీడీ బోర్డులో జిల్లాకు మరింత ప్రాధాన్యం ఉంటుందని భావించిన కూటమి పార్టీల శ్రేణులు మిశ్రమ స్పందన కనిపిస్తుండగా ఆశావాహులకు మాత్రం టీటీడీ బోర్డులో స్థానం దక్కకుండా పోయింది. చైర్మన్ తోపాటు చిత్తూరు తిరుపతికి చెందిన వారికి ముగ్గురికి స్థానం దక్కింది. అన్యూహంగా కుప్పం క్లస్టర్ ఇంచార్జ్ శాంతారామ్, మాజీ ఎంపీ పనబాక లక్ష్మికి బోర్డులో స్థానం కల్పించారు. గత ఐదేళ్లలో టీటీడీ తీసుకున్న వివాదాస్పద నిర్ణయాలు, అమలు చేసిన పథకాలు, చేసిన ఖర్చులు పై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్న సమయంలో కొత్త పాలకమండలి తీసుకునే నిర్ణయాలు మరింత కీలకం కానున్నాయి.గత ప్రభుత్వం తిరుమలలో చాలా అరాచకాలకు పాల్పడిందంటూ ఇప్పటికే ఆరోపణలు చేసిన కొత్త చైర్మన్ బిఆర్ నాయుడు తన ముందున్న లక్ష్యం ఏంటో స్పష్టం చేశారు. గత ఐదేళ్లుగా తిరుమలకే వెళ్లలేకపోయానన్న టీటీడీ బోర్డు కొత్త చైర్మన్ బిఆర్ నాయుడు తిరుమల పవిత్రతను కాపాడటమే లక్ష్యం అని తెలిపారు. భక్తులకు సంతృప్తికరమైన స్వామివారి దర్శనం కల్పించడంతోపాటు మెరుగైన వసతులు కల్పించడమే ప్రధాన లక్ష్యం కాబోతోంది.కొత్త పాలక మండలికి సాధారణ భక్తులే ప్రియారిటిగా మారబోతోంది. గత ప్రభుత్వంలో అత్యంత వివాదాస్పదంగా మారిన శ్రీవాణి ట్రస్ట్ వ్యవహారంపై కొత్త పాలక మండలి దృష్టి సారించబోతుంది. శ్రీవాణి ట్రస్ట్ రద్దు చేయాలన్న ఆలోచన లో కొత్త పాలక మండలి భక్తులకు గంటలోపే దర్శనం జరిగేలా ఎలాంటి విధానం అమలు చేయాలో దానిపై దృష్టి పెట్టే అవకాశం కనిపిస్తోంది. టైం స్లాట్ పద్ధతిని తీసుకురావడంతో పాటు త్వరితగతిన భక్తులకు స్వామివారి దర్శనం కల్పించేలా నిర్ణయాలు తీసుకోవాలని భావిస్తోంది. అలాగే, వీఐపీ దర్శనాలు, వాళ్ళు ఇచ్చే సిఫారసు లెటర్ల తోపాటు ఈ మధ్యకాలంలో దేశవ్యాప్తంగా చర్చకు దారి తీసిన కల్తీ నెయ్యి వ్యవహారం కొత్త పాలకమండలికి సవాళ్లుగా మారబోతున్నాయి.మరోవైపు గత ప్రభుత్వంలోని బోర్డు తీసుకున్న నిర్ణయాలు, అందులో దాగి ఉన్న అక్రమాలను బయట పెట్టడంతో పాటు తిరిగి అలాంటి నిర్ణయాలకు తావు లేకుండా చేయడమే కొత్త పాలకమండలి ముందున్న లక్ష్యంగా ఉంది. మరోవైపు గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటైన పాలకమండలిలోని సభ్యులే కొందరు కొత్త పాలకమండలి లోనూ ఉండడంతో అప్పుడు తీసుకున్న నిర్ణయాలు తప్పని ఇప్పుడు తేల్చే బాధ్యత ఎవరిదన్నది కూడా మరో చర్చగా మారే అవకాశం ఉంది. మరోవైపు టీటీడీ బడ్జెట్‌లో దాదాపు మొత్తం సొమ్ము ఇంజనీరింగ్ పనులకు కేటాయించడం, శ్రీవాణి ట్రస్ట్ నిధులను ఇష్టరాజ్యంగా ఖర్చు పెట్టడం ఎవరి ప్రయోజనాలకు మేలు జరిగిందన్న విషయాన్ని కూడా కొత్త పాలక మండలి తేల్చాల్సి ఉంది. చూడాలి మరీ కొత్త పాలక మండలి ఏమేరకు సంచలన నిర్ణయాలు తీసుకుంటుందో..!

## ఢిల్లీని ముంచేసిన పొగ మంచు



**న్యూఢిల్లీ :** దేశరాజధాని ఢిల్లీలో దీపావళి వేడుకల తరవాత గాలి కాలుష్యం మరింత పెరిగిపోయింది. సాధారణ సమయాల్లోనే ఇక్కడ కాలుష్యం ఏ స్థాయిలో ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. రోడ్డుపై వాహనాలు కూడా కనిపించకుండా దట్టంగా కాలుష్యంతో నిండిపోతుంది. ఇక దీపావళి వచ్చిందంటే ఢిల్లీ కాలుష్యంతో నిండిపోవాల్సిందే. ప్రతి ఏడాది పండుగ ముందే ప్రభుత్వం దీనిపై హెచ్చరికలు కూడా జారీ చేస్తుంది. క్రాకర్స్ పేల్చడంపై నిషేధం విధిస్తుంది. ఈ ఏడాది కూడా ప్రభుత్వం రాజధాని నగరంలో క్రాకర్స్ పేల్చడంపై నిషేధం విధించింది. వచ్చే ఏడాది జనవరి 1 వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయని ప్రకటించింది.కానీ ప్రతి ఏడాది లానే ఈ ఏడాది కూడా ప్రభుత్వ ఆదేశాలను ప్రజలు లెక్క చేయలేదు. ప్రాణాలకంటే తాత్కాలిక సంబురాలే ముఖ్యం అనుకున్నారో ఏమో కానీ ఇష్టానుసారంగా టపాకాయాలు పేల్చేశారు. ఫలితంగా వాటి వల్ల వచ్చిన దుమ్ము దూళికి గాలి నాణ్యత మరింత దిగజారడంతో రాజధానిలో పొగమంచు కమ్ముకుంది. ఈ నేపథ్యంలో ఉదయం 7 గంటలకు 361 ఏఖఐ (ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్) నమోదైంది. నిన్న 328 ఏక్యూఈ ఉండగా ఈరోజు ఉదయం వరకు అది గణనీయంగా పెరిగింది. దీంతో మళ్లీ నగరంలో రోడ్డుపై వాహనాలు కనిపించని పరిస్థితులు నెలకొన్నాయి.సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్ట్ డేటా ప్రకారంగా గత కొన్నేళ్లుగా దీపావళి తరవాత ఢిల్లీలో కాల్యుష్యం పెరిగిపోతుంది. ఈ డేటా ప్రకారంగా 2023లో దీపావళి రోజున 218 ఏక్యూఐగా నమోదైంది, 2022లో 312, 2021లో 382, 2020లో 414, 2019లో 337, 2018లో 281, 2017లో 431ఏక్యూఐగా నమోదైంది. మరోవైపు ఈ ఏడాది నగరంలోని చాలా ప్రాంతల్లో గాలి నాణ్యత 380 ఏక్యూఐ కంటే ఎక్కువగా నమోదైనట్టు తెలుస్తోంది. కొన్ని ప్రాంతాల్లో ఏకంగా 400 దగ్గరకు చేరుకుంది. ఆర్కే పురంలో 398 ఏక్యూఐ నమోదైనట్టు సీపీసీబీ డేటా చెబుతోంది. అదే విధంగా ఢిల్లీలోని ఆనంద్ విహార్‌లో 395, అశోక్ విహార్‌లో387, బురారీ క్రాసింగ్ ప్రాంతంలో 395, చాందినీ చౌక్ 337, ద్వారక సెక్టార్ వద్ద 376గా ఎయిర్ క్వాలిటీ నమోదైంది.

## 'వర్డ్ ఆఫ్ ది ఇయర్ 2024'గా కొత్త పదం 'బ్రాట్'

కాలిన్స్ డిక్షనరీ 'వర్డ్ ఆఫ్ ది ఇయర్ 2024'గా కొత్త పదం 'బ్రాట్' ఎంపికైంది. యూకేకి చెందిన ప్రముఖ గాయని, పాటల రచయిత చార్లీ ఎక్స్‌సీఎక్స్ ఈ పదాన్ని నిర్వచించారు. 'బ్రాట్' అనే పదం సింగర్ చార్లీ విడుదల చేసిన ఆరవ ఆల్బమ్ పేరు అని, విశ్వాసం, స్వతంత్రత, సుఖాలు కోరుకునే వైఖరి... అనే అర్థాలను ఇస్తుందని కాలిన్స్ డిక్షనరీ పేర్కొంది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్‌తో పోటీ పడుతున్న కమలా హారిస్ మద్దతుదారులు ఈ పదాన్ని స్వీకరించి వినియోగిస్తున్నారని, దీంతో 'బ్రాట్' పదాన్ని కాలిన్స్ వర్డ్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికైందని శుక్రవారం పేర్కొంది. 2024లో ఎక్కువగా మాట్లాతున్న పదాలలో ఒకటిగా బ్రాట్ పదం మారిందని కాలిన్స్ డిక్షనరీ తెలిపింది. విజయవంతమైన ఆల్బమ్ కంటే 'బ్రాట్' అనేది ఒక సాంస్కృతిక దృగ్విషయంగా మారిందని, ఈ పదం ప్రపంచవ్యాప్తంగా వినిపించిందని తెలిపింది. కాగా యూకేకి చెందిన 32 ఏళ్ల పాప్ స్టార్ చార్లీ ఎక్స్‌సీఎక్స్ అసలు పేరు షార్లెట్ ఎమ్మా ఐచిసన్. ఒక సాధారణ ఆకతాయి అమ్మాయి కొంచెం తలతిక్కగా, పార్టీలను ఇష్టపడే వ్యక్తి అని ఆమె 'బ్రాట్' అనే పదం గురించి వివరించారు. తమని తాము తెలివి తక్కువ వాళ్లమని భావించే వ్యక్తులు అని కూడా భావించవచ్చని, అయితే ఆ తర్వాత వారి వైఖరి మారవచ్చని, అది కూడా పార్టీల ద్వారానే అని ఆమె వివరించారు. ఈ ఏడాది జులైలో అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారీస్‌ను 'బ్రాట్' అని పేర్కొంటూ షార్లెట్ ఎమ్మా ట్వీట్ చేసింది. అధ్యక్ష ఎన్నికల్లో కమలాను ప్రమోట్ చేయడంలో భాగంగా తన ఆల్బమ్‌లోని '365' పాటను ఉపయోగించి 'కమల ఈజ్ బ్రాట్' పేరిట ఒక టిక్ టాక్ వీడియో రిలీజ్ చేసింది. షార్లెట్ ఎమ్మా విడుదల చేసిన 'బ్రాట్' ఆల్బమ్ యూకేలో మొదటి స్థానంలో, అమెరికాలో మూడవ స్థానంలో నిలిచింది.

## చీనాబ్ బ్రిడ్జ్‌పై కన్నేసిన పాక్..

## చైనా కోరిక మేరకు సమాచార సేకరణ



ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జ్‌ను జమ్మూకశ్మీర్‌లో నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఆ రాష్ట్రంలోని రియాసీ జిల్లాలో చీనాబ్ నదిపై ఈ బ్రిడ్జ్‌ను నిర్మిస్తున్నారు. అయితే, ఈ ఎత్తైన వంతెనపై పొరుగు దేశం పాకిస్థాన్ కన్నుపడినట్లు తెలుస్తోంది. బ్రిడ్జ్‌కు సంబంధించిన సమాచారాన్ని పాక్ సేకరిస్తున్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాల నుంచి సమాచారం వచ్చినట్లు జాతీయ మీడియా పేర్కొంది. చైనా కోరిక మేరకు పాక్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ వర్గాలు వంతెనకు సంబంధించిన ముఖ్యమైన సమాచారాన్ని సేకరిస్తున్నట్లు సదరు నివేదికలు వెల్లడిస్తున్నాయి. అయితే, ఆ వివరాలు ఎందుకు తెలుసుకుంటున్నారనే విషయంపై మాత్రం స్పష్టత లేదు. కాగా, చీనాబ్ రైలు వంతెనను భారతీయ రైల్వే ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించింది. ఉక్కు, కాంక్రీట్‌తో నిర్మించిన ఈ వంతెన జమ్మూ కశ్మీర్‌లోని జమ్మూ డివిజన్ రియాసి జిల్లా బక్కల్ %-% కౌరీ మధ్య ఉంది. కశ్మీర్‌ను భారత్‌లోని మిగతా ప్రాంతాలతో అనుసంధానించేందుకు చేపట్టిన ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్వే లింక్ ప్రాజెక్టులో భాగంగా చీనాబ్ వంతెనను నిర్మించారు. నదీ గర్భం నుంచి 359 మీటర్ల ఎత్తున చీనాబ్ నదిపై 1,315 మీదర్ల పొడవైన వంతెనను నిర్మించారు. చైనాలోని బెయిసాన్ నదిపై నిర్మించిన 275 మీటర్ల పొడవైన షుబాయ్ రైల్వే వంతెన పేరుపై ఉన్న ప్రపంచ రికార్డును ఇది అధిగమించింది. ఇక పారిస్‌లోని ప్రఖ్యాత ఐఫిల్ టవర్‌తో పోలిస్తే దీని ఎత్తు 30 మీటర్లు ఎక్కువగా ఉండటం విశేషం. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ఈ రైల్వే వంతెన నిర్మాణం దాదాపు పూర్తైంది. దీని నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు ప్రభుత్వానికి 20 ఏళ్లు పట్టింది. ఈ చారిత్రక వంతెనపై ఈ ఏడాది జూన్ 20న తొలి రైలు ట్రయల్ రన్‌ను కూడా విజయవంతంగా నిర్వహించారు. తద్వారా కశ్మీర్‌లోని రియాసి నుండి బారాముల్లా వరకు రైలు సేవల ప్రారంభానికి మార్గం సుగమం చేశారు. త్వరలో ఈ వంతెన రైలు సేవలకు అందుబాటులోకి రానుంది.

## అక్టోబరులో రికార్డ్ స్థాయిలో జీఎస్టీ వసూళ్లు




అక్టోబరు-2024 జీఎస్టీ వసూళు రూ.1.87 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. గత ఏడాది అక్టోబరుతో పోలిస్తే 8.9 శాతం, సెప్టెంబర్ నెలతో పోలిస్తే 8.1 శాతం వృద్ధి నమోదైంది. గత ఏడాది అక్టోబరు నెలలో రూ.1.72 లక్షల జీఎస్టీ వసూళ్లు నమోదయ్యాయి.

రూ.1,87,346 కోట్ల జీఎస్టీ వసూళ్లలో రూ.33,821 కోట్లు సీజీఎస్టీ కాగా, రూ.41,864 కోట్లు ఎస్‌జీఎస్టీ, రూ.99,111 కోట్లు ఐజీఎస్టీ రూపంలో వసూలయ్యాయి. సెస్‌ల రూపంలో మరో రూ.12,550 కోట్లు వచ్చాయి. జీఎస్టీ వసూళ్లలో పెరుగుదల మెరుగైన ఆర్థిక కార్యకలాపాలు, పన్ను వసూలు సామర్థ్యాన్ని సూచిస్తుంది. దేశీయ లావాదేవీలు 10.6 శాతం వృద్ధి చెంది రూ.1.42 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. దిగుమతులపై విధించిన పన్నులు 4 శాతం పెరిగి రూ.45,096 కోట్లుగా నమోదయ్యాయి. 2024 క్యాలెండర్ ఏడాదిలో ఇప్పటి వరకు నమోదైన మొత్తం జీఎస్టీ వసూళ్లు రూ.12.74 లక్షల కోట్లు. 2023లో ఇదే కాలంలో నమోదైన రూ.11.64 లక్షల కోట్లతో పోలిస్తే ఈ ఏడాది 9.4 శాతం వృద్ధి నమోదైంది.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.